ఆంధ్ర సచిత్ర వారపత్రిక

9-15 మే, '86

రు. 2-50


సరికొత్త సీరియల్
సర్పయాగం
వీరపల్లె వీణావాణి



★ ప్రప్రథమ ఆణవిక చోరులు ★ సంగీతదర్శకుడు చక్రవర్తి

★ అమర సంతతి ★ అరుదైన ఆణిముత్యాలు ★ సంకెళ






Because

- Bajaj Irons have three separate layers of plating
- The heating element is made of Ruby Mica and imported Nikrome wires
- They are made to strict ISI specifications
- The Auto Irons have an accurate thermostatic control and
- The name Bajaj is the one you can trust

We have a wide range of Bajaj Irons
And the widest range of appliances in India
Backed by a network of over 1000 dealers

That's why Bajaj Irons are a hot favourite!



Authorised Wholesalers in A.P.: M/s Mahavir Combines, Kanchanjunga Complex, King Kothi Road, Hyderabad - 1: Authorised Sales & Services Centres: M/s Ram Enterprises, J.N.Road, Hyderabad; M/s Aarifi & Company, Dwarakanagar, Visakhapatnam: M/s Shankar Agencies, 417, Brodipet, Guntur.

రూపురంగులనిచ్చే పసుపు బంగరు
యాత్రలకు కారణం ఆయుర్వేద మూలికలే.

హిమానీ గోల్డ్

టర్మరిక్ సబ్బు మరియు క్రీమ్.



ఎవరికి తెలియదు చర్మ సౌందర్యాలకు పసుపు ఎంత సహాయ కారిణి అని. కానీ యీ తొందర రోజులలో శనగపిండితో కలిపి ప్రతి దినం ఎవరు వాడతారు... శనగపిండి లేకుండా కేవలం పసుపు మాత్రం కలసి ఉన్న చర్మ సౌందర్య సాధనాలు ఎలా చర్మాన్ని కాపాడగలవు ?

సంవత్సరాల తరువాత యీ సమస్యకు సమాధానంగా కనిపెట్టారు భారత విఖ్యాత రవీంద్ర పురస్కార విజేత శ్రీ శివకాళీ భట్టాచార్యగారు సౌందర్య సాధనాలలో కలిపేందుకు గాను పసుపుతో సహా తులసీ, గోరింట వట్టి వేళ్ళు, చందనం మరియు పద్మకముతో వనమూలికల గుణములు కలిసినట్లయితే చర్మ సౌందర్యాలకు పసుపు ఇస్తుంది ఒక ప్రత్యేకతను. శనగపిండి లేదే అన్న సమస్య మరి లేదు. సంపూర్ణ బంగరు ఛాయలు అలా నిలుస్తాయి.

ఔను—ఆయుర్వేదపు యీ అమూల్య అన్వేషణా ఫలితం లభిస్తోంది పూర్తిగా హిమానీ గోల్డ్ టర్మరిక్ సబ్బు లేక హిమానీ గోల్డ్ టర్మరిక్ క్రీమ్‌లో సదా. ఇదే భారత దేశంలో ప్రప్రథమం.

ఇప్పుడు మీ చర్మంలో క్రీమ్ మరియు సబ్బుల యొక్క ఆయుర్వేధ గుణం అతి సహజ సౌందర్యాలతో మిళితమై శరీరం బంగరు ఛాయలతో మిరిమిట్లు గొలుస్తోంది.

ఔను—అందరు అందాలను రెప్ప వేయకుండా చూస్తారు.

శాస్త్రాలలో వర్ణించబడిన వన ఔషదాల శ్రేష్టగుణములు:



పసుపు : ముఖానికిస్తుంది అందాల ఆహ్లాదాలను.



గోరింట : రంగురూపాలను అధిక కాంతివంతం చేస్తుంది.



తులసి : చర్మంపైన మరకలను నిర్మూలిస్తుంది.



చందనం : అరిన చర్మాలకు అందాల నిస్తుంది.



పద్మకము: చర్మ రోగాలను నిర్మూలించి జీవాణువులను నాశనం చేస్తుంది.



★కొబ్బరిమానె :చర్మ కోమలత్వాన్నిచ్చి సహజ సౌందర్యాన్నందిస్తుంది.



★వేపమానె : జీవాణువులను నష్టపరచి చర్మ రోగాలను నిర్మూలించేందుకు దోహదాన్నిస్తుంది.

★సబ్బులో మాత్రమే.



హిమానీ గోల్డ్ సబ్బు మరియు క్రీమ్

బంగరు సుదినాల సౌందర్యాన్ని తిరిగి తీసుకొస్తోంది

9580A/1TEL

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

గోవన్‌ల అసలు సమస్య?

నేను పోలీసుని కాలేకపోయినందుకు చాలా విచారిస్తున్నాను. ఛార్లెస్ శోభరాజ్‌ని మైళ్ల దూరంలో నించే నేను గుర్తుపట్ట గలిగివుండేవాడిని. గత వారం నేను గోవాలో ఉన్నప్పుడు అతడు నాకు ఎన్నోసార్లు తారసపడి వుండేవాడు. గోవా ఒక చిన్న ప్రాంతం. ఓ కొక్వాయినో (కొబ్బరి చెట్టు అని అర్థం) రెస్టారెంటుని ఎవరైనా చూడవలసిందే. హిప్పీలని, అలాంటివారిని ఆకర్షించే రీతిలో ఉండే రెస్టారెంట్ అది. దానికి అంత మంచి పేరు లేదు. పాంజిమ్‌కి వెళ్లేటప్పుడు, తిరిగి వచ్చేటప్పుడు ఆ రెస్టారెంట్‌ని బయటినించి చూసాను. బొంబాయి పోలీసులు అతడిని పట్టుకోక ముందే అతడు అక్కడే ఎక్కడో దాగి ఉంటాడన్న గట్టి నమ్మకం నాకు ఉండేది.

మేము గోవాలో ఉన్నప్పుడు నా మనసులో వేరే విషయాలు కూడా నిండి ఉన్నాయి. అసలక్కడ ఏమీ లేకపోయినా సమస్యలని సృష్టించడంలో చాలా సమర్థులు గోవన్‌లు. ప్రస్తుత సమస్య ఒకటి లేదా రెండు భాషలకి సంబంధించినది. అవి కొంకణి, మరాఠీ. ఈ భాషా సమస్యపై ఆ చిన్న ప్రాంతం నిలువుగా మధ్యకి చీలిపోయింది. ప్రతి గోవన్ కొంకణి మాట్లాడగలడు. కానీ కొద్దిమందికి మాత్రమే రాయటం తెలుసు. ఉత్తరప్రత్యుత్తరాలలో ఆ భాషని ఉపయోగించగలరు. కానీ ఎవరూ మరాఠీ మాట్లాడకపోయినా సగం దానిని తమ మొదటి భాషగా తీసుకుంటారు. గోవన్‌లని వేధించే సమస్య మాత్రం అది కాదు. పొరుగున ఉన్న మహారాష్ట్రుల నించి వారికి ప్రత్యేకంగా చూపించేది కొంకణి భాషే. గోవా భూభాగం నించి కొంకణి భాష అదృశ్యం అయితే ప్రత్యేక సంస్కృతి గల ఒక జాతిగా ఉన్న గోవా పతనానికి అది నాంది అవుతుందనే భయం ఉన్నది. అది సరైనదేనని నా అభిప్రాయం. పొరుగున ఉన్న మహారాష్ట్రుల, కన్నడుల సంస్కృతులలా కాక గోవన్ సంస్కృతి అన్నదే లేకుండా పోతుంది.

అక్కడి జనాభాలో కాథలిక్‌లు నాలుగో వంతుకి మూడో వంతుకి మధ్య ఉంటారు. వాళ్ళు మరింత నష్టపోతారు. ఎందుకంటే వారిలో చాలామందికి మరాఠీ అసలు రాదు. అయితే కొంకణి భాష కోసం వాదించే వారంతా కాథలిక్‌లు కారు. గోవాలో దాదాపు సగంమంది హిందువులు రాష్ట్ర భాషగా కొంకణి ఉండాలని అంటున్నారు. ఉన్నత వర్గాలకి చెందిన కాథలిక్‌లు ఇప్పుడు పోర్చుగీసు నించి ఇంగ్లీషుకి మారిపోయారు. కాని వారి ఇతర మిత్రులకి మాత్రం ఏమి చేయాలో తోచటంలేదు. ఎందుకంటే వాళ్లలో చాలామందికి దేవనాగరి లిపి కూడా రాదు. బయటి వారికి ఇది తికమక పెట్టే సమస్యగానే కనిపిస్తుంది. ముఖ్యమంత్రి రాణె వంటి రాజకీయవేత్తలు దానికి రాజకీయపు రంగు పులిమారు. వాళ్లకి గోవా, బొంబాయిలలోని మరాఠీ లాబీల మద్దతు కావాలి. గోవాలోని మరాఠీ లాబీ చిన్నది కానీ బొంబాయిలోనిది చాలా పెద్దది, శక్తివంతమైనటువంటిది. వారికది భాషా సమస్యపై ప్రజలలో చీలిక తీసుకురావటానికి బాగా పనికివస్తుంది. శ్రీమతి గాంధీ, తదితరులు పంజాబీలని విడగొట్టటానికి భాషా సమస్యని ఉపయోగించుకున్నట్లే వాళ్ళు కూడా దానిని వాడుకుంటున్నారు.

అసలు గోవాలో వచ్చిన చిక్కు ఏమిటంటే ఇప్పటికీ అది భారతదేశంలో ఉన్నట్లు ఉండదు. గోవన్‌లని జాతీయ స్రవంతి నించి వేరుచేస్తున్నది ఒక్క భాష మాత్రమే కాదు. అక్కడి రాజకీయ వ్యవస్థ ఇప్పటికీ ఇంకా వ్యక్తిగతమైన స్వేచ్ఛ లేనటువంటిదిగానే ఉన్నది. అధికారం కొద్దిమందికే హస్తగతమై ఉంటుంది. అలాంటి అధికారమే అక్కడ ఏలుతున్నది. గోడలకి చెవులుంటాయని అక్కడి ప్రజలు పైకి మాట్లాడటానికి భయపడతారు. అపారమైన సంపదని స్వంతం చేసుకున్న గనుల యజమానుల బలం ఇంతా అంతా కాదు. పత్రికారంగం కూడా వారి చేతి కిందనే ఉన్నది. ప్రజలలోని ఉద్వేగాన్ని వెలిగక్కేందుకు మాత్రమే భాషా సమస్య ఉపయోగపడుతున్నది. కానీ అసలైన సమస్యలు వేరే ఉన్నాయని ఎవరికైనా అనిపిస్తుంది. చాలా కొద్దిమందికి మాత్రమే అవి ఏమిటో తెలుసు.

పోర్చుగీసువారు ఇంకా అక్కడే ఉన్నారా అన్న భావాన్ని కలిగించేటంత సుదీర్ఘకాలం వారు గోవాలో ఉన్నారు. పాలెస్ అని పిలువబడే ఆ భవనం మీదుగా నేను వెళ్ళిన ప్రతిసారి ఆ వృద్ధ గవర్నర్ జనరల్ అందులోనించి ప్రధాన ద్వారం ద్వారా బయటికి వచ్చి తన పురాతనమైన - కాడిలాక్ లేక అది మెర్సిడస్సా?- కారులో పోర్చుగీసు జాతీయ గీతం వినిపిస్తూ ఉండగా బయటికి వెళ్తాడని నాకే అనిపిస్తూ ఉండేది!

పోర్చుగీసు మాట్లాడటం నాకు అక్కడ అంతగా వినిపించదు కానీ పాత మిత్రులు కలిసినప్పుడు హఠాత్తుగా వారు తమ పాత భాషకి మారిపోతూ ఉంటారు. చాలామంది కాథలిక్‌లు తమ ఇళ్లలో ఆ భాషే మాట్లాడుకుంటారని విన్నాను. అయితే కాథలిక్‌లు కూడా మారిపోతున్నారు. అంతేకాక వాళ్ళు నానాటికీ హిందువులుగా మారుతున్నారని చెప్పవచ్చు. నాకు తెలిసినంత వరకూ ఒక జాతి లేదా సమాజం దాని సంస్కృతిని అంచలంచలుగా మార్చుకుంటున్నప్పుడు మొట్టమొదట తమ పిల్లల పేర్లని మారుస్తుంది. దాదాపు 50 ఏళ్ల క్రితం నేను గోవాలో పెరిగాను. అప్పుడు హిందువుల పిల్లలకి హిందూ పేర్లు, కాథలిక్‌ల పిల్లలకి క్రైస్తవ పేర్లు ఉండేవి. కాని ఇప్పుడు అలాకాదు. నాకు తెలిసిన ఎంతో మంది కాథలిక్ అబ్బాయిలకి దిలీప్, జవహర్‌లాల్, సుభాష్, అమ్మాయిలకి దేవిక, విజయలక్ష్మి, ఇందిర వంటి పేర్లు ఉన్నాయి. ఇంటి పేర్లు కూడా మారిపోతున్నాయి. ఎంతో మంది కాథలిక్ ఇంటి పేర్లతో పాటు తమ పాత హిందూ ఇంటి పేర్లు కూడా చేర్చి పెట్టుకుంటున్నారు. ఒకసారి ఉదయం అంతా నేను కాథలిక్ వైద్యుడొకరితో గడిపాను. ఆయన ప్రముఖ శస్త్ర వైద్యుడే కాకుండా తగు స్థాయిలో ఉన్న ఒక రాజకీయ నాయకుడు కూడా. ఆయన డ్రాయింగ్ హాలు అంతా పూర్తిగా హైందవ పద్ధతిలో ఉన్నది. నటరాజు, గణపతి బొమ్మలతో అలంకరింపబడి ఉన్నది. దక్షిణాది దేవాలయాలలో కనిపించే పద్ధతిలో ఉన్న చెక్కని ఒక దేవతా విగ్రహం కూడా అందులో ఉన్నది. 50 ఏళ్ల క్రితం వారు హిందువుల ఉత్సవాలలో పాల్గొన్నప్పటికీ వారి ఇళ్లలో మాత్రం గణపతి విగ్రహాలు కనిపించేవి కావు.

దేవాలయాలు, చర్చిలు లేని గోవా గోవాయే కాదు. నేను అక్కడ ఉన్న కొద్ది కాలం దేవాలయాలు నాకు కనువిందు చేసాయి. తెల్లవారు జామున గుడికి వెళ్లటం నాకెంతో ఇష్టంగా ఉండేది. ఆ ప్రాతఃకాల వేళలో తెలి మంచుతెరలతో కప్పబడి ఉన్న ఆ దేవుళ్లని, అందమైన దేవతామూర్తులని సందర్శించేవాడిని. నేను అక్కడికి వెళ్లేసరికి పూజారులు దేవుడిని పాలతో, సుగంధభరితమైన తేనెతో అభిషేకించటానికి సన్నాహాలు చేస్తుండేవారు. చిన్న దీపాలని వెలిగిస్తూ వారు పఠించే శ్లోకాలని ఒక మూలగా ఉండి వింటూ ఉండేవాడిని. ఆ శ్లోకాలు చిన్నప్పుడే నాకు కంఠతా వచ్చు. నా చిన్న చెవులకి అవి ఎంతో ఇంపుగా ఉండేవి. పట్టుబట్టలు, బంగారు ఆభరణాలు ధరించిన పూజారులు ప్రాతః ప్రార్థనని మృదు మధురంగా పలుకుతూ ఉండటం అన్నది దేవతలకే ఇంపుగా ఉన్నదా అనిపించేది. అక్కడినించి నెమ్మ నెమ్మదిగా లేచి గర్భగుడిలో ప్రవేశిస్తూ ఉంటే ఆ శ్లోక పఠనం మరింత ఉచ్చస్థాయిలో వినిపించేది. అది పైన ఉన్న పాలరాతి కప్పుదాకా వ్యాపించేది. నేనొక తెల్లటి పువ్వుని తీసుకుని అక్కడ ఉన్న వెండి పాత్రలో మెల్లగా జారవిడిచేవాడిని. ఆ పువ్వు పరమశివుడికి అత్యంత ప్రీతిపాత్రమైనటువంటిది. అప్పుడు లక్షలాది సంవత్సరాలుగా ఈ పవిత్ర భూమిపై మారుమోగుతున్న హరహర మహాదేవ అన్న నామం ఆ ప్రదేశం అంతా ప్రతిధ్వనించేది. □



ఓరియంట్
వినండి
మా ఘనత–
అనేకులనోట.
ORIENT
"మనం ఓరియంట్ ఫ్యాన్ కొనడానికి కారణం దాన్నే మా ఫాదర్ కూడా కొనడం."
"ఖూబ్ బోలో! ఒకే ఫ్యాన్‌లో రెండు బాల్ బేరింగులు దొరికాయండి."
"మా ఫ్యాన్ గొప్ప గుడ్ లుకింగ్ ఫ్యాన్, ఓరియంట్ గదా అది."
"మన ఫ్యాన్ మా ఆవిడ బుర్రని చల్లగా వుంచుతుంది. దాంతోబాటే ఎలక్ట్రిక్ బిల్లునీ తక్కువ చేస్తుంది."
"బల్లే, బల్లే! ఓరియంట్ గొప్ప స్పీడ్‌గా తిరుగుతుంది. అయితేనేం చప్పుడేం వుండదు."
"యు! నో! మా స్టాఫ్ హాయిగా పనిచేస్తారు. ఈ ఓరియంట్ లాగే."
ఓరియంట్ ఫ్యాన్‌లలో వోల్టేజి హెచ్చు తగ్గులను తట్టుకుంటూనే తక్కువ విద్యుత్ ఖర్చు అయేలా చూసేలా కంప్యూటర్ డిజైన్ చేయబడిన మోటార్ వుంది. ఏమాత్రం సవ్వడి లేకుండా గ్యారంటీగా తిరిగేందుకు ప్రత్యేకమైన బాల్ బేరింగులున్నాయి. వీటిలో మరింత గాలి నిచ్చేందుకుగాను ఏరోడైనమికల్లీ బ్యాలెన్స్‌డ్ బ్లేడ్‌లు. ఎలక్ట్రో స్టాటిక్ పెయింట్ ఫినిష్ మరియు సొగసైన డిజైన్. అంతేగాక ఫ్యాన్‌లు అట్టే బరువు లేకుండాను తుప్పు పట్టకుండాను వుంచేందుకు డై-కాస్ట్ అల్యూమినియమ్ బాడీ మరెయు బ్లేడ్‌లు గలవి ఇవి.
ఓరియంట్ ఫ్యాన్‌లు-సాటిలేని శ్రేణిలో మోడల్స్, రకరకాల సైజులలో ఎలాంటి అలంకరణకైనా సరిపడే ఛాయలలో. ఓరియంటల్ సీలింగ్, టేబుల్ మరియు పెడస్టల్ ఫ్యాన్‌లు.
ORIENT
ఓరియంట్
లోపల, బయటకూడా...
సాటిలేని నిర్మాణం.
C/OGI—8/86 TEL

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : (1938-1972)

9 - 15 మే, '1986
శ్రీ అక్షయ నామ సం. వైశాఖ. శు. పాడ్యమి

సంపుటము 78 : సంచిక 35

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల రు. 2-50
పోస్టులో 6నెలల చందా రు. 71.50
పోస్టులో 12నెలల చందా రు. 143.00

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
నటి : రేఖ
(ఫొటో : జగ్‌మోహన్)

కథలు :

పెద్ద కథ:

సీరియల్ నవలలు:

వ్యాసాలు, శీర్షికలు :



ముఖచిత్రం

21-27 మార్చి '86' సంచిక ముఖచిత్రం నా అభిమాన నటి రాధ ముఖారవిందం ముగ్ధ మనోహర చిరు దరహాసము లొలికించుతూ మా యింటిలో అందరిని ఆకర్షించింది. పట్నాయక్కుని మంజుల, ఆమదాలవలస

శీర్షిక బాగుంది

అభిమాన తారలపై అభిప్రాయం శీర్షిక చాల బాగుంది. -పి. శ్రీరాములు, పీతేరు

కథలు

రజని ముఖచిత్రంతో వెలువడిన 14-20 మార్చి 86 సంచికలో విశ్వనాథ గణపతి రావుగారి "నన్ను క్షమించండి" కథ ఎంతగానో నచ్చింది. రచయిత గారికి అభినందనలు.

– యస్. వెంకటేశ్వరరావు, జువారినగర్, (గోవా)

ధర్మపథం

మీరు ప్రతీవారం ప్రచురించే ధర్మపథం శీర్షిక చాలా బాగున్నది. శ్రీ బులుసు వేంకట రమణయ్యగారు మంచి విషయాలను చక్కని ఉదాహరణలతో వివరిస్తున్నారు.

– ఎ. సి. సుబ్రమణి రెడ్డి, బెంగుళూరు

ప్రచురించాలి

డా. జయీదుబాషి గారి జాతి– మతం– సంస్కృతి వ్యాసం చాలా బావుంది. ఈయన వ్రాసే వ్యాసాలు ప్రచరించ వద్దని ఆ మధ్యన కొందరు వ్రాసారు. అలా ప్రచురించకుండా ఉండవద్దని నేను కోరుచున్నాను. –పి. ఎస్. బి. స్వామి, బొంబాయి □

సీరియల్

బలి కోరిన ప్రేమ

ఎం.డి.సౌజన్య

(గత సంచిక తరువాయి)

తెల్లగా తెల్లవారినా అన్నపూర్ణ నిద్ర లేవకపోవటంతో ...బజర్ - గుర్ - మంటూ మ్రోగితేనే గాని ఆమె నిద్ర లేచి ... "ఇదేమిటీ!? ఉదయం ఎనిమిదయినా ఇంకా నిద్రపోతున్నాను!? ఇంత మొద్దు నిద్ర ఎప్పుడూ పోలేదే!?" అనుకుంది కంగారుగా లేస్తూ.

గది బయట రవికాంత్ నిలబడి వున్నాడు, గ్రే కలర్ ఫుల్‌సూటు ధరించి.

"గుడ్ మార్నింగ్ మై డియర్ బ్రయిడ్! ఇంకాస్సేపటిలో రిజిస్ట్రార్ వస్తున్నాడు మేరేజ్ చేయించటానికి! మన మిత్రులు కొందరు ప్లేన్‌లో సీట్లు దొరికిన వాళ్ళు వచ్చారు! కొందరు ... మీ అమ్మగారితో సహా మధ్యాహ్నం ఫ్లయిట్‌లో వస్తున్నారట ...!! ఉదయం తొమ్మిది గంటల పది నిమిషాలకి మంచి ముహూర్తముందట ... రాత్రి అడిగి వచ్చాను! మనం సంతకాలు పెట్టే కార్యక్రమం సరిగా ఆ సమయానికి ముగిద్దాం! తరువాత మీ అమ్మగారొచ్చాక ఆమె ముందు మంగళ సూత్రధారణ కార్యక్రమం ముగిద్దాం!" అన్నాడు రవికాంత్.

అన్నపూర్ణ అతని మాట ఆ సమయంలో కాదనలేక పోయింది.

ఆమె గబగబా తను పెళ్ళికూతురుగా సిద్ధమవటానికి వెళ్ళింది.

అన్నపూర్ణను పెళ్ళికూతురుగా అలంకరించటానికి ఆమెతో పాటు జనతా ఎంటర్‌ప్రయిజెస్‌లో చేరిన అరుణ - కరుణ- అనే సిస్టర్స్ వచ్చారు!

"మీ అమ్మగారిని మా బదులు వెళ్ళమన్నాం ప్లేనులో! ఆమె మమ్మల్ని వెళ్ళి 'అమ్మాయిని పెళ్ళికూతురిగా అలంకరించండి, నేను నెక్స్‌ట్ ఫ్లయిట్‌లో వస్తాను!' అన్నారు!" అంటూ చెప్పారు.

అన్నపూర్ణ ఆ మాటలతో కొంచెం వూరడిల్లింది. పెళ్ళికుమార్తెగా క్షణాల్లో కాశ్మీర్ చీరెతో నుదుట బాసికంతో సిద్ధమైంది, సిగ్గుపడుతూ. తొమ్మిదింటికే రవికాంత్ స్నేహితులు రిజిస్ట్రార్ ఆఫ్ మేరేజెస్‌తో సిద్ధమయ్యారు. ఆయనే పెళ్ళి పెద్దగా దంపతుల చేత పెళ్ళి ప్రమాణాలు చేయించి, సాక్షి సంతకాలతో కొత్త దంపతుల సంతకాలూ తీసుకున్నాడు. ఫ్లాష్ కెమేరాలు క్లిక్‌మన్నాయి. అరుణ - కరుణ, అందించిన రెండు పెద్ద గులాబి దండల మార్పిడిలతో పెళ్ళి తంతు చాలా నిరాడంబరంగా సాగిపోయింది.

నూతన దంపతులకు శుభాకాంక్షలు చెబుతూ అరుణ, కరుణలు రెండు పాటలు పాడారు.

అప్పుడు రవికాంత్ "డియర్ ఫ్రండ్స్! నా వివాహ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు అందించిన మీకందరికీ కృతజ్ఞతలు! ఇంకో గంటలో రిసెప్షన్ డిన్నర్ వుంది! మీరంతా అందులో పాల్గొని మాకు ఆనందం కలిగిస్తారని ఆశిస్తాము!" అన్నాడు అందరినీ ఉద్దేశించి.

ఇక అతని మిత్రులంతా ఒక్కొక్కరు రక రకాల బహుమతులు అందించారు.

"మీకు త్వరలో ఓ పండంటిబాబు పుట్టాలని మా మిత్రులందరి ఆకాంక్ష!" అన్నాడొక యువకుడు, పాల పీక వున్న సీసా ఇస్తూ. అతని వేళాకోళానికి అందరూ నవ్వారు.

"ఏదీ! ఈ రెండు దండలు మార్చుకోండి! నేను నా ఫ్లాష్ కెమెరాతో రెండు ఫోటోలు తీసుకోవాలి!" అన్నాడొక మిత్రుడు, రెండు మల్లెపూల దండలు అందిస్తూ.

"ఏం బ్రదర్!! ... బ్రహ్మచారి ముదిరినా ... లేడీ ఫింగర్ ముదిరినా ...పనికి రావంటారు! మరి నీ పెళ్ళెప్పుడు?" అడిగాడు రవికాంత్ ఓ మిత్రుణ్ని; వ్యంగ్యంగా.

"నీకు కూతురు పుడితే చేసుకోవాలని మొక్కుకున్నాను!! ఆ ఏడుకొండలవాడి దయ వల్ల ... ఇన్నాళ్ళకు ... నువ్వొక ఇంటివాడివయ్యావు! ఇక నన్ను మీ ఇంటి అల్లుణ్ణి చేసుకోవటం నీదే ఆలస్యం ...!! ఇంటల్లుడిగా ఉండమని ఎడ్వాన్స్ రిక్వెస్ట్ చేస్తే అభ్యంతరం లేదు!" అన్నాడు.

అతని మాటలకు అంతా పగలబడినవ్వారు!

"బ్రహ్మచారి శత మర్కటాలతో సమానం అన్నారు!! మన వాడికి తోక వొకటే తక్కువ!" జోక్ వేశాడు మరో మిత్రుడు.

అన్నపూర్ణకు వివాహమైందన్న సంతోషం ఒక ప్రక్క వున్నా ... తల్లి ఇంకా రాలేదని కంగారుగానే వుంది.

ఇంతలో రూమ్‌బాయ్ వచ్చి "సార్! వైజాగ్ నుంచి మీకో ట్రంకాల్ వచ్చింది!" అన్నాడు, రవికాంత్‌తో.

"ఏమిటో చూడు భాయ్ ప్రకాష్!" అన్నాడు ఒక మిత్రుడితో రవికాంత్.

వైజాగ్ నుంచి ట్రంకాల్ అనేటప్పటికి అన్నపూర్ణకు ఆతురత ఎక్కువైంది.

"పెద్ద విశేషం ఏమీలేదు! వైజాగ్ టు - మద్రాస్, ప్లేన్ ట్రిప్ వాతావరణం అనుకూలంగా లేకపోవటం వల్ల రేపటి వరకు క్యాన్సిల్ అయ్యిందట!" అన్నాడు ప్రకాష్ వచ్చి ట్రంకాల్ విశేషాలు చెబుతూ.

"అయితే మా అమ్మ రేపటి వరకు!?" అంది అన్నపూర్ణ కంగారుగా.

"పోనీ!! మనమే రేపు సోమవారం బయలుదేరి వెళుతున్నాముగా!! ... ఇంకా కంగారెందుకు?!" అన్నాడు రవికాంత్ అన్నపూర్ణను ఓదారుస్తూ భుజం తట్టి.

"అయితే మంగళసూత్రధారణ వెంటనే జరిగిపోవటం మంచిది!" చెప్పాడు పెళ్ళిళ్ల రిజిస్ట్రార్. రవికాంత్ చిలిపిగా అన్నపూర్ణ కళ్ళల్లోకి చూశాడు! ఆమె కళ్ళల్లో కాంతి మెరిసింది!!

తల్లి ఎలాగూ ఇవాళ రావటం కుదరదు.

ప్లేన్ ట్రిప్ కాన్సిల్ అవటం వల్ల ఆ విషయం స్పష్టంగా తెలుస్తూనే వుంది! మరి మంగళసూత్రధారణ ఆమె వచ్చాక జరగవలసి ఉంది!

కాని, రిజిష్టర్‌లో సంతకాలు పెట్టి, దండలు మార్చుకోవటం కూడా అయిపోతే ... వివాహ కార్యక్రమంలో అతి ముఖ్యమైన ... మంగళసూత్రధారణ తల్లి రాలేదని ఆలస్యం చేస్తే ... అదొక పెద్ద వెలితిగా ఉంటుంది!! అసలు హైందవ సాంప్రదాయ పద్ధతిలో ఏ భారత స్త్రీ అయినా మంగళ సూత్రం లేకుండా తను ఒక ఇల్లాలు ననుకోగలుగుతుందా!? అసలు వివాహం పూర్తయినట్లు భావించుకోగల్గుతుందా?!?" - ఇలా ఆమెలో సాగుతున్నాయి సంచలనం కల్గించే ఆలోచనలు! ఒక ప్రక్క ఆనందం - మరో ప్రక్క ఏదో పెద్ద వెలితి.

"ఇంకా మీన మేషాలు లెక్క పెట్టడం ఎందుకూ? కానివ్వండి!" అన్నాడు రిజిస్ట్రార్ మంగళసూత్రం అందిస్తూ.

పెళ్ళిమంత్రాల టేప్ వొకటి ఆన్ చేశారొకరు! వేదమంత్రాల ఘోషలో, రవికాంత్ అన్నపూర్ణ మెడలో మూడు ముళ్ళు వేశాడు!

అక్కడ చేరినవారంతా చప్పట్లు చరిచారు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ!

జరిగిన కథ–5: కోటీశ్వరురాలు రమాదేవి తన కొడుకు కాంతిభూషన్ ప్రాణాలు కాపాడమని అభ్యర్థిస్తుంది. భగ్న ప్రేమికుడు కాంతిభూషన్ ప్రియురాలు అవంతిగా నటించడానికి అన్నపూర్ణ ఒప్పుకుంది. రమాదేవితో కూడా కారు ఎక్కినప్పుడు గతం గుర్తొచ్చింది. ఎగ్జిబిషన్‌లో అన్నపూర్ణకు జనతా ఎంటర్ ప్రైజెస్ ప్రొప్రయిటర్ రవికాంత్ పరిచయ మయ్యాడు. అతనామెకు తన కంపెనీలో ఉద్యోగం ఇస్తాడు. ఆ తర్వాత ఆమెను తన వ్యాపారంలో భాగస్వామిని చెయ్యటమే కాకుండా తన జీవిత భాగస్వామిని కూడా చెయ్యటానికి సన్నాహాలు చేస్తుంటాడు.

"నౌ లెట్ ది బ్రైడ్ బి కిస్డ్ బై ది బ్రైడ్‌గ్రూం!" అన్నాడు రిజిస్ట్రార్ ... ఆ దంపతుల ఆనందానికి ఇక ఎవరి అభ్యంతరమూ లేదంటూ.

అన్నపూర్ణ ఆ మాటలకు రియాక్ట్ ఎలా అవుతుందోనని అందరూ ఎదురు చూడక మునుపే-

"మై స్వీట్ బ్రైడ్!" అంటూ రవికాంత్ అన్నపూర్ణ లేత పెదాలను మృదువుగా ముంబించాడు.

అన్నపూర్ణ తల్లిని గురించే ఆలోచిస్తూ జరిగిందేమిటో పట్టించుకోనే లేదు!

తను ఒక్కగా నొక్క కూతురని - ఎప్పుడో పసిపిల్లగా వుండగానే - తండ్రి చనిపోయినా - అన్నపూర్ణ భవిష్యత్తు కోసం తను మళ్లీ పునర్వివాహ ప్రసక్తే ఎత్తలేదు, రాజేశ్వరి.

వంట్లో శక్తి ఉన్నంత వరకు ... ఎంతో కష్టపడి నాటకాల్లో నటించేది. హరికథలు, బుర్రకథలు చెప్పేది, రికార్డు డ్యాన్సులూ చేసేది!!

తను తిన్నా తినకపోయినా రాజేశ్వరి అన్నపూర్ణకు ఏం లోపం లేకుండా పెంచింది.

తల్లితో నాటక రిహార్సల్స్‌కు వెళ్లటం వల్ల అన్నపూర్ణ కూడా సందర్భానుసారంగా చిన్న చిన్న పోర్షన్లు వేసే బాల నటీమణిగా పెరిగింది. అయితే చదువు బి. ఏ. వరకు చదివినా - ఏదో హాబీగా - సరదాగా ఎక్కిన నాటక రంగస్థలమే, ఆమెకూ జీవనోపాధికి ఆధారమైంది!!

తను నాటక పరిషత్తు పోటీల్లో, వివిధ సాంఘిక, పౌరాణిక జానపద నాటకాల్లో నటించటం ప్రారంభించాక అన్నపూర్ణే తల్లిని విశ్రాంతి తీసుకోమని కోరి, బలవంతంగా వొప్పించింది.

తనకోసం తన జీవితాన్ని బలి చేసిన తల్లంటే అన్నపూర్ణకు అందుకే పంచ ప్రాణాలు!

ఆమెకు తనవల్ల ఎలాంటి ఇబ్బంది– బాధ– కలగటం అందుకే సహించ లేదు! అంత కష్టపడి పెంచిన తల్లి – దగ్గర లేకుండా పెళ్ళి వేడుక జరిగి పోవటం ఆమెకు ఎంతో బాధామయంగా వుంది!

ఇది శుభసూచకం కాదేమోనని ఆమె మనసు పరి పరి విధాల బాధపడుతోంది! ఈ దండల పెళ్ళి– రిజిస్టరు మేరేజీ.... అంటే ఎందుకో అన్నపూర్ణకు మొదటి నుంచి ఇష్టం లేదు.

కళ్యాణ మంటపంలో.... పెండ్లి జరిపించే పురోహితుడు పెళ్ళితంతు నడిపిస్తూ– వేద మంత్రాలు చదువుతూ.... దంపతులు నుదుట బాసికాలతో, బుగ్గన నల్లటి పెళ్ళి బొట్టుతో, పెళ్ళి పీటల మీద కూర్చొని.... వరుడు.... వధువు తల మీద జీలకర, బెల్లం పెట్టటంతో ప్రారంభమై, బంధు మిత్రులు, ఆప్తులు హితుల సమక్షంలో అన్ని లాంఛనాలు పూర్తయి, అగ్నిహోత్రుడి చుట్టూ ప్రదక్షిణాలతో ముగిసే పెళ్ళంటేనే అన్నపూర్ణకు ఇష్టం!

కాని రవికాంత్ తరహా చూస్తే అన్నీ మొదటి నుంచీ ఆశ్చర్యం కలిగించే పద్ధతులే! అప్పటికే వివాహం ముగిసి ఇక డిన్నర్ ఏర్పాట్లు చేస్తున్నారు హోటల్ వాళ్ళు!

కొందరుమిత్రులు ఇంకా మేరేజ్ ప్రెజెంటేషన్స్ తెచ్చి ఇస్తున్నారు!

అంతా ఎంతో హడావిడిగా, సందడిగా ఒక వింత వాతావరణం కన్పించింది ఆ ప్రదేశంలో!! ఇంతలో – భీముడిలా ఆరడుగుల ఆజానుబాహువు, ఎత్తుగా బొద్దుగా యాభై అయిదేళ్ళ వయసున్న ఓ పోలీస్ ఆఫీసర్ ముందు కొచ్చాడు.

"ఇతను! బహుశా.... రవికాంత్ స్నేహితుడైన ఏ పెద్ద పోలీస్ ఆఫీసరో అయివుంటాడు! లేకపోతే ఈయన వెనక నలుగురు ఇన్‌స్పెక్టర్లు, అరడజను మంది పోలీసు లెందు కుంటారు!" అనుకుంది అన్నపూర్ణ ఆనందిస్తూ గర్వంగా....

"అతను కొత్త పెళ్ళి కొడుకుని అభినందించ టానికి వచ్చాడేమో!"– అనే ఆలోచనతో, ఎవరితోనో నవ్వుతూ ముచ్చటిస్తున్న రవికాంత్‌ని చేతితో పొడిచి ఇటు తిరగమన్న సంజ్ఞ చేసింది.

రవికాంత్ నవ్వుతూ.... "మన హనీమూన్ ట్రిప్ సంగతే మాట్లాడుతున్నా డియర్!! ఏమిటా తొందర....!!" అన్నాడు అన్నపూర్ణ వైపు తిరుగుతూ...

"అయామ్!!.... మిస్టర్ గిరి.... ఫ్రం ఆంధ్రా!! డిప్యూటీ సూపర్నెంట్ క్రైంబ్రాంచ్!" చెప్పాడు పోలీస్ ఆఫీసర్.

"వెరీగ్లాడ్ టు మీట్ యూ సర్!" అన్నాడు రవికాంత్.

"అయామ్ సారీ!! రవికాంత్.... ప్రొప్రయిటర్ జనతా ఎంటర్ ప్రయిజెస్.... వైజాగ్ అంటే మీరేనా!?" అన్నా డాయన, అధికార స్వరం మాటల్లో ధ్వనించేట్టు.

"రవికాంత్‌ని నేనే! అయితే నేను ప్రస్తుతం జనతా ఎంటర్ ప్రయిజెస్ ప్రొప్రయిటర్ని కాదు!" అన్నాడు రవికాంత్.

అన్నపూర్ణకు ఆ మాటలు ఆశ్చర్యం కలిగించాయి. ఆమె అతని వేపు– పోలీస్ ఆఫీసర్ వైపు మార్చి మార్చి చూసింది.... ఏం జరగబోతున్నదో తెలియక.

"ఇదివరకు ప్రొప్రయిటర్ అయితే.... మరి ఇప్పుడు ప్రొప్రయిటర్ ఎవరు?!?" అడిగాడు పోలీస్ ఆఫీసర్, రవికాంత్‌ను గుచ్చి గుచ్చి అనుమానంగా చూస్తూ.


"ఈమె!! ఈమే ప్రస్తుతం– జనతా ఎంటర్ ప్రయిజెస్ ప్రొప్రయిటర్– అన్నపూర్ణ!" చెప్పాడు– అన్నపూర్ణ ఎవరో తనకు సంబంధం లేదన్నట్టు.

అక్కడున్న హోటల్ సర్వర్లతో సహా అంతా గుమిగూడి చూస్తున్నారు.... పోలీసుల్ని!!

అసలందరు పోలీసులు రావటంలోని ఆంతర్యం వాళ్ళకు అర్థం కావటం లేదు!

రవికాంత్ పోలీస్ ఆఫీసర్‌తో అలా ఎందుకు చెబుతున్నాడో, సరిగ్గా పోలీసులు ఆ సమయంలోనే ఎందుకు వచ్చారో తెలియక అన్నపూర్ణ కంగారు పడసాగింది.


"సరే! అప్రియమైనా చెప్పక తప్పదు....!! మిస్టర్ రవికాంత్ మిమ్మల్ని జుడీషియల్ కస్టడీలోకి తీసుకోమని వైజాగ్ నుంచి క్రైంబ్రాంచి సూపర్నెంట్





మనదేశ జనాభాలో 70 శాతం ప్రజల జీవనోపాధి వ్యవసాయం. మన జాతీయాదాయంలో సగానికి పైగా వ్యవసాయరంగం ద్వారా లభిస్తుంది. దేశంలోని అన్ని కర్మాగారాలు వ్యవసాయోత్పత్తుల మీద ఆధారపడగా, వ్యవసాయం మాత్రం రసాయనిక ఎరువుల ఉత్పత్తి పై ఆధారపడింది. అందుచేతనే ఎరువుల కర్మాగారాలకు భారత ప్రభుత్వం కూడా ఇతోధికంగా సహాయాన్నందించి, ఎరువులకు సక్రమమైన రేట్లు నిర్ణయిస్తూ ఇటు కర్మాగారాలకు, అటు రైతులకు కూడా అండగా వుంటుంది. వ్యవసాయ రంగాభివృద్ధి ఎరువుల కర్మాగారాల పురోభివృద్ధితో ముడిపడి వున్న మనదేశంలో ఎరువుల కర్మాగారంలు దినదినాభివృద్ధి చెందుతున్నాయి దేశంలోని ఎరువుల కర్మాగారాల విలువలు నానాటికి ఎన్నో రెట్లు పెరుగుతున్నాయి. అలాగే గోదావరి కర్మాగారం మీ కందివ్వనున్న షేర్ల విలువ కూడా ఎన్నో రెట్లు పెరిగే అవకాశం వుంది. గోదావరి ఎరువుల కర్మాగారాభివృద్ధికి కావలసిన సకల సౌకర్యాలు అందుబాటులోనే వున్నాయి. నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానం గల గోదావరి ఎరువుల సంస్థ నిర్వాహక బృందం, అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించగల ఇఫ్కో, అధిక ప్రజాదరణ పొందిన డి.ఎ.పి. ఎరువులు అన్నీ కలిసి రైతుల ఆర్థిక సంక్షేమానికి నిరంతర కృషి చేస్తాయి. ఒక చిన్న విత్తనం మొక్కగామారి చెట్టుగా పెరిగి, మహావృక్షమై ఫల సంపదనందించే విధంగానే డి.ఎ.పి.ఎరువునందిస్తున్న గోదావరి ఎరువుల సంస్థలో మీ షేరు - కల్పవృక్షంలా పెరిగి కలిమి నందిస్తుందనడంలో సందేహం లేదు. అందుకే గోదావరిలో షేర్లు కొనండి - అధిక లాభాలు పొందండి.

ఇష్యూ ప్రారంభం: రైతులకు, సహకార సంస్థలకు మే 12.
భారత ప్రజలకు మే 21, 1986.



kiron

బలికోరిన ప్రేమ

వైర్‌లెస్ మెసేజ్ ద్వారా అన్ని రాష్ట్రాల రాజధానులకు వర్తమానం పంపారు!! నన్ను స్వయంగా ప్లేన్‌లో వెళ్ళి మద్రాసులో దొరికితే మిమ్మల్ని అరెస్ట్ చేయమని, అవసరమైతే మద్రాసు పోలీసుల సాయం తీసుకో మన్నారు!" అన్నాడు అసలు విషయం బయటపెట్టి.

"నన్ను అరెస్ట్ చేయమని పంపారా....!! ఏ కారణంచేత?" అడిగాడు రవికాంత్.

"జనతా ఎంటర్ ప్రయిజెస్ పేరుతో జనాన్ని మోసం చేసి, లక్షలకు లక్షలు ప్రోగు చేసుకుని నమ్మకద్రోహం చేసి.... ఆ డబ్బుతో స్విట్జర్‌లాండ్ పారి పోవాలని పథకం వేసినట్టు- దానికి సంబంధించిన వీసా- ప్యాస్ పోర్టులు మరో మారు పేరుతో సిద్ధం చేసుకున్నట్టు.... ప్లేన్ టికెట్టు కూడా బుక్ చేసుకున్నట్టు.... అన్ని ఆధారాలతో మాకు సాక్ష్యాధారాలున్నాయి!! మిమ్మల్ని అరెస్ట్ చేస్తున్నాను!" అన్నాడు తనతో ఉన్న ఇన్‌స్పెక్టర్లను ముందుకు రమ్మని సంజ్ఞ చేస్తూ.

అన్నపూర్ణకు అదంతా ఏదో కలలా- ఏదో క్రైం నాటకంలో విన్న డైలాగుల్లా వున్నాయి!!

ఇదేదైనా నాటకం కాదుగదా!?-, అనుకుంది ఆ పోలీస్ ఆఫీసర్ మాటలు నమ్మలేక.

నలుగురు ఇన్‌స్పెక్టర్లు రవికాంత్‌ని చుట్టు ముట్టారు.

అయితే రవికాంత్ వాళ్ళను చూసి చలించకుండా "నేను ఇప్పుడు జనతా ఎంటర్ ప్రయిజెస్ ప్రొప్రయిటర్ని కాదు.... !! అది ఎప్పుడో ఈ అన్నపూర్ణకు అమ్మేశాను!! ఇక ఆ వ్యాపార లావాదేవీలతో నాకు సంబంధం లేదు! కాబట్టి నన్ను మీరు అరెస్ట్ చేయకూడదు! బైదిబై.... నేను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నుంచి యాంటిసిపేటరీ బెయిల్ తీసుకుని వున్నాను! నా లాయర్ మిస్టర్ పాల్కీ వాలా కూడా ఇక్కడే వున్నారు....!! వారితో మీరు మాట్లాడ వచ్చు!!" అన్నాడు.

అంత వరకు విందులో ఒకడుగా వున్న లాయర్ ముందుకు వచ్చి "నేనే లాయర్ పాల్కీవాలా! మీరు నా క్లయింట్‌ను జుడీషియల్ కస్టడీలోకి తీసుకో కూడదు..... !! మిస్టర్ రవికాంత్‌కు ఇదిగో..... యాంటిసిపేటరీ బెయిల్ వుంది!" అంటూ ఓ కోర్టు కాగితం చూపాడు.

పోలీస్ ఆఫీసర్ ఆ కాగితం చదవగానే పాముకు నాగస్వరం ఊదినట్టే మెత్తబడి ఏం చేయాలో తోచక "సరే! మీరు మీ క్లయింట్ రవికాంత్ స్టేషన్‌కి రండి!! మిసెస్ రవికాంత్...... మీరు జనతా ఎంటర్ ప్రయిజెస్ ప్రొప్రయిటర్ కావటం వల్ల అనుమానితులుగా మిమ్మల్ని అరెస్ట్ చేస్తున్నాను!" అన్నాడు, అన్నపూర్ణ వైపు తిరిగి. ఆ మాటలు వింటూనే ఆమె కళ్ళు తిరిగాయి. ఆమె చెవుల్లో నుంచి వెచ్చటి ఆవిరి వచ్చినట్లనిపించింది! ఇక నిలబడ లేక కళ్ళు తిరిగి ఆమె పడి పోతాననుకుంది! కాని ఎలాగో నిగ్రహించుకని, కళ్ళల్లో నీళ్ళు తిరుగుతుండగా పోలీస్ వేన్ ఎక్కింది.

రవికాంత్ వేరే వేన్ ఎక్కాడు.

రవికాంత్ అయితే పైకి కనిపిస్తున్నంత మంచి వాడు కాదు! అందుకే అలా ఆంధ్రప్రాంతం నుంచి మద్రాసుకు పెళ్ళి వంకతో తెచ్చి.... ఇలా ఘోరంగా మోసగించదలచాడా!?

ఆమెకు కొన్నాళ్ళ క్రితం జరిగిన సంఘటన గుర్తొచ్చింది.

ఇదివరకు తనను ఆడిటర్ సలహాపై జనతా ఎంటర్ ప్రయిజెస్‌లో భాగస్వామిని చేసింది కూడా.....!?

"ఏమిటి!?.... రవికాంత్.... ఇంత మోసం చేస్తాడా? అలా మోసం చేసే మనస్తత్వం వున్నట్టు ఎప్పుడూ.... ఎక్కడా బయట పడలేదే?!? పోలీసులు అరెస్ట్ చేయటానికి వచ్చినప్పుడు తను జనతా ఎంటర్ ప్రయిజెస్ ప్రొప్రయిటర్ని కాదని చెప్పాడు.... పైగా మిస్ అన్నపూర్ణ అంటూ పేరు చెబుతున్నాడు....! తను అరెస్ట్ కాకుండా ముందుగానే యాంటిసిపేటరీ బెయిల్ పొంది.... దాన్ని తనకు బలమైన ఆయుధంగా వుపయోగించుకున్నాడు! మొదటి నుంచి

ఇదంతా.... ఏదో మోసం చేయాలనే వుద్దేశంతో .... తనమీదకు నేరం రాకూడదనే వుద్దేశంతో.... వచ్చినా తను తప్పించుకు పోవాలనే ఒక పన్నాగంతో చేసినట్టుంది! మరిలాంటి కుట్ర బుద్ధితో ప్రవర్తిస్తున్న మనిషి, యీ వివాహం ఎందుకు చేసుకున్నట్టు?" ఆలోచిస్తోంది– అన్నపూర్ణ పోలీస్ వేన్‌లో కూర్చుని.

మెడలో దండతో.... నుదుట బాసికంతో.... బుగ్గన పెళ్ళి బొట్టుతో.... కాష్మీర్ శిల్కు చీరెతో కొత్త పెళ్ళి కూతురుగా– అత్తవారింట అడుగు పెట్ట వలసిన తను.... పోలీసుల వ్యానులో పెళ్ళి బట్టలతో .... జైలు కటకటాల వెనకకు పోతోంది!

విధి తన జీవితంతో ఇంత తమాషాగా ఆడుకుంటుందని అన్నపూర్ణ ఒక్క పావు గంట క్రితం కూడా వూహించ లేదు!

అలా వూహించని వింత జరిగి పోయింది.

ఎంత నిగ్రహించుకుందా మనుకున్నా అన్నపూర్ణ కళ్ళల్లో నీళ్ళు వుబికాయి.

అన్నపూర్ణ పరిస్థితికి అడ పోలీసులు జాలిపడ్డారు.

తరువాత అన్నపూర్ణను అరెస్ట్ చేసిన పోలీస్ ఆఫీసర్ అన్నపూర్ణను అన్ని వివరాలు అడిగి తెలుసుకుని, "అయామ్ వెరిసారీ! ఈ రవికాంత్ పెద్ద ఛీటర్! రాష్ట్రానికో పేరు మారుస్తూ జనాన్ని మోసం చేస్తున్నాడు. బెంగుళూరులో నంది ఫైనాన్స్– అనే పేరుతో– చిట్‌ఫండ్స్ కంపెనీలు నడిపి జనాన్ని దోచుకున్నాడు. అక్కడ అతని పేరు భీమారావ్! బొంబాయిలో ఆదర్శా చిట్‌ఫండ్స్ పేరుతో జనాన్ని మోసం చేసి పెద్ద మొత్తంతో మాయ మయ్యాడు! అక్కడ అతని పేరు– కపాడియా!! మద్రాసులో "మురుగా ఎంటర్ ప్రయిజెస్" పేరుతో సగంధరకే– ఏ వస్తువైనా ఇస్తాము– అయితే ఒక్కొక్కళ్ళు ముగ్గురు సభ్యుల్ని చేర్చాలి! అంటూ సగం మద్రాస్‌ని ఫూల్ చేశాడు! అక్కడ– తంగవేలు పేరుతో చలామణీ అయ్యాడు. ఇతను చేసే పని చాలా పకడ్బందిగా– చట్టాన్ని తెలివిగా వుపయోగించుకుని– కోర్టుల్లో జరిగే జాప్యాన్ని ఆసరాగా తీసుకుని– మంచి పేరు పొందిన లాయర్లని పెద్ద మొత్తాలిచ్చి కేసులు వాదింప చేసి, తన పబ్బం గడుపుకుంటున్నాడు. వైజాగ్‌లో జనతా ఎంటర్ ప్రయిజెస్ పేరుతో రవికాంత్‌గా వెలిశాడు!

ఇతను ప్రతిసారి తన పేరుతో పాటు ప్లాస్టిక్ సర్జరితో ముఖ కవళికలు– రూపు రేఖలు గుర్తు పట్టడానికి వీలు లేకుండా మార్చుకుంటూ వుండటం వల్ల– ఇతను ఇన్ని పేర్లతో జనాన్ని– చట్టాన్ని– పోలీసుల్ని– కోర్టుల్ని మోసగిస్తున్న ఒకే వ్యక్తి అని అందుకే నిరూపించలేక పోతున్నాం!" అన్నాడు.

ఆ మాటలు వింటూనే తల తిరిగి, కళ్ళు తేలిపోయి అన్నపూర్ణ ఒక్కసారి పడిపోయింది.

* * * *

హాస్పిటల్‌లో రెండవ రోజు అన్నపూర్ణ కళ్ళు తెరిచింది. రవికాంత్ యాంటిసిపేటరీ బెయిల్ సాయంతో బయటపడి, తప్పించుకు పారిపోయినట్టు తెలిసి అన్నపూర్ణ హతాశురాలైంది.

తరువాత ఆమె వూహించి భయపడ్డట్టే– రవికాంత్ తనను జనతా ఎంటర్ ప్రయిజెస్‌లో భాగస్వామిని చేస్తున్నట్టు పెట్టిన సంతకాల కాయితాల్లో– ఆ ఫరమ్ మొత్తం అతను తనకు అన్ని హక్కులతో లావాదేవీలతో కొన్ని నెలల క్రితమే ఇచ్చి వేసినట్టుంది.

దీనివల్ల రవికాంత్ ఆ కంపెనీ పేరుతో చేసిన మోసం వల్ల లాభం అతను పొందితే, తను శిక్ష, అవమానం, అపవాదు– పడాల్సి వచ్చింది!

ఈ విషయమే ఆమెను మరింత బాధించింది! చివరికి అలాంటి దుర్మార్గుడిని తాను పెళ్ళి చేసుకున్నందుకు కుమిలి కుమిలి ఏడ్చింది.

"ఇంకా అదృష్టం బాగుండి.... ఇంతటితో నన్నా బయట పడ్డాను! లేకపోతే.... నా జీవితం ఇంకా ఎంత పతనమై పోయేదో!" అనుకుంది ఏడుస్తూ, అన్నపూర్ణ.

మూడో రోజు అన్నపూర్ణ జెయిల్లో వున్న సంగతి తెలిసి డాక్టర్ రంగారావు– రాజేశ్వరి మద్రాసు వచ్చారు.

డాక్టర్ రంగారావే ఆయన పాత బాల్యమిత్రుణ్ణి కలిసి ఆయన సాయంతో ఒక లాయర్‌ని మాట్లాడి అన్నపూర్ణను బెయిల్ మీద విడిపించాడు.


అన్నపూర్ణను– రవికాంత్‌ను అరెస్ట్ చేయటానికి వచ్చిన పోలీస్ ఆఫీసరే స్వయంగా శ్రద్ధ తీసుకుని, అన్నపూర్ణ నిర్దోషని నమ్మి, ఆమెకు బెయిల్ మంజూరు చేసే కృషి చేశాడు.


అలా అన్నపూర్ణ జీవితంలో మరచిపోలేని– మాయని గాయాన్ని మిగిల్చి పోయింది– ఆ చేదు అనుభవం.

తన జీవిత కాలంలో మరచిపోలేనిది.

ఆ చేదు అనుభవాల నుంచి తేరుకోడానికి వీలు లేకుండా అన్నపూర్ణ మీద క్రిమినల్ కేసు ఘోరంగా నడిచింది! కారణం ఆ ఫరమ్ ఆమె పేరున ఉండటమే!! కేవలం నిరుద్యోగిగా వుండి, జీతం ఎక్కువిస్తాడన్న ఆకర్షణతో, అందరు నిరుద్యోగుల్లా తనూ నిరుద్యోగిగా అవసరం కొద్దీ రవికాంత్ అంత మోసగాడని తెలియక చేరినట్టూ, అతను తన అమాయకత్వాన్ని మంచి తనాన్ని ఆసరాగా తీసుకుని వ్యాపారంలో భాగస్వామ్యం ఇస్తున్నట్టు నటించి వివాహం చేసుకున్నట్టు– అసలు జీవిత భాగస్వామిని చేసుకుంటాననే ప్రలోభం పెట్టి వ్యాపార భాగస్వామ్యం దానికి నాందిగా చేసి మోసగించాడని.... వ్యాపారంలో వచ్చిన లాభాలన్నీ తను పెద్ద మొత్తంగా చేజిక్కించుకుని పారి పోవాలని, అతను మోసంతో కుట్ర పన్నాడని, అయితే అతను జనతా ఎంటర్ ప్రయిజెస్ ఫరమ్‌లో వచ్చిన నష్టానికి పూర్తి బాధ్యత అన్నపూర్ణను చేయటానికే అలా ఫరమ్‌ను అన్నపూర్ణకు తెలియకుండానే బదిలీ చేశాడని, అన్నపూర్ణ తరఫున వకాల్తా పుచ్చుకున్న లాయరు కోర్టులో వాదించాడు.

(ఇంకా ఉంది)





కె. కె. ఖర్గపూర్

★ నేను ఒక అమ్మాయిని ప్రేమించాను. శారీరక సంబంధం కూడా ఏర్పడింది. ఇప్పుడామెకు నా చిన్నాన్నతో పెళ్ళి నిశ్చయమైంది. అతనికి యిద్దరు పిల్లలు, భార్య లేదు.

● ప్రేమంటే సెక్సు అని నేనంటే మిలాంటివాళ్ళు మండిపడతారు! ఇప్పుడిదేమిటి?! నాకిలాంటి బాధ్యత లేని మనుషులంటే చాలా అసహ్యం. సారి.

సి. హెచ్. ఆర్. డి. హైదరాబాదు

★ ఈ జన్మలో ఆడదానిగా అంటే మిలాగా జన్మించి - మళ్ళి యిలాంటి జన్మ ఎత్తరాదనుకుంటున్నాను. అసలు మనిషికి ఏ జన్మ ముఖ్యమంటారు? అసలు జన్మ వద్దంటారా?

● నాలాగా ఆడజన్మ ఎత్తితే - మీరు దాన్ని అసహ్యించుకుంటారా?! నమ్మలేను. నేనిప్పటిదాకా యీ జన్మ ఎత్తినందుకు బాధపడలేదు. పైగా పునః సృష్టి చేయగల శక్తి వున్నందుకు గర్వపడ్డాను కూడ. ఏ జన్మకేనా విలువ ఎలా వుంటుంది - మనం యివ్వకపోతే. నన్నెవరేనా నీకెందుకు? ఆడదానివి అని అంటే 'నీకెందుకు మగాడివి' అని అడుగుతాను. మళ్ళి అలాంటి చొప్పదంటు ప్రశ్న ఎవరూ వెయ్యరు. నాకు మళ్ళి జన్మ వుంటే (చాలా పుణ్యాలు చేశాను. అంచేత జన్మ వుండదని - నమ్మకంగా వుంది?) ఆడదాన్నయి పుట్టడానికి అభ్యంతరం లేదు.

అంచేత మి జన్మ గురించి గట్టిగా ఆలోచించుకోండి!

మధు, అంబుసోలి

★ మరోలా భావించకండి. మీకు మగవాళ్ళ మీద ఎందుకంత అసూయ?

● అసూయా? ఎందుకు? వారేమంత ఆడదానికంటే ఘనులా?! "మగవాడి జీవితమే ఆడది పెట్టిన బిక్ష" అన్నాడొక మళయాళ సినికవి.

★ సంతోషం సగంలో ఆగిపోతే?

● ఊహల్లో అనుభూతి పొందండి!

ప్రశ్నావళి



-కె. రామలక్ష్మి

ఎస్. వి. ఆర్. గుడివాడ

★ 'మేలుజాతి పశు ప్రదర్శనకి, అందాలరాణి ఎంపికకి తేడా ఏమిటి?

● అట్టే లేదు!

★ సమాజం ఎక్కువగా దేవదాసునే స్మరిస్తుంది. అంటే పార్వతి ప్రేమలో దోషం ఉందనేగా?

● కాదు. దుర్గంధంలాగా దేవదాసు జీవితాన్ని పరిచాడు. అంచేత. దోషం వుంటే యీ లోకం వూరుకోదు. కాకైకూస్తుంది.

సి. హెచ్. పి. కె. నాగార్జునసాగర్

★ మీరు ఏమైనా కథలు రాశారా? అవి ఏమిటి?

● రాయాలని ప్రయత్నించానయ్యా!! అవి నేను చెప్తే నీ ఘనతేమిటి? "మి మీద రిసెర్చి చేస్తున్నాను. మి గురించి మి రచనల గురించి రాసి పంపండ"నే యీనాటి పరిశోధకుల లాగానే వుంది నీ ధోరణి?! కష్టపడకుండా విషయం సేకరించాలనుకోకూడదు.

ఎమ్. సి. హెచ్. ఎస్. హైదరాబాద్

★ ఇంతవరకూ మి ఫోటో ను కూడా చూడలేదు. మా కోరిక తీరుస్తారా?

● ఎందుకు సుఖాన్నున్న ప్రాణం కష్ట పెట్టుకుంటారు?!

ఎం. ఆర్. డి. బళ్ళారి

★ మి కాలానికి వంతెనకు ప్రేరణ కల్గించిన సందర్భాలు బాగున్నాయి. బదరీనాధుడు వైకుంఠానికి పారిపోయి ఏ నారాయణుడి ముందో బాధ వెళ్ళబోసుకుని వుంటాడు "స్వామి కె. రా. వస్తూంది. నన్ను రక్షించు" అని. అప్పుడు నారాయణుడు చిరునవ్వుతో "కె. రాగారి కాలుకి దెబ్బ తగల్బుకు ఒంటికాలిపై భరతనాట్యం చేస్తూ వస్తుంది నీ దగ్గరకి. అందుకామె స్నేహితురాలు శాంతగారి కాలికి తగిల్చావంటే ప్రియమైన స్నేహితురాలికోసం ఆగిపోయి ఆ కోపం ఏ నవలపైనో చూపిస్తుంది అని మిరేమంటారు? మి చిన్ననాటి నాట్య భంగిమ చూశాను.

● ఏమంటాను? పిక్చర్ బాగుంది. మాది ముప్పయి అయిదు నలభై ఏళ్ళ స్నేహం - ఆశ్చర్యంగా వుందికదూ? ఈ రోజుల్లో ఒక రోజుల్లో ఒక రోజు స్నేహం - రెండో రోజు శత్రుత్వం పరిపాటి! ఎటొచ్చి - నేను కోపం వచ్చి యిప్పటిదాకా ఏ రచనా చేయలేదు. ఎవరినో మనసులో పెట్టుకుని ఏ రచనా చేయలేదు. మనసు భారాన్ని తగ్గించేవి, మానసికానందాన్ని యిచ్చేవి స్నేహాలు అని నమ్మినాను నేను. అంతేగాని బాధలో చనువుతో చెప్పుకున్న కష్టసుఖాలు రచనలుగా రూపొందించే తత్వం రాలేదు నాకు. ఏ మనిషైనా పాత్రలకి వూహలు కావచ్చునేమోగాని, పాత్రలే కావాలని నేను అనుకోను. అలా నా మనస్సుని కదిల్చిన ఒకటేనా రాబోయే నవల "అన్నల్లారా నా తప్పేమిటి?" చదివాక చెప్పండి... ఇక మీరు సూచించిన నా నాట్య భంగిమ వి. ఏ. కె. షష్ఠిపూర్తిలో నేను మళ్ళా ఓ "పదం పట్టి" ప్రాణం తీస్తానని యీ మధ్య సెశపథం చేశాను! అంతకు పరువు తీశాడా ఆసామి.

ఆర్. ఎస్. ఆర్. సంగారెడ్డి

★ ఆరుద్రగారు రాసిన చదరంగం పుస్తకం వెల ఎంత?

● తెలియదు. ఇలాంటివి పుస్తకాల ప్రచురణ కర్తలను అడగాలి స్వామి, నన్నుకాదు. న్యూ స్టూడెంట్సు బుక్ హౌస్ విజయవాడ వారికి రాయిండి.

ఎల్. ఎమ్. కోటబొమ్మాళి

★ నేటి సమాజంలో స్త్రీకి వున్న విలువ ఎంత?


● ఆమె యిచ్చుకో కల్గిన కట్నమంత!

★ మి అమ్మాయిని నేను ప్రేమించాను. మీరు ఒప్పుకుంటారా?

● మా అమ్మాయీ ప్రేమిస్తే ఏమో. సారి -నాకింక ఎళ్ళకాని ఎల్లలు లేరు!

★ నేటి సినిమాల గురించి చెప్పకలరా?

● ఏం చెప్పమంటారు? ఏది ఏ తమిళ, హిందీ, మళయాళ చిత్రానికి రిమేకు, డబ్బింగు, కాపి అన్నదా?! లేక ఏ చిత్రంలో ఎక్కువ అసభ్యపు మాటలు పాటలు వున్నాయి. ఏ చిత్రంలో మీరు వూహించిన దానికంటె ఎక్కువ సెక్సు వాంఛ వున్నాయనా? లేక ఏ హీరో ఎన్ని డ్రస్సులు మార్చాడన్నదా? ఏం చెప్పాలి. నేటి సినిమాల గురించి? నేటి సినిమాలను సరాసరి అంచనా వేస్తే చెప్పుకుందుకేం వుండదు. □




చీరల విన్యాసంతో
సరికొత్త సంచలనం
గాంధి టెక్స్
కాటన్ శారీస్
మా వెరైటీలు...
999, 888
777 & 666
ఆర్గండి వోయిల్

అంత ఉదయం పూటే ఆకాశంలో సూర్యుడు నిప్పులను చిమ్ముతున్నాడు.

ఆ ఎండ ధాటికి తట్టుకోలేక కొన్ని ఊర కుక్కలు నాలుకలు బయటపెట్టి వగర్చుతూ ఆ వూరి చుట్టూ వున్న చెట్ల నీడలలోకి చేరుకుంటున్నాయి.

వీధి నిర్మానుష్యంగా వుంది.

ఆ వీధికి చివరన దక్షిణం వేపున్న రాములు గుడి వరండాలో మాత్రం.... అయిదారు మంది మనుషులు కూర్చుని, ఇటీవల సంభవించిన రాజకీయ పరిణామాల గురించి, వామనావతారంలా పెరిగి పోతున్న నిత్యావసర వస్తువుల ధరల గురించి, ఇంకా అనేక విషయాల గురించి చర్చించు కుంటున్నారు.

ఆ వీధికి పడమటి వేపు ఫిరాయింపుదార్ల మద్ధతుతో నిలబడ్డ ప్రభుత్వంలా.... ఏ క్షణంలోనైనా హఠాత్తుగా కూలిపోయేందుకు సిద్ధంగా వున్న ఓ పెంకుటిల్లు వుంది. ఆ వూరి కది ప్రాథమిక పాఠశాల. ఆ యిల్లు కేవలం పాఠశాలగానే గాక మరేన్నో పనులకు ఉపయోగపడుతూ వుంటుంది.

ఆ వూరి భూస్వామి, ఆ వూరి ప్రజల పాలిట చక్రవర్తి అయిన "పాలకొండ నాగరాజు" గారి పశువులు.... వర్షాకాలపు రాత్రుల్లో ఆ పాఠశాలలోనే తలదాచుకుంటూ వుంటాయి. ఆ వూళ్ళోని ప్రజలు అప్పుడప్పుడు అదే వీధి




నాటకాలకు ఆ పాఠశాలే గ్రీన్ రూం. ఆ వూళ్ళో చతుర్ముఖ పారాయణానికి అది కేంద్రం.

వేసవి కాలపు మధ్యాహ్న సమయాలలో ఆ వూరి పెద్దలు కొందరు కాలక్షేపం కోసం ఆడుకునే "మేకపులి" ఆటకు ఆ పాఠశాలే వేదిక. ఆ వూళ్ళో అప్పుడప్పుడు జరిగే కొన్ని పెళ్ళిళ్ళకు ఆ పాఠశాలే విడిది గృహం. ఓ మాటలో చెప్పాలంటే.... పాఠశాలనబడే ఆ పెంకుటిల్లు "బహుళార్థక సాధక భవనం".

ఆ పాఠశాలలో పంతులుగా ఉద్యోగం వెలగ బెడుతున్న ఆ వ్యక్తి పేరు




సమృద్ధ పరిమళము
సరియైన ధరతో
Prem
THE REFRESHING SOAP
నందించు సబ్బు
"గులాబి మఱియు ఆకుపచ్చ రంగులలో లభించును"
జయలక్ష్మి
గుంటూరు వారి
తయారీ
Imageads-2106 Tel

సర్వప్రయోగం

గుర్నాధం. అందరికీ వారంలో కేవలం ఒకే ఆదివారమైతే యితడికి మాత్రం మూడు ఆదివారా లుంటాయి. వారంలో రెండ్రోజులు సెలవు పెట్టకుండా బడికి గైరు హాజర్ కావడం గుర్నాధం కుండే హాబీలలో మొట్టమొదటిది.

పాలకొండ నాగరాజు గారి "చల్లని చూపు" ఈ పంతులుపై ఎప్పుడూ ప్రసరింపబడుతూ వుంటుంది. అందుకే ఈయన బడికి ఎన్నిసార్లు ఎగ్గొట్టినా పట్టించుకునే వారుండరు. ఇక.... మోటారు వాహనాలు ఆ వూళ్ళోకి రావాలంటే చాలా కష్టం కనుక విద్యాధికారు లెవరూ ఆ బడిని తనిఖీ చెయ్యరు.

పిల్లలకు పాఠాలు చెప్పడం తప్ప.... తక్కిన పనులన్నింటినీ గుర్నాధం చాలా సమర్ధవంతంగా నిర్వహింప గలడు. ఇతగాడి వద్ద అక్షరాభ్యాసం చేయించుకున్న వాళ్ళెవరూ కాలేజీ కాదు గదా కనీసం హైస్కూలు గట్టెక్కిన పాపాన కూడా పోలేదు. అదే మరి గుర్నాధం యొక్క అనితర సాధ్యమైన బోధనా చాతుర్యం.

గుర్నాధంలోని అపూర్వమైన ఈ బోధనా చాతుర్యాన్ని పసికట్టేసిన ప్రభుత్వం.... అతడిని ఎంతో అభినందిస్తూ "ఉత్తమ ఉపాధ్యాయుడు" అనే బిరుదును ప్రదానం చేసి సత్కరించింది. ఆ పల్లెకు పదిహేను కిలోమీటర్ల దూరంలో వున్న ఓ చిన్న బస్తీ నుండి బడికి రోజూ వచ్చిపోతుంటాడు గుర్నాధం.

ఎన్నోసార్లు అతనికి దూర ప్రాంతాలకు ట్రాన్స్‌ఫర్లు వచ్చాయి. అయినా తన పాలిట ఆపద్బాంధవుడైన పాలకొండ నాగరాజు గారి పలుకుబడి ప్రభావంతో ఆ ట్రాన్స్‌ఫర్లన్నీ.... గాల్లోని దూది పింజల్లా ఎటో ఎగిరి పోయాయి. గుర్నాధం మాత్రం గుదిబండలా ఆ పాఠశాలలో నే పాతుకు పోయాడు.

సదరు గుర్నాధం.... ప్రస్తుతం పాఠశాలకు అరగంట ఆలస్యంగా వచ్చి, పావు గంటలో అలసట తీర్చుకుని, మరో పావు గంటలో అటెండెన్స్ వెయ్యడం పూర్తి చేసి.... నెత్తి మీది భారం పూర్తిగా దింపుకున్న వాడిలా.... గుండెల నిండా గాలి పీల్చి, ఆ బళ్ళోని పిల్లల వేపు ఓసారి కలయ చూశాడు.

ఆ బడి బడిలా లేదు. ఎన్నికల ప్రచార కేంద్రంలా వుంది. ఆ పిల్లలు పిల్లల్లా లేరు. చచ్చిన జంతువు కళేబరం చుట్టూ గుంపుగా మూగి అరుస్తున్న కాకుల్లా వున్నారు. "బడిపంతులుగా ఉద్యోగం చెయ్యడం కన్నా బండపల్లె చెరువులో బర్రెల్ని మేపుకుంటూ బ్రతకడం నయం" అని మనసులో అనుకున్నాడు గుర్నాధం.

పైన వున్న పెంకులన్నీ అమాంతం ఎగిరి పోయేలా ఓ పిల్లాడు ఏడుస్తున్నాడు. పచ్చి మామిడికాయను కొరికినట్టు ఓ గడుగ్గాయి మరో పిల్లాడి చేతిని గట్టిగా కొరికేస్తున్నాడు. మరో ఆకతాయి వేరుశెనక్కాయల పొట్టును దోసిలిలో తలంబ్రాల్లా పట్టుకుని పక్కన కూర్చున్న అమ్మాయి తలపై పోస్తున్నాడు.

పలకను శుభ్రం చెయ్యడానికి యితర మార్గమేదీ లేనట్టు.... ఓ పిల్లాడు తన పలకపై ఎంగిలిని ఉమ్మికుని శుభ్రం చేస్తున్నాడు. ఆకాశ గంగలా ముక్కులోంచి అమాంతంగా దూకేస్తున్న చీమిడిని ఆపుకోలేక ఓ అమ్మాయి.... తన పక్కనున్న మరో అమ్మాయి గౌనుకు తుడిచేస్తోంది.

ఇంతలో "సార్" అంటూ ఓ అబ్బాయి పైకి లేచి నిలబడ్డాడు. పెనుగాలికి అస్తవ్యస్తంగా పడిపోయిన చెరకు తోటలా.... చిందర వందరగా వుంది వాడి జుత్తు. మంగలిషాపు లోపల మాసిపోయి చిరుగులు పడిన ముసలి హీరో క్యాలెండర్లా వుంది వాడి చొక్కా. ఆ భావి భారత పౌరుడి పేరు బాలయ్య.

"సార్!"– అన్నాడు మళ్ళీ బాలయ్య.

"దరిద్రుడా! ఏమొచ్చిందిరా నీకు?"– వడ్డీ కట్టని పేద ఋణగ్రస్తుడి వేపు అసహ్యంగా చూసే ఋణదాతలా ముఖం చిట్లిస్తూ బాలయ్య వేపు చూశాడు పంతులు.

"వొంటేలు కొచ్చింది సార్!"– కుడిచేతిని ముందుకు చాపి, చూపుడు వేలిని కొద్దిగా పైకి వంచి.... సంకేతంలా పంతులుకు చూపించాడు బాలయ్య.

"ఛీ.... శనిగ్రహమా! యిప్పుడే దిగబడిందా? తొందరగా చావు"– అంటూ బాలయ్యను కసిరాడు పంతులు.

పంతుల అనుమతి మీద బాలయ్య ఆ బళ్ళోంచి గడప దాటుకున్న మరుక్షణమే "సార్" అంటూ మరొకడు పైకి లేచి నిలబడి పంతుల్ని పిలిచాడు.

"నీకే మొచ్చిందిరా గాడిదా? రొంటిగ్గానీ వచ్చిందా?"– విసుగ్గా చూశాడు పంతులు.

"కాదు సార్! యీ మల్లిగాడు నా పలకని పగల కొట్టేసినాడు సార్"– చెప్పాడు వాడు.

"సార్! వీడు నా చేతిని నెత్తురొచ్చేటట్టు కొరికేసినాడు సార్"– మరొకడి పిర్యాదు.

"సార్! యీ గోపీగాడు నా తల మీద సెనక్కాయల పొట్టు పోస్తా వుండాడు సార్" – ఓ అమ్మాయి రిపోర్టు.

"సార్! యీ సుమతి నా గౌనుకు సీమిడి పూస్తా వుంది సార్"– మరో అమ్మాయి పిర్యాదు.

మరో మూల యిద్దరు గడుగ్గాయిలు చాలా తీవ్రంగా ముష్టి యుద్ధంలో మునిగిపోయి వున్నారు.


బెంచీలను పగుల గొట్టి, మైకుల్ని విరగ కొట్టి, అసెంబ్లీ హాల్‌ను అలనాటి కురుక్షేత్రంగా మార్చి, నా నా అల్లరి చేస్తున్న ఎమ్మెల్యేల వేపు నిస్సహాయంగా చూసే స్పీకర్‌లా.... ఆ పిల్లల వేపు చూస్తూ తల పట్టుకున్నాడు గుర్నాధం. బుద్ధి గడ్డి తిని యిలాంటి ఉద్యోగంలో చేరాను అని కూడా అనుకున్నాడు.

"ఒరేయ్ గాడిదల్లారా! నోర్మూసుకుని గొమ్మున వుంటారా? లేక కాళ్ళూ చేతులూ విరగ్గొట్ట మంటారా? శని గ్రహాల్లారా! కూలబడండి. నిన్న నేను చెప్పిన పాఠాల్ని అందరూ చదివి సావండి. మళ్ళీ ఒప్పించమని అందర్ని అడుగుతాను"– అంటూ తన ముఖానికి పట్టిన చెమటను కండువాతో తుడుచు కున్నాడు గుర్నాధం.

కుర్చీలో కూర్చుని కిటికీ లోంచి వీధివేపు చూస్తున్న గుర్నాధంకు.... స్కూలు వేపు వస్తున్న ఓ వ్యక్తి కన్పించాడు. "అప్పు తీర్చమంటూ హరిశ్చంద్రుడి వెంట నక్షత్రకుడిలాగా ఈ వూళ్ళో నా పాలిట వీడొకడు తయారయ్యాడు బీడీల కోసం" అంటూ ఆ వ్యక్తిని చూడగానే నోట్లోనే గొణుక్కున్నాడు గుర్నాధం.

"యేఁవిటి పంతులూ! డిపాజిట్టు కూడా దక్కని మాజీ మంత్రి మాదిరిగా మూతి ముడ్చుకో నుండావు?"– ఆ బళ్ళోకి ప్రవేశించిన ఆ వ్యక్తి పంతుల్ని పలకరించి.... అక్కడే వున్న టేబుల్‌పై ఎక్కి కూర్చున్నాడు. అతడు బీడీ కోసం తన చెంతకు వచ్చాడని గుర్నాధం ముందే గ్రహించాడు.

ఆ బళ్ళోకి వచ్చిన వ్యక్తికి సుమారుగా ముప్పయి సంవత్సరా లుంటాయి. కేవలం ఆ ఒక్క గ్రామంలోనే కాదు ఆ చుట్టు పక్కల గ్రామాలలో కూడా అతని పేరు తెలియని వారంటూ లేరని చెప్పడం ఎంత మాత్రం అతిశయోక్తి అన్పించుకోదు.



నమస్కరిస్తాను

— డా. సి. నారాయణరెడ్డి

నమస్కరిస్తాను
నమ్మిన నిజానికి కట్టుపడ్డ ఇజానికి
దొడ్డిదారి సంభావనలతో
దొరతనం ప్రభ వెలుగుతూంటే
కళ్లల్లోకి సూటిగా చూసి
కాండ్రించి ఉమ్మేసిన నిజాయితీకి

సర్పయాగం

అతనికి అంత పాపులారిటీ రావడానికి కారణం.... అతడు పెద్ద ప్రజానాయకుడు కావడం కాదు. ఉద్యమాల్లో ఉత్సాహంగా పాల్గొని జైలు కెళ్ళి రావడం అంతకన్నా కాదు. అతడిని ఒక్కసారి పలకరిస్తే చాలు.... యిక ఆ వాళ్ళకి ప్రాంతీయ వార్తల్ని కానీ, సెంట్రల్ న్యూస్ కానీ రేడియోలో వినాల్సిన పనే వుండదు.

దేశంలో అత్యధికంగా అమ్ముడు పోతున్న దినపత్రిక కన్నా.... ఆసక్తికరమైన వార్తలు అతడు బోలెడన్ని చెబుతాడు. రాజకీయ ప్రచార సాధనాలలోని కొన్నింటి తత్వాన్నతడు జీర్ణింప చేసుకున్నాడు. అందుకే అతడు చెప్పే బోలెడు సంగతుల్లో సత్యమనేది ఆవగింజంత కూడా వుండదు.

అతడి పేరు వీర్రాజు. జీవిత పర్యంతరం కఠోరమైన బ్రహ్మచర్యాన్ని పాటిస్తానని గాంగేయుడిలా భీకరమైన ప్రతిజ్ఞ లాంటిదేది వీర్రాజు చెయ్యలేదు. అయినా అతనికి యింకా పెళ్ళి కాలేదు. కాకపోయినా అతడు చాలా రసికుడు. అష్టభార్యలకి యిష్టుడైన కృష్ణుడితో శృంగారంలో వీర్రాజు తూగ గలడు.

వీర్రాజుకున్న హాబీలలో రెండవది అప్పులు అడగడం. మొదటిది అప్పుల్ని బొత్తిగా తీర్చక పోవడం. ముందూ వెనకా ఆలోచించకుండా రాజకీయ నాయకుల్లా అనర్గళంగా పచ్చి అబద్ధాల్ని చెప్పెయ్యడం అతడి స్వభావం. అది తెల్సినవాడు వీర్రాజు నోట్లోంచి వచ్చే మాటలతో పాటు తెలుగు భాషనూ శంకిస్తాడు.

అప్పులడిగే విషయంలో మాత్రం.... అతడికి తన, పర, బీద, గొప్ప అనే భేదాల్లేవు. వీర్రాజు సోషలిజాన్ని ఈ విషయంలో మాత్రం గొప్పగా గౌరవిస్తాడు. ఆ వూళ్ళో ఏ యింట్లో శుభకార్యం జరిగినా.... వీర్రాజును ప్రత్యేకంగా ఎవరూ ఆహ్వానించరు. కారణం.... పిలవక పోయినా అతడే వస్తాడని అందరికీ తెలుసు.

ఏ యింట్లో కలహాలు ఏర్పడినా.... వాటిని పరిష్కరించడాని కెళ్ళే పెద్ద మనుషుల జాబితాలో స్వయంగా అతడే దూరిపోతాడు. వీర్రాజు బీడీలు విపరీతంగా కాలుస్తాడు. కానీ ఒక్కటీ కొనడు. కన్పించిన వాడినల్లా అతడు బీడీ అడుగుతాడు. యిస్తే సంతోషిస్తాడు. యివ్వకుంటే బాధపడడు.

వీర్రాజు ఎదురుపడితే చాలు.... కొంత మంది తమ జేబుల్లోని బీడీ కట్టల్ని తక్కున దాచేస్తారు. ఎవరింటికి వెళ్ళినా వీర్రాజును విసుక్కోకుండా అతడి కంత భోజనం పెట్టేస్తారు. అయితే వీర్రాజు ఎక్కువగా పాలకొండ నాగరాజు గారి యింటి వద్దే తింటూ కాలం గడిపేస్తుంటాడు.

"ఏమిటి వీర్రాజూ విశేషాలు? ఈ మధ్య వారం రోజుల నుండి తమ దర్శనం బొత్తిగా లేదు"- వారం రోజుల నుండి అదే పనిగా అతడి దర్శనం కొసం నిజంగానే ఎదురు చూసిన వాడిలా అడిగాడు గుర్నాధం.

"ఫయినాన్సు మినిస్టర్తో కొంచెం పనుండి వారం రోజుల ముందు అయిద్రాబాద్కు పొయ్యొంటి"- తను వూళ్ళో లేకపోవడానికి అదే అసలైన కారణంలా చెప్పాడు వీర్రాజు.

నా అనే వాళ్ళెవరూ అతగాడికి లేరు. అతనికో పనీ పాటా లేదు. అందుకే యిష్టం వచ్చినట్టుగా అతడు పిచ్చివాడిలా పలు చోట్లకు తిరుగు తుంటాడు. ఆ ప్రాంతం ఎమ్మెల్యేతో వీర్రాజుకు పరిచయ ముంది. అందుకే పని లేకపోయినప్పటికీ వీర్రాజు ఆ ఎమ్మెల్యేతో అప్పుడప్పుడూ రాజధాని వెళుతుంటాడు.

రాజధానికి వెళ్ళక పోయినా తను అక్కడికే వెళ్ళినట్టు.... మంత్రులతో తనకు మంచి సాన్నిహిత్య మున్నట్టు.... పచ్చి అబద్ధాలు చెప్పి అందర్నీ నమ్మిచేస్తుంటాడు వీర్రాజు. అది నమ్మిన వాళ్ళంతా అతడిని గౌరవిస్తుంటారు.

"అయితే హైదరాబాద్ సంగతు లేమిటి?"- అడిగాడు గుర్నాధం ఏం మాట్లాడాలో తోచక.

"యేఁవుంది మాఁవూలే. మత కొట్లాటలూ, కత్తులూ, బాకులూ, పొడ్సుకోవడం, సావడం, కర్ఫ్యూలూ యింతే మరి. సీ.... సీ.... మనుసుల్లో అరాసికం మూర్కత్వాలు మునగసెట్టు మాదిరిగా పెరిగిపోతా వుండాదయ్యా. అసలు మన దేశంలో సోడా సీసాలు యెందుకు పని కొస్తున్నాయో తెల్సా?"- అడిగాడు వీర్రాజు.

"తెలియదు!"

"ఆ మాత్రం తెలవదా? మత కొట్లాటల్లో మనుసులు మీదికి యిసరడానికి పని కొస్తా వుండాయి. యెందుకో యీ మాదిరిగా మనుసులు తలకు మించిన పాట్లు పడేది. అసలు వొచ్చే కాలం కన్నా పోయిన కాలఁవే వున్నె కాలఁవని పిస్తా వుంది"- అంటూ సామాజిక పరిస్థితి పట్ల అసంతృప్తి ప్రకటించాడు వీర్రాజు.

"వీర్రాజూ! అసలీ మత కలహాలు యిలా ఎందుకు జరుగు తున్నట్టు?"- ప్రశ్నించాడు గుర్నాధం.

"యేఁవుంది. ఆగబోగాలన్నీ అంకాలమ్మవి, పొలి కేకలు పోలేరమ్మవి అన్నట్టుగా రంపు (కలహం) రాజేసేది రాజకీయ నాయకులు. పొడ్సుకొని సచ్చేది అమాయక జనాలు"

"నిజంగానా?"

"కాక.... కుశాలకు (సరదాకు) సెప్తా వుండానని అనుకుంటా వుండావా యట్ట? మత కొట్లాటల యెనక పెద్దోళ్ళ సేతు లుంటాయి. యిదే సంగతి యీ మధ్య పేపర్లో ఫస్టు పేజీలో యడ్ లైన్సులో పడింది. మీ రెవురూ పేపర్ సూసుండర్లే"- తనొక్కడే పేపర్ చదివే వాడిలా అన్నాడు వీర్రాజు.

"అంతే నంటావా?"

"అంతగాక యింగేఁవుంది? రాజకియఁవంటే యీ రోజుల్లో అంతేనయ్యా. ముండ సోకులు సేసుకోకుంటే మిండగాళ్ళు గడప తొక్కరు. మోసం సెయ్యకుంటే రాజకియఁవే లేదు. సీ.... సీ.... యింగ యీ దేశం బాగుపడే కొచ్చినే లేదయ్యా"- ఆస్ట్రాలజీని మొత్తం ఆకళింపు చేసుకున్న వాడిలా అన్నాడు వీర్రాజు.

"బీడీ అడిగే దానికొచ్చి.... రాజకీయంలో పడి నేనా సంగతే మర్సిపోతి. వొక బీడీ ఇవ్వు"- అంటూ తన చేతిని గుర్నాధం వేపు చాపాడు వీర్రాజు.

ఇవ్వక చస్తానా? ఆయుమ తీరిపోతే ప్రాణం తీసుకు పోవడం ఆ యముడైనా మరచి పోతాడేమోగానీ మనిషి అగుపిస్తే బీడీ అడగడం నువ్వు మాత్రం మరిచిపోవు గదా. నేను కొనుక్కొనేబీడిలలో సగం నువ్వే తగలేస్తున్నావు"- అని బయటకు అనకుండా మనసులోనే అనుకున్నాడు గుర్నాధం.

ఇంతలో ....

"సార్! సార్!" అంటూ భయంకరంగా భూమి దద్దరిల్లేలా అరుస్తూ బళ్ళోకి ప్రవేశించాడు బాలయ్య. వాడు ఉన్నట్టుండి అలా గట్టిగా అరవడంతో తన పక్కన ఏదో బాంబు పడినట్టుగా జడుసుకున్నాడు గుర్నాధం.

"యేందిరా బొడుగోలు (తిరుగుబోతు) నాయాలా? గొంతు తెగ్గోసిన మేక మాదిరిగా అరస్తా వుండావు. యేఁవొచ్చింది నీకు రోగం"- విసుగ్గా అన్నాడు వీర్రాజు.

"పాము సార్! పాము.... రెండు బారల పొడుగుంది. పెద్ద పాము"- రొప్పుతూ జారిపోతున్న తన నిక్కరును లాక్కుంటూ వంతులుతో చెప్పాడు బాలయ్య.

"ఆఁ.... పామా?.. ఎక్కడ? ఏది?"- అంటూ హడావుడిగా కుర్చీలోంచి పైకి



MAA(S) KPL 1A TEL 86

సర్పయాగం

తేచాడు గుర్నాధం.

"యిస్కూలు బయట సార్! సింతసెట్టు కాడ బొక్కలో"– అంటూ మళ్ళీ స్కూల్లోంచి గబగబా వెలుపలికి చాలా వేగంగా పరుగు తీశాడు బాలయ్య

గుర్నాధం, వీర్రాజు కూడా బాలయ్య వెంట బయటకు నడిచారు. ఆ స్కూల్ ముందు భాగంలో ఓ చింత చెట్టు వుంది ఆ చెట్టు క్రింద చిన్న ముళ్ళ పొద వుంది అక్కడే భూమిలో ఓ బొరియ కూడా వుంది. ఆ బొరియలో పాము దాక్కుని వుంది

దాని తోక చివరి భాగం . వెలుపలికి స్పష్టంగా అందరికీ కన్పిస్తోంది ఆ తోకను బాలయ్య అందరికీ చూపెట్టి చెబుతున్నాడు పాము సంగతి తెలియగానే. ఆ బడిలో వున్న పిల్లలందరూ బిలబిల మంటూ వెలుపలికి వచ్చి. .. ఆ చింత చెట్టు వద్ద గుంపుగా చేరి పాము తోకను చూడసాగారు

రాములు గుడి వరండాలో కూర్చుని, అంతవరకు లోకాభిరామాయణం మాట్లాడు కుంటున్న పెద్దలు కూడా ఈ కోలాహలం విని.... ఏం జరిగిందా అనుకుంటూ చింత చెట్టు వద్దకు గబగబా వచ్చి విషయం తెలుసు కున్నారు

"నాగు పాము మాదిరిగా వుంది!"

"కాదు జెర్రిపోతు మాదిరిగా వుంది "

"వొరేయ్! అది నాగుపామో, జెర్రిపోతో లేకపోతే పెంజిరో అది బొక్కలో వుంటే మనం యెట్ట సెప్పేది? బయటి కొస్తే.... యే పామైందీ సెప్పొచ్చు."

"యే పామైతే యేవిఁలే. యిదంతా యిస్కూల్ పిలకాయలు తిరగాడ్తే సోటు యిట్టాంటి సోట పాముగానీ వుంటే.... అది యెవుర్నో వొకర్ని కరవకుండా వుండదు. యెవురన్నా వొకరు ముందుకొచ్చి దాన్ని సంపెయ్యండి."

"అది లోపలుంటే యట్ట దాన్ని సంపడం? యిది మనవల్లా అయ్యే పని కాదు ఆ యానాది యంకట్రాఁవున్ని పిలిపించండి. వోడైతే పామును పానంతో నే పట్టు కుంటాడు!"

"అవున్రోయ్ యానాది యంకట్రాఁవుని కైతే యట్టాంటి పామైనా తలొంచి లొబడతాది యెవురన్నా వొక రెళ్ళి ఆ యంకట్రాఁవున్ని తొడుకొని రండి "

ఆ వూరికి దూరంగా మామిడి తోటలోని పాకలో నివసిస్తున్న యానాది వెంకట్రాముడికి ఆ పాము సంగతి చెప్పి. అతడిని వెంటనే తీసుకు రమ్మని బాలయ్యని పంపించాడు గుర్నాధం. గురువు ఆ మాట చెప్పగానే బాలయ్య సంధించిన బాణంలా మామిడితోట వేపు పరుగు తీశాడు.

సరిగ్గా అదే సమయంలో


తన యింటి వరండాలోని పట్టె మంచం పైన పడుకుని అర్ధనిమీలిత నేత్రాలతో ఏదో ఆలోచిస్తున్న ఆ ఆజానుబాహుడికి ఉన్నట్టుండి గట్టిగా కోలాహలం విన్పించింది. ఆ కోలాహలం విన్పించగానే... తపోభంగం కావింపబడిన మునీశ్వరుడిలా ఆయన మెల్లగా కళ్ళు తెరిచాడు.

వెంటనే ఆయన మంచం మీది నుండి దిగి.... వరండాలోని చెప్పుల్ని పాదాలకు తగిలించుకుని, గబగబా గేటు తెరుచుకుని వీధిలోకి వచ్చాడు "దేవరకొండ" అనేపేరు గల ఆ గ్రామం పాలిట ఆయన మకుటంలేని మహారాజు.

ఆయన గారిని అందరూ "రాజుగారు" అని పిలుస్తుంటారు. ఆయన అసలు పేరు మాత్రం పాలకొండ నాగరాజు. ఆయన పేరు చెప్పి పసి పిల్లల తల్లులు తమ పిల్లల్ని భయపెడుతుంటారు. వీధిలోకి వచ్చిన నాగరాజుకు స్కూలు వద్ద ఏదో పెద్ద గుంపు కన్పించడంతో గబగబా అటు నడవసాగాడు.

నాగరాజు గారి మెడలోని ఆ పులిగోరు బంగారు గొలుసు ఎండకు తళతళా మెరుస్తోంది. ఆ గొలుసు.... ఆయన గారి వర్తమాన వైభవానికి సంకేతం. ఆయన కుడిచేతి వేలికి ఓ ఉంగర ముంది ఆ ఉంగరం మీద నాగుపాము బొమ్మ వుంది. అది వెండి ఉంగరమే గాని బంగారుది కాదు

బంగారు ఉంగరం పెట్టుకునే స్థాయి రాజు గారికి లేకపోలేదు. ఆయన అనుకుంటే.... కాళ్ళకు బంగారు చెప్పులు కూడా తొడుక్కో గలడు. నాగరాజుకు "పాము గండం" ఉందని ఎవరో జ్యోతిష్కుడో సారి ఆయనకు చెప్పాడు. అందుకే



ఎస్.డి – వెంకటగిరి

నాకు 17 సంవత్సరములు. నేను నోటిపూతతో బాధపడుచున్నాను. ఇది వేడివలన వచ్చునో లేక బి.విటమిన్ లోపమో తెలియదు. బి. కాంప్లెక్స్ మాత్రలు వాడుతున్నాను. కాని తగ్గలేదు.

ప్రస్తుతం చాలా మందికి ఈ నోటిపూత రావటం జరుగుతున్నది. ఇంతకుముందు ఈ లక్షణం బి కాంప్లెక్స్ విటమిన్‌ల తెగలోని రిబోఫ్లేవిన్ అనే దాని లోపంవల్ల ఏర్పడుతుందనేవారు. ప్రస్తుతం అదొక్కటేగాక ఇతర కారణాలు చెప్పబడుతున్నాయి. ఆఫ్తస్‌స్టొమటైటిస్ అనే ఈ లక్షణానికి నిక్కచ్చిగా కారణం చెప్పటం కష్టం. రిబోఫ్లేవిన్ మాత్రలతో బాటు పైపూతగా ఒకశాతం సిల్వర్ నైట్రేట్ మందుని వాడి వెంటనే ఉప్పునీటితో పుక్కిలించి వెయ్యటంవల్ల త్వరగా తగ్గిపోతుంది. ఆహారంలో ఆకుకూరలు, పప్పు దినుసులు వాడకం అధికం చెయ్యాలి.

కె.ఎస్. – కైకలూరు

మా చెల్లికి 12 సం.లు. 2 సం.ల నుంచి తలనెప్పి అని బాధపడుతున్నది. చాలామందులు వాడాము. ప్రయోజనంలేదు. కళ్ళజోడు అవసరం లేదన్నారు. ఇది తలనొప్పేనా? మెదడుకి సంబంధించినదా? రోజుకి రెండుసార్లు వస్తున్నది. వచ్చినప్పుడు 10 నిముషాలు ఉంటుంది. అప్పుడు చాలా బాధపడినా తగ్గిన తర్వాత మామూలుగా అన్ని పనులూ చేస్తుంది.

నిపుణులైన న్యూరాలజిస్టుకి చూపించండి. వారు పరీక్ష చేసి ఏ రోగము ఉన్నది తీర్మానిస్తారు. మామూలుగా పది నిముషములు మాత్రమే ఉండే తలనెప్పులవల్ల ప్రమాదమేదీలేదు. శ్రమ, అలసట ముఖ్య కారణాలవుతాయి. వాతావరణ మార్పు, విశ్రాంతి మొదలయిన వాటివల్ల ఈ లక్షణం తగ్గే అవకాశం ఉంటుంది. మానసిక ఆందోళనవల్ల సైకోజెనిక్‌హెడేక్‌లు ఏర్పడటం జరుగుతుంది.

ఎ.ఎస్. – కడప

నాకు 5 సం.ల నుంచి పసుపు వర్ణంలో పసరు పడుతూ ఉండేది. నోట్లో వేళ్ళతో తీసేదాన్ని. అలా చెయ్యకుంటే తలనెప్పి, వళ్ళు వేడిగాను ఉండేది. ఇటీవల ఒక వైద్యుని సలహాపై మందులు వాడితే క్రితం రోజూ వచ్చేది ప్రస్తుతం రెండు, మూడు రోజుల కొకసారి తీయవలసి వస్తున్నది. పసరు పడకపోతే ఆరాటంగా ఉంటుంది అన్నం సహించదు

వైద్యులచేత పెప్టిక్ అల్సర్ ఉన్నదీ లేనిదీ పరీక్షింపచేసి తెలుసుకోవాలి. డుయోడినల్ అల్సర్ ఉన్నా, కొన్ని మానసిక రుగ్మతలు ఉన్నా ఇలా జరిగే అవకాశం ఉంటుంది. కడుపునెప్పి, వాంతులు మొదలయినవి లేనప్పుడు డుయోడినల్ అల్సర్ ఉండే అవకాశంలేదు.

సి.హెచ్ ఆర్ - గుంటుపల్లి

నా వయస్సు 20 సంవత్సరములు. నేను ఒక సంవత్సరము నుండి నరముల నెప్పితో బాధపడుచున్నాను. శరీరములోని నరములన్ని సూదులతో పొడిచినట్లు వుంటుంది. ఏ పని చెయ్యాలని ఉత్సాహము వుండదు.

ముందుగా డయాబెటిస్ రోగంలేదని తెలుసుకోవాలి. తర్వాత వైద్యులచేత పరీక్ష చేయించుకొని వారి సలహా ప్రకారం బి1– బి6– బి12 ఇంజక్షన్లను వాడి చూడండి. పెరిఫెరల్ న్యూరైటిస్ అనేది ఎన్నో కారణాలవల్ల వచ్చే అవకాశం ఉంటుంది. ప్రత్యక్షంగా రోగిని పరీక్షిస్తేగాని రోగ నిర్ధారణ జరుగదు. □

ఆ గండాన్ని తప్పించుకోడానికి మంత్రించిన వెండి ఉంగరం ధరించా డాయన.

నాగరాజు గారి ఇలవేల్పు నాగదేవత. అందుకే, నాగరాజు, నాగేంద్ర, నాగేశ్వర్రావు, నాగలక్ష్మి, నాగమణి, నాగరత్నం.... యిలా వాళ్ళ యింట్లోని వ్యక్తుల పేర్లన్నీ "నాగ" శబ్దంతో కలిసి వుంటాయి. నాగుపాము గండం ఉందని తెలిశాక నాగరాజుకు తమ యిలవేల్పు మీద భక్తి మరీ ఎక్కువైపోయింది.

పాలకొండ నాగరాజు రాజకీయ నాయకుడు కాదు. అయినా వాళ్ళ యింట్లోని గోడలకు గాంధీ, నెహ్రూల వంటి నాయకుల ఫోటోలు వేలాడు తుంటాయి. గాంధీగారంటే యిష్టమే నంటాడు నాగరాజు. అయితే "అహింసా పరమో ధర్మః" అనే సిద్ధాంతాన్ని మాత్రం ఆయన ఆకళింపు చేసుకోలేదు.

అందుకే.... అవసరమనుకుంటే.... ఆయన మనుషుల్ని సునాయాసంగా చంపించెయ్య గలడు. ఆయన కళ్ళుగానీ ఎర్రబడితే.... అవాళ్టికి ఎవడి కొంపో తగలబడి పోయినట్టే లెక్క. ఆయన పళ్ళు పటపట కొరికితే.... అవాళ ఎవడి కాళ్ళూ చేతులో పటపట విరిగి పోవడం ఖాయం.

నాగరాజుకు రాజకీయాలకు సంబంధించి తనదంటూ ఒక ప్రత్యేకమైన సిద్ధాంతం వుంది. పదవులకు పలుకుబడి అవసరం. అంతేగానీ పలుకుబడికి పదవులేమాత్రం అవసరం లేదనేది రాజుగారి సిద్ధాంతం. ఆయనకు పలుకుబడి వుంది. కనుకనే పదవుల్ని ఆయన లక్ష్య పెట్ట లేదు.

నాగరాజుకు పదవుల పిచ్చి లేదుగానీ.... "పెదవుల పిచ్చి" ఎక్కువ. మురళి పాట వింటే నాగుపాము పరవశించినట్టు.... ముద్దు గుమ్మల్ని చూస్తే నాగరాజు పరవశించి ఒళ్ళు మరిచి పోతాడు. అందుకే ఆయనను చూసిన కొందరాడ పిల్లలు.... గద్దను చూసిన కోడి పిల్లల్లా భయంతో పరుగు లిడతారు.

ఆ దేవరకొండ గ్రామంలో.... నాగరాజు యిష్టపడిన ప్రతి ఆడది ఆయనకు అందిన ద్రాక్షపండే. అందని ద్రాక్ష పండంటూ వుంటే.... అది పండిన తీగ. యిక తెగి పోవలసిందే. ఎంతటి నేరాన్నయినా.... పలుకుబడితో పలకమీది గీతను తుడిచినట్టు ఆయన సులభంగా తుడిచేసుకో గలడు.

నాగరాజు లోని "వాంఛాకోర" ఆడవాళ్ళ శీలాలను నిర్విఘ్నంగా కాటేస్తూ వుంటుంది. ఆ కోరను పీకెయ్యగల గుండె ధైర్యం ఆ గ్రామంలో ఒక్కరికీ లేదు. ఆ ప్రయత్నం చేసిన ఒకరిద్దరు యువకులు శ్మశాన గర్భంలోకి చేరిపోయారు.

ఆయనచేత చెరిచెయ్యబడ్డ ఆడవాళ్ళలో కొందరు శవాలైబావుల్లో తేలారు. "ఎటూ చెడిపోయాంలే" అని కొందరు ఆయనతో శాశ్వత అక్రమ సంబంధాలు పెట్టుకున్నారు. మరి కొందరు గుట్టు చప్పుడు కాకుండా పెళ్ళిళ్ళు చేసుకుని.... ఊరు విడిచి కాపురాలకు వెళ్ళిపోయారు.

"యేందిరా వీర్రాజూ సంగతి? అందరూ వుట్ట (గుంపు).సేరినారు"– చింత చెట్టు వద్దకు వచ్చిన నాగరాజు వీర్రాజు వేపు చూసి ప్రశ్నించాడు.

"యేఁవీ లేదండి! యేదో పాముంటేనూ.... పంతులూ! ఆ యిస్కూల్లో వుండే కుర్చీ తీసకరా. అయ్యగోరికి కావాల"– వీర్రాజు ఆ మాట చెప్పగానే గుర్నాథం వెంటనే బడిలో కెళ్ళి కుర్చీ తీసుకు వచ్చి నాగరాజు ముందుంచి.... తనకు ఆయన పట్ల గల భక్తిని ప్రకటించు కున్నాడు.

కుర్చీలో గంభీర -వదనంతో కూర్చుని.... బొరియలోని పాము వేపే చూడసాగాడు పాలకొండ నాగరాజు.

(ఇంకావుంది)

వ్యక్తిగతం



స్వెట్లానా అల్లిలుయేవా జోసెఫ్ స్టాలిన్ కుమార్తె. ఈమె 1967లో పాశ్చాత్య దేశాలకి మారిపోయి మొట్ట మొదటిసారి సంచలనం సృష్టించారు. అమెరికాలో పుట్టిన తమ కుమార్తె ఓల్గాతో సహా 1984లో తిరిగి హఠాత్తుగా స్వదేశం వెళ్ళిపోయి రెండవసారి మళ్ళీ వార్తలలో ప్రముఖంగా చోటు చేసుకున్నారు. పాశ్చాత్య దేశాలలో తాము కనీసం ఒక్క రోజుకూడా స్వేచ్ఛగా లేమని మాస్కోలో ఆమె తీవ్రమైన ఆరోపణ చేశారు. ప్రస్తుతం ఈమె సోవియట్ యూనియన్‌లోని తమ స్వంత రాష్ట్రం అయిన జార్జియా రాజధాని టిబిలిసిలో ఉంటున్నారు. 1967కి ముందు సోవియట్ యూనియన్‌లో పుట్టిన తమ ఇద్దరు పిల్లలతో ఆమెకిప్పుడు సరిపడటంలేదు. ఈమె మళ్ళీ ఇప్పుడు తమ మనసు మార్చుకుని తిరిగి పాశ్చాత్య దేశాలకి వెళ్ళిపోదామని అనుకుంటున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. ఇటీవల ఈమె మాస్కోలోని అమెరికా రాయబార కార్యాలయాన్ని సందర్శించారు. ఆమె అక్కడికి వెళ్ళిన అసలు కారణం ఏమిటో తెలియదుకాని అమెరికా వెళ్ళటానికి కొత్త అమెరికన్ పాస్‌పోర్ట్‌ని సంపాదించినట్లు తెలుస్తున్నది. ఇది జరిగిన కొద్ది రోజులకే ఓల్గా (15) బ్రిటన్‌లో ప్రవేశించేందుకు సోవియట్ అధికారులు వీసాని కోరినట్లుగా లండన్, మాస్కోలలోని బ్రిటిష్ అధికారులు ప్రకటించారు. ఇంగ్లాండులో 1982 నుంచి 1984 వరకూ తాను చదివిన క్వాకర్ బోర్డింగ్ స్కూలులో ఓల్గా తిరిగి చేరింది. ఓల్గాకి అమెరికన్ పాస్‌పోర్టు ఉన్నప్పటికి రష్యా ఆమెని సోవియట్ పౌరురాలిగానే గుర్తిస్తున్నది. సోవియట్ యూనియన్‌కి రాక ముందు ఓల్గా పాశ్చాత్య దేశాలలోనే గడిపింది. సోవియట్ యూనియన్‌కి మారిపోవాలని తన తల్లి హఠాన్నిర్ణయాన్ని ఆమె తీవ్రంగా వ్యతిరేకించింది కూడా. ఓల్గాకి రష్యన్ భాష మాట్లాడటం కూడారాదు. టిబిలిసిలోని స్కూలుకి ఆమె తన మెడలో ఒక పెద్ద క్రాస్ వేసుకుని వెళ్ళి టీచర్లకి కోపం తెప్పించేదట. ఆ విధంగా ఆ అమ్మాయి సోవియట్ ప్రభుత్వం నాస్తిక విధానాన్ని సవాలు చేస్తున్నదన్నమాట. స్వెట్లానా తమ కుమార్తె ఓల్గా వెంట పాశ్చాత్య ప్రపంచంలోకి తిరిగి అడుగు పెడతారా లేదా అన్నది ఇంకా రూఢిగా తెలియదు. కాని ఆమె మనసు మార్చుకున్నట్లు మాత్రం వార్తలనిబట్టి తెలుస్తూంది... □

వారఫలం

9-5-1986 శుక్రవారం నుండి 15-5-1986 గురువారం వరకు

★ **మేషం:** అనుకోకుండా వ్యాపారం విస్తరించే ప్రయత్నాలు జరుగుతాయి. ఇంట శుభం జరిగే అవకాశమున్నది. ఇరుగుపొరుగు తగాదాల జోలికి పోకండి. వారాంతంలో ఏదో గొడవ రాబోతున్నది. జాగ్రత్త! స్త్రీలకు: సాహితీరంగాన, ఉద్యోగాన మేలున్నది.

★ **వృషభం:** ఒకానొక వ్యవహారం సులభంగా నెరవేరుతుంది. వ్యాపార విస్తరణకై చేసే యత్నాలు సానుకూలం కాగలవు. విద్యా విషయంగా పెంపు చేకూరుతుంది. సంఘ సేవయందు మీరు నిమగ్నులు కాగలరు. అనవసరంగా ప్రయాణాలు చేయటం తగదు, గ్రహించండి. స్త్రీలకు: నాట్య నాటక, రచన, సంగీత రంగాలలో పేరు ప్రతిష్ఠలు గలవారికి సదవకాశాలు లభ్యమవుతాయి.

★ **మిథునం:** అనుకోకుండా ద్రవ్యాదాయం. కళాసాహితీ రంగాన పెంపు, నూతన మిత్ర పరిచయం, సుఖశాంతులకు అవకాశం గల వారం. చిరకాల మిత్రులు దాపునకు రానున్నారు. శుభ ప్రస్తావనలతో కాలం గడిచిపోతుంది. కొందరు యిల్లు మారుతారేమో, గమనించండి. స్త్రీలకు: నూతనోద్యోగ యత్నాలు సఫలం కాగలవు. రాజకీయంగా మేలే.

★ **కర్కాటకం:** అలా యిలా తిరుగుతూ కొందరు మతిమరుపు వలన వస్తువులో, ముఖ్య కాగితాలో పోగొట్టుకొగలరు. వ్యవహారరీత్యా, వ్యాపార సంబంధంగా యిది ఉత్తమ ఫలదాయక వారమని గ్రహించాలి. నూతన వస్తువులు కొనుగోలు చేయుటకు అవకాశమున్నది. స్త్రీలకు: సుఖశాంతులు, అప్రయత్నాదాయమున్నది.

★ **సింహం:** ఏ వ్యవహారం ఎలాగున్నా, ఎవరి వలన జరగవలసిన పనులు ఎల్లాగున్నా, మీకు మాత్రం ఎలాంటి యిబ్బందులు లేక, ఉద్యోగమందు చిక్కులు లేక వారమంతా గడిచిపోతుంది. కొందరు మాత్రం హటాత్తుగా ప్రయాణించనున్నారు. స్త్రీలకు: నూతన మిత్రుల చేరిక, స్వల్పాదాయం.

★ **కన్య:** అన్ని రంగాలలో అనుకూలత చేకూరుతుంది. విధి విరామం ఎరుగని పనులుంటాయి. కొన్ని వ్యవహారాలు మీకు అనుకూలంగా నెరవేరగలవు. ఇంట శుభ కార్యాచరణమును గూర్చిన చర్చలుంటాయి. కుటుంబ మందు కలతలు రాకుండా చూచుకొండి. స్త్రీలకు: ఆరోగ్య భాగ్యం, అప్రయత్న భాగ్యం సంభవమయ్యే వారం, గ్రహించాలి.

★ **తుల:** ఎదుటివారి మనోభావాన్ని అనుసరించి మెలగాలి. అప్పులివ్వటం మానుకోవాలి. వ్యాపార సంబంధంగా వస్తు సేకరణకు అవకాశమున్నది. స్థితి యందు అంతో యింతో పెంపు గల వారం. ఏమయినా శనిభగవానుని అనుగ్రహానికి యింకా వేచి యుండాలి. స్త్రీలకు: ఉద్యోగరీత్యా పెంపు, ధనలబ్ధి.

★ **వృశ్చికం:** అనుకొనేదొకటి, అయ్యేదొకటి, ఏనాడో తీర్చివేయాల్సిన బాకీ యింకా వెంటబడటం గమనించగలరు. ఉద్యోగస్థులతో పరిచయం ఏర్పడటం విశేషం. దూర ప్రాంతాల నుండి హటాత్తుగా బంధు మిత్రులు యింటికి రాగలరు. స్త్రీలకు: రచనా విధానాన, కళారంగాన ప్రసిద్ధి ఏర్పడనున్నది.

★ **ధనుస్సు:** అనుకోకుండా వారాంతాన ఖర్చులు తగులుతాయి. 'ఎంత వున్నా సరిపోలేదేమి' అనిపిస్తుంది. కుటుంబ కలహాలకు దారితీయగల సంఘటనలుంటాయి. జాగ్రత్త. ప్రసిద్ధులతో స్నేహం ఏర్పడుతుంది. వృత్తిరీత్యా మేలైన వారం. గ్రహించి, శ్రమించి మేలు పొందండి. స్త్రీలకు: సుఖ సంతోషాలు, వృత్తియందు పెంపు, శుభకార్యాచరణమునకు అవకాశం.

★ **మకరం:** మీరు చేసే వ్యాపారంలో సుగుణం కనిపిస్తుంది. రాజకీయంగా ఎలాంటి ప్రయత్నాలు చేసినా మీకు అనుకూలమే. లాభప్రదాయకమే. దూరభారాన్నుండి మిత్రులో, బంధువులో యింటికి రానున్నారు. గ్రహించండి. స్త్రీలకు: ధనాదాయం, అపూర్వ వస్తు సంగ్రహణమునకు అవకాశమున్నది.

★ **కుంభం:** చేసే వ్యాపారంలో తికమక ఏర్పడటం నిశ్చయం. ఇదివరకు తీసికొన్న పైకాన్ని చెల్లించమని వత్తిడి ఏర్పడుతుంది. చాలమందికి ప్రయాణం చేయవలసిన అగత్యమున్నది. స్త్రీలకు: వస్తు వాహనాలు కొనుగోలు చేయగల సదవకాశాలున్నాయి.

★ **మీనం:** గ్రహించండి. మాటకు విలువ పెరుగుతుంది. ఇంట శుభం జరిగే యత్నమున్నది. స్తోత్ర పాఠకులను యింటికి రానీయకండి. అనుకోకుండా దాయాది వర్గంతో, చుట్టుపక్కల వారితో తగాదాలు ఏర్పడవచ్చు. జాగ్రత్తగా సంచరించాలి. స్త్రీలకు: అధికారులతో తగాదాలు రావచ్చు, గమనించండి.

విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

భారతి

సాహిత్యాభిమానులకు చక్కటి అవకాశం!

చందాదారుగా చేరండి!

ఆదా చేయండి రు 11 దాకా!

ఏజంటు ద్వారా భారతి సంవత్సరం చందా రు. 48.

పోస్టు ద్వారా అయితే భారతి సంవత్సరం చందా రు. 51.

కాని మీరు రు 40 ముందుగా ఒకేసారి చెల్లిస్తే మీకు ఒక సంవత్సరం పాటు భారతి అందుతుంది!

★ అంటే రు. 11 దాకా ఆదా చేసుకో వచ్చునన్న మాట!

రు. 40 చందా మొత్తాన్ని "ఆంధ్రపత్రిక" (గాంధీనగర్, విజయవాడ)కి మని ఆర్డరు ద్వారాగాని, డిమాండు డ్రాఫ్టు ద్వారాగాని పంప ప్రార్థన. ఏజెంటుకి గాని ఇతరులకి గాని చెల్లించ వద్దని మనవి.

ఈ క్రింది కూపనుని నింపి డిమాండు డ్రాఫ్టుతో గాని, మనీ ఆర్డరుతో గాని జతపరచి పంపాలని మనవి.

★ మీరు ఉన్నచోట ఏజెంటు ఉంటే ఏజెంటు ద్వారా భారతి సరఫరా చెయ్యబడుతుంది.

★ ఏజంటు లేకపోతే భారతి మీకు పోస్టులో అందుతుంది!

★ చందా మొత్తాన్ని ఇతరులకి ఇవ్వరాదు! నేరుగా ఆంధ్రపత్రికకే చెల్లించాలి!



నేను "భారతి" మాస పత్రికకు చందాదారునిగా చేరదలుచు కున్నాను. చందా సైకము రు. 40 డి. డి./ ఎం. ఒ. ద్వారా పంపుతున్నాను.

పేరు : ______________________

చిరునామా : ______________________

____

చందాదారుని సంతకం

అసుర సంతతి

కప్పగంతుల మల్లికార్జునరావు

'అంకుల్'

చేతన అడగబోయే విషయం నాకు సగం అర్థం అయింది. రాస్తున్న కాగితాలను మడచి అవతల పెట్టి ఆమెను కూర్చోమని సౌంజ్ఞ చేసేను.

'నేను చంద్రశేఖర్ అనే వ్యక్తిని ప్రేమించాను. అతను కూడా నన్ను ప్రేమించాడు. చందూ వివరాలు, ఫోటో యివిగో...'

చేతన ఎవరినో ప్రేమించిందని నాకు చూచాయగా తెల్సు. అయితే చేతన వ్యక్తిత్వంపై నాకు సంపూర్ణ విశ్వాసం వుంది. అంచేత పట్టించుకోలేదు.

ఆత్మ విశ్వాసం, దృఢ సంకల్పం, దీక్ష, పట్టుదల, చొరవ, నిగ్రహశక్తి యిలాంటి కొన్ని లక్షణాలతో పాటుగా భారతీయ మౌలిక విలువల పట్ల విశ్వాసం వున్న వ్యక్తి ఆమె.

చందూ ఫొటో ను చూచాను. అందగాడే. కానీ నేను శరీర సౌందర్యానికన్నా మనో సౌందర్యానికి విలువనిచ్చే వ్యక్తిని.

అతడిని గురించి వివరాలు చదివేను పులిక్కిపడింది నా మనసు.

'ఏవేవో అనుమానాలు... సందేహాలు... ప్రశ్నలు?'

'నన్ను గురించిన వివరాలు కూడా చందూకు యివ్వాలి కదా అంకుల్? నేనెవరినో, నా తలిదండ్రులెవరో...'

'చెప్తానమ్మా. ఆ వివరాలు ఎప్పుడో నీకు చెప్పవల్సిన అవసరం వస్తుందని నాకు తెల్సు. కానీ ఆ వివరాలు చెప్పే ముందుగా నేనో కథ చెప్తాను. వింటావు కదా? అలా ఆ తలుపులు వేసి ఆ కుర్చీని నా దగ్గరిగా లాక్కొని కూర్చో.'

చైతన్య నేను చెప్పినట్లు చేసింది.

నేను కథను చెప్పటం ఆరంభించాను.

*　　　*　　　*

నేను నెలల బిడ్డగా వుండగానే నా కుడికాలు చచ్చుబడిపోయింది. అప్పటికింకా ఆ వ్యాధికి 'పోలియో' అన్న నామకరణం చేసేరో లేదో నాకు తెలియదు. కానీ చికిత్స పెద్దగా జరగలేదు.

నా కుంటితనాన్ని చూచి జాలిపడేవాళ్లను చూస్తే నాకు కోపం వచ్చేది. కుంటితనాన్ని జయించాలన్న పట్టుదల పెరిగేది.

పది సంవత్సరాల వయసులో నేను ప్రప్రథమంగా మా పెద్ద నాన్నతో కల్సి రైలు ప్రయాణం చేసేను. నేను ప్రయాణం చేసిన రైలును 'దయ్యాల బండి' అనేవారు. రాత్రి పూట అన్ని వూళ్లలో ఆగుతూ ప్రయాణం చేసే ఆ పాసెంజర్‌లో ప్రయాణం మొదట్లో సర్దాగా వున్నా, కాస్సేపయ్యాక నేను నిద్రపోయాను.

నాకు మెలుకువ వచ్చి చూసేసరికి మా రైలు పెట్టెలో జనం ఎవ్వరూ లేరు. నాకు భయం వేసింది. మా పెద నాన్న కోసం చూచాను. ఆయన కూడా కన్పించలేదు.

నేను మెల్లగా లేచి రైలు పెట్టెలో నుంచి బయిటకి చూచాను.

అంతా చీకటి.

ఆ చీకట్లోనే జనం వొక చోట గుమిగూడి వున్నారు.

ఏం జరిగింది? రైలుకేం ప్రమాదం కాలేదు కదా?

జనం అంతా రైలు యింజన్ వద్దనే వున్నట్లు నేను అప్పుడు గుర్తించాను.

నాకు వుత్కంఠ పెరింది. భయాన్ని మర్చిపోయాను.

రైలు దిగేను. గుంపు వైపు నడుస్తుండగా రైలు కూత వేసింది.

జనం చెల్లా చెదురుగా పరుగులెత్తి రైలుపెట్టెలు ఎక్కసాగేరు.

ఆ కంగారులో ఎవరో నన్ను అవతలకి తోసేరు. ప్రక్కనే వున్న వో తుప్ప మీద పడ్డాను నేను. ఆ తోసినవాడి మీద నాకు కోపం వచ్చింది.

రైలు మరోసారి కూత వేసి మెల్లగా కదిలింది. నాకు భయంతో, కోపంతో నోట మాట రాలేదు. పెద్దగా అరవాలని ప్రయత్నించాను. తుప్పలో నుంచి లేవాలని ప్రయత్నించాను. కానీ రెండూ సాధ్యం కాలేదు.

నా కళ్ల ఎదుటే రైలు మెల్లగా కదలిపోయింది.

రైలు నన్ను దాటి పోయాక నాకు లేచే శక్తి వచ్చింది.

లేచాను. అరుస్తూ కుంటి కాలు యీడ్చుకుంటూ రైలు వెనుక పరుగెత్తసాగేను.

అయితే చిత్రం! నేను పరుగెత్తే కొద్ది, నాకు, రైలుకు దూరం పెరిగిపోయింది. క్రమంగా రైలు నాకు చాలా దూరమయింది.

ఏడుపు... కోపం... వుక్రోశం... అసహాయత...

కాళ్ల క్రింద వున్న కంకర రాయిని చేతిలోకి తీసుకొని రైలుకు గురి పెట్టి విసరబోయాను.

నవ్వు వినిపించి వులిక్కిపడ్డాను.

'ఏం నాయనా? రైలు మీద కోపం వచ్చిందా? రైలు నిన్ను వదిలేసి వెళ్లిందనేనా ఆ కోపం? అర్ధ రాత్రి- చిన్న పిల్లవాడివి- పైగా కాలు కూడా అవుడు- నువ్వు రైలు దిగటం బాగుందీ? మీ వాళ్లెవరో, నువ్వు వున్నావో లేదో పట్టించుకోకపోవటం బాగుంది? రైలు తన దోవన తాను పోయినందుకు రాయి విసురుతావూ? భలే భలే...'

నేను అప్పుడు గమనించాను. రైలు కదలిపోయినా అక్కడ యింకా రైల్వే అధికారులు కొందరు వున్నారు. వారిదగ్గర మిణుకు మిణుకుమంటున్న దీపాలు వున్నాయి.

ఆ దీపాల కాంతిలో నేను ఎర్రటి రక్తపు మరకల్ని, అచేతనంగా పడి వున్న వో శరీరాన్ని చూచాను. శరీరం కాదది మాంసపు ముద్ద.

'నాయనా ప్రయాణం చేయటానికి జనానికి రైలు కావాలి. చావటానికి కూడా రైలే శరణ్యం అవుతోంది. యిక నీలాంటి వాళ్ళు రాళ్లు విసరటానికి రైలే చులకనగా దొరికింది. మధ్యలో వుద్యోగం చేయలేక మేం చస్తున్నాం. అదుగో రైలు ఆగింది. మీవాళ్లు నువ్వు లేవని తెల్సుకొని గొల్సు లాగి వుంటారు పద వెళ్దాం'

దోవలో ఆయనను గురించి తెల్సింది. పేరు హనుమంతరావు. పక్క స్టేషన్‌లో ఎ.యస్.యమ్. వుద్యోగం.

'రైలు ఆ ప్రమాదం వల్లే ఆగిపోయిందా? అసలా ప్రమాదం ఎలా జరిగింది? ఎందుకు జరిగింది? చచ్చిపోయిన వ్యక్తి ఎవరు?' త్రోవలో నా అనుమానాలని ప్రశ్నల రూపంలో వొక్కొక్కటిగా సంధించాను.

'అబ్బాయ్. నీకు చూస్తే నిండా పదేళ్ళు లేవు. చీకటి రాత్రి, రక్తం... శవం... భీభత్సాన్ని చూచావు. యింకా ఆ ఘోరాన్ని గురించిన వివరాలు కూడా తెల్సుకోవాలని వుందా? యిప్పుడు బాగానే వుంటుంది. తర్వాత జడుసుకొని బాధలు పడ్తావ్. ప్రమాదం సంగతి మర్చిపో. దాన్ని గురించి ఆలోచించక రామ నామాన్ని జపించుకో. లేకపోతే ఆంజనేయస్వామి మంత్రాన్ని అనుకో'.

మా పెదనాన్నకి నన్ను అప్పచెప్పి స్టేషన్ మాస్టర్ ఆయన దోవన ఆయన వెళ్లాడు. కానీ నేను ఆ సంఘటనను మర్చిపోలేదు. హనుమంతరావుగారిని కూడా మర్చిపోలేదు. ఆయన మాటలు నాకు ఎప్పుడూ గుర్తుకొచ్చేవి.

మరో పదేళ్ళు గడిచినా ఆనాడు జరిగిన ఘోరం ఏమిటో తెల్సుకోవాలన్న కోరిక, కోరికగానే

వుండిపోయిది. ఆ ప్రమాద విశేషాలు తెల్సుకోవాలన్న తపన మాత్రం చావలేదు. ఏదో అతీంద్రియ శక్తి ఆ ప్రమాద వివరాలు తెల్సుకోమని నన్ను పురికొల్పుతూనే వుంది. కాని వుద్యోగ ధర్మంగా. . ఎక్కడెక్కడో తిరగటమాయె.

రెండు మూడుసార్లు ఆ ప్రాంతాలకు వెళ్ళినప్పుడు హనుమంతరావుగారిని గురించి వాకబు చేసేను. ఆయన ఎక్కడికో బదిలీ అయి పోయాడు. ఏనాడో జరిగిన ఆ ప్రమాదం యొక్క వివరాలు ఎవరూ చెప్పలేకపోయారు. ఎవరికంత తీరిక - వోపిక?

యీలోగా నేను, చచ్చుబడిపోయిన కాలును, ఆపరేషన్‌ద్వారా సరి చేయించుకొన్నాను. ఆర్టిఫిషియల్ ఏముకను లోపల అమర్చటంతో నేను దాదాపు అందరిలాగే నడవగలుగుతున్నాను. పరీక్షగా చూస్తే కుంటితనం కన్పిస్తుంది.

అంగ వైకల్యం దురదృష్టకరమైనదే. కానీ అంతకన్నా దురదృష్టకరమైన విషయమేమంటే, వున్న ఆ అంగవైకల్యాన్ని పదే పదే గుర్తు చేసే జనం సమాజంలో వుండటం. అలా గుర్తు చేసి ఆనందించే వారి మానసిక ఆరోగ్యానికి చికిత్స చేయటం నేను జీవితంలో వో లక్ష్యంగా పెట్టుకొన్నాను. అంగ వికలుల సంఘంలో నాకు ప్రముఖ స్థానం వుంది.

అలా వుండగా పదేళ్ల క్రితం ప్రమాదం జరిగిన ఆ వూరికే నాకు బదిలీ అయింది.

రైలు దిగంగానే హనుమంతరావుని గురించి వాకబు చేసేను.

అదృష్టం అయను ఆ స్టేషనుకు మాస్టరు అప్పుడు.

అయనకు నన్ను నేను పరిచయం చేసుకొన్నాను. ప్రమాద వివరాలు అడిగాను.

'యిన్నేళ్ల తర్వాత కూడా నువ్వు ఆ విషయాన్ని మర్చిపోలేదన్న మాట! ఆ వివరాలు తెల్సుకోవాలన్న కోరికను చంపుకోలేదన్న మాట! చిత్రంగా వుందే!

నాకూ అదే చిత్రం! ఆ ప్రమాదానికి, నా జీవితానికి ఏమిటి సంబంధం?

ఏదో సంబంధం లేకపోతే ఆ కోరిక నన్ను ఎందుకు వెంబడించాలి?

మర్నాడు ఆయన నాకు ఆ ప్రమాదం కథను పూస గుచ్చినట్లుగా చెప్పేడు.

*　　　*　　　*

'ఏమిటా కథ? సస్పెన్స్‌తో చంపక త్వరగా చెప్పు అంకుల్'

నేను కథ చెప్పటం ఆపగానే అలా వుంటుందని వూహించాను నేను.

నా వూహ తప్పయింది. చేతన నిశ్శబ్దంగా అలా కూర్చుండిపోయింది.

'ఆ కథను నే 'ఏ కూడా నీకు రేపే చెప్పనా?

'వద్దు. కథంతా యిప్పుడే చెప్పు. సీరియల్ నవలల్లోలాగా వుత్కంఠను పోషించనక్కర్లేదు 'అంకుల్ యిది నువ్వు పత్రికకు రాస్తున్న కథ కాదని గుర్తుంచుకో. నా జీవితాన్ని దిద్దే కథ చెప్తున్నావని నేను గ్రహించాను'

నేను కొన్నేపు మౌనంగా వుండి ఆ తర్వాత హనుమంతరావుగారు చెప్పిన ప్రమాదం కథను చేతనకు చెప్పాను క్లుప్తంగా.

★　　　★　　　★　　　★

ఆదినారాయణ తన వొక్కగానొక్క కూతరు ప్రమీలను గొప్పగాయకురాలిని చేయాలని చిన్నతనం నుంచికలలుగన్నాడు. ఆయన స్వయంగా వాయులీన విద్వాంసుడు. కూతురికి తొలి గురువై సంగీతంలో తొలి పాఠాలు చెప్పేడు. ఆ తర్వాత మరో గొప్ప విద్వాంసుడి పాదాల వద్ద కూతుర్ని వుంచుదామని అనుకొంటున్న దశలో ఆయన హఠాత్తుగాచనిపోయాడు.

ఆయన భార్య అరుంధతమ్మ గ్రామంలో యిల్లు గడిచే వసతి లేక పట్నానికి వచ్చి వంటలు చేసి కూతుర్ని పెద్ద చేసింది.

ఆమె ఆరోగ్యపు బండి బోల్తా కొట్టే సమయానికి ప్రమీల సంగీత ప్రపంచంలో చిన్న చిన్న కచేరీలు చేసే స్థాయికి మాత్రమే ఎదిగింది భర్త కోరిక నెరవేరాలంటే ప్రమీల గొప్ప గురువుల వద్ద శిష్యరికం చేయాలి కానీ ఎలా?

ప్రమీల తల్లి చేత వంటలు మాన్పించేసి కుటుంబ బాధ్యతను తన నెత్తినెత్తుకుంది. అచిర కాలంలోనే సంగీత పాఠాలు చెప్పే పంతులమ్మగా మంచి పేరు పొందింది డబ్బూ బాగానే వస్తోంది. కానీ తల్లి మందులకే అంతా ఖర్చు.

'సంగీత విద్వాంసురాలిని చేయాలన్న మీ నాన్న కోరికను ఎలాగూ తీర్చలేకపోయాను. కనీసం పెళ్లన్నా చేసుకొని నువ్వు పిల్లా పాపల్తో హాయిగా సంసారం చేయాలని తల్లిగా నేను కోరుకోటంలో తప్పు లేదు కదా? 'మరి ఆర్జించినదంతా నా మందులకే పోస్తే నీకు మొగుడెలా వస్తాడమ్మా? కట్నం పోయందే పెళ్లి కాదు కదా?'

'నా పెళ్లి గురించి నువ్వేం దిగులు పడకమ్మా. నేను పెళ్లి చేసుకొంటాను. ఎలాగో లాగు కట్నం లేకుండా చేసుకొనే మగాడినే సంపాదించు కొంటానుగా? నేనేం త్యాగమూర్తిని కానులే. నాకు అందం వుంది మంచి కంఠం వుంది యీ రెంటినీ వుపయోగించి మొగుడిని సంపాదించు కొంటానుగా?'

ఆ ఆత్మ విశ్వాసంతోనే ఆమె రేడియో గాయకురాలయింది.

రేడియోలో ఆమె గాత్రాన్ని విని, ఆ గాత్ర మాధుర్యానికి మురిసిపోయి సుధాకర్ ఆమెకు వుత్తరాల ద్వారా అభిమాని అయ్యాడు ముందు ఆ తర్వాత ఆమెను చూచి ప్రేమికుడుగా మారేడు

'నేనెప్పుడో వో కథ చదివేను ప్రమీలా నాలాగే వో యువకుడు రేడియోలో కంఠ స్వరం విని వొకమ్మాయిని ప్రేమించాడు తీరా వెళ్లి చూస్తే ఆమె కురూపి. శరీర సౌందర్యానికి ప్రాధాన్యతనిచ్చిన ఆ యువకుడు ఆ అమ్మాయి అనాకారిత్వాన్ని అసహ్యించుకొని, దేముడిని నిందిస్తూ వెళ్ళిపోతాడు ఆ కథ చదివి రచయిత మనో రుగ్మతకు జాలిపడ్డాను నిన్ను చూచాక ఆ రచయిత వూహ ఎంత విస్పష్టమైనదో యిప్పుడు యింకా బాగా తెల్సి వచ్చింది నీ గాత్ర మాధుర్యం యిలా సంగీత



పాఠాలకు వేస్ట్ కారాదు. ప్రపంచం చేత గుర్తించబడాలి. అందరూ ఆస్వాదించి ఆనందించాలి. నిన్ను పెళ్లి చేసుకొని నీలో ని సంగీత సరస్వతిని ప్రపంచానికి సాక్షాత్కరింప చేస్తాను.'

సుధాకర్ చిత్త శుద్ధితో అన్న మాటలే అవి. అందుకే అతడికి మనసుతో పాటు'శరీరాన్ని అర్పించి వేయటానికి సిద్ధ పడింది ప్రమిల.

కానీ సుధాకర్ అందుకు అంగికరించలేదు.

ప్రమిలను వివాహం చేసుకోటానికి సుధాకర్ తండ్రి అంగికరించలేదు.

'వంట చేసుకొనేదాని కూతుర్ని చేసుకొంటావా నువ్వు? నువ్వు ఎవరి కొడుకువో , తెల్సుకొనే మాట్లాడుతున్నావా? యీ సుందరరామయ్య...'

సుందర రామయ్యకు చాలా ఐశ్వర్యం వుంది. కానీ అంతకు మించిన అహంకారం వుంది. వంశ, కుల, ధన అహంకారాలు మూర్తీభవించిన వ్యక్తి అతను.

కొడుకు ప్రమిలను ప్రేమిస్తున్నాడని తెల్సేక ప్రమిలకు వూళ్లో సంగిత పాఠాలు లేకుండా చేసేడు. కడుపు మీద కొట్టే, మారిన తన కొడుకును కూడా ఆ తల్లీ కూతుళ్ళు విడిచి వెళ్తారని ఆశించాడు.

'మా నాన్న మూర్ఖత్వాన్ని మార్చే శక్తి నాకు లేదు ప్రమీలా. అలాగని నిన్ను వదులుకొనే పిరికివాడినీ కాను నేను. నిన్న యీ రాత్రికే నేను దైవసాక్షిగా మీ అమ్మగారి సాన్నిధ్యంలో వివాహం చేసుకొంటాను. యీ రాత్రి మనకు తొలి రాత్రి: రేపు రాత్రి మనం స్వేచ్ఛగా యీ వూరి నుంచి ఎగిరిపోయే రాత్రి. పాము పడగ నీడలో వుండటం ప్రమాదం కదా?

ఆ రాత్రే సుదాకర్ యధావిధిగా ప్రమిలను వివాహం చేసుకొన్నాడు. మంగళ సూత్రం... ఫొటో లు... సాక్ష్యాలు... దేన్నీ వదల్లేదు.

ఆ రాత్రి వారిద్దరి జీవితంలో అమృతం కురిసిన రాత్రి.

అయితే తెల్లవారే సరికి ఆ కబురు మెల్లగా సుందరరామయ్యకు తెల్సింది. బుసలు కొట్టేడు. కొడుకు మీద కాదు. కొడుకును 'బుట్ట'లో వేసుకొన్న ప్రమిలపైన.

'నా కొడుక్కు అదేదో మందు పెట్టింది. లేకపోతే నా కొడుకేమిటి? దాని వెంట పడటమేమిటి?' అంటూ ప్రమిలను ప్రపంచం నుంచే తొలగించ టానికి ప్రణాళికలు వేసేడు.

'నువ్వేం భయపడకు ప్రమిలా. కోరి నిన్ను నేను అర్ధాంగిని చేసుకొన్నాను. నీ సుఖంలో, దుఃఖంలో నాకు భాగం వుంది. నీ కష్టాలలో, ఆనందాలలో భాగం వుంది. నిన్ను విడిచి నేను జీవించను. మా నాన్న నన్ను విడిచి నిన్నేం చేయలేడు. కంటికి రెప్ప అడ్డం. నీ ప్రాణానికి నా ప్రాణం అడ్డం.'

యిద్దరూ కల్సి బయలుదేరేరు. రహస్యంగా ఆ వూరు విడిచి బయట పడాలని అతని వూహ. కానీ బస్సు డిపోలో, నాలుగు రోడ్ల కూడలిలో, రైలు స్టేషన్‌లో ఎక్కడ చూచినా సుందరరామయ్య పంపిన కిరాయి రౌడీలే.

వారి కన్ను గప్పి పారిపోవటం ఎలా?

అసురసంతతి

సుధాకర్ వో ప్లేను వేసేడు.

రైలు పట్టాలను పట్టుకొని వాటి వెంట పక్క స్టేషనుకు చేరుకొంటే? అక్కడ రైలెక్కితే ఎవరూ చూడరు కదా? కిరాయి రౌడీలు రోడ్లు కాయవచ్చు. కానీ రైలుపట్టాలను కాయరుకదా?

చీకట్లో ప్రమిలను నడిపించుకొంటూ రైలు పట్టాల వెంట పక్క స్టేషన్‌కు ప్రయాణమయ్యాడు. చీకటి తమకు రక్షగా వుందనుకొన్నాడతను. కానీ ఆ చీకట్లోనే ప్రమాదం పొంచి వుందని అతను వూహించలేదు.

సుందర రామయ్య రైలు పట్టాల మీద కూడా తన మనుషులును కాపుంచాడు.

వారు ప్రమిలను, సుధాకర్‌ను పట్టుకొన్నారు. పట్టుకొని విడదీసేరు.

ప్రమిల నోట్లో గుడ్డలు కుక్కేరు. చేతుల్ని, కాళ్లను, ఆమె చీరనే చింపి ఆ పీలికలతో కట్టి వేసేరు.

అనాదిగా ఆడది

నిండు చూలాలై
అడవి పాలైందొ కతి
పందెపు పావుగా మారి
నిండు సభలో
అవమానం పాలైందొ కతి
సత్యానికి కట్టుబడి
అమ్ముడు పోయిందొ కతి
వరకట్నానికి బలియై
అగ్నికి ఆహుతి అవుతుంది
నేటి యువతి
ఏ చరిత్ర నడిగినా
చెపుతుంది
ఆడదాని అధోగతి

—మంతెన విజయలక్ష్మి

యింతలో అటు నుంచి దయ్యాల బండి వస్తోంది. పట్టాల మీద పడుకోబెట్టే రామెను.

అక్కడ పట్టాలు వంపు తిరుగుతాయి. ఇంజన్ డ్రయివర్‌కు దగ్గరకొస్తేనే పట్టాల మిద వస్తువు కన్పించదు. అలాంటి చోటును ఎన్నుకొని మరి ఆమెను పడుకోబెట్టారు.

ప్రమిల రైలు పట్టాల మీద పడుకొని వుంది. అయినా గింజుకోటానికి, రైలు వస్తున్నదని భయపడటానికి ఆమెకు స్పృహ లేదు.

అల్లంత దూరంలో నలుగురు రౌడీల కబంధ హస్తాలలో వుండి సుధాకర్ ఆ దృశ్యాన్ని చూస్తున్నాడు.

రైలు దగ్గరవుతోంది. సుధాకర్‌లో ఆవేశం, కోపం, దుఃఖం కట్టలు తెంచుకొంటున్నాయి.

మరి కొన్ని నిముషాలలో ప్రమిల రైలుకు ఆహుతి అవుతుంది.

తనను నమ్మి ప్రేమించినందుకు ఆమెకు పడుతున్న శిక్ష అది.

ప్రేమకు కత్తిపోట్లా?

రైలు వంకర తిరుగుతోంది. మరి కొన్ని సెకెండ్లలో ప్రమిల అందమైన శరీరం ఆ ఇనుప చక్రాల కింద పడి నలిగిపోతుంది.

సుధాకర్ ఆవేశం కట్టలు తెంచుకొంది. ఆ ఆవేశంలో అతను రౌడీల బంధాన్ని తెంచుకొన్నాడు.

పరుగెత్తేడు.

ప్రమిలా... ప్రమిలా...

పరుగెత్తేడు. రైలుతో పోటీ పడి పరుగెత్తేడు.

పరుగెత్తి రైలును జయించాడు. రైలుకన్నా ముందుగా ప్రమిలను చేరుకొన్నాడు. ఆమెను కప్పి వేస్తున్నట్టు, రక్షిస్తున్నట్టు, ఆమెకు అడ్డుగోడలా ముందు పడుకున్నాడు.

డ్రయివర్ ఆ దృశ్యాన్నంతా చూచాడు. రైలును ఆపాలని ప్రయత్నించాడు. కానీ కాలం అప్పటికే మించిపోయింది.

రైలు సుధాకర్‌ను గుజ్జుగా మార్చింది. కానీ ప్రమిల కాళ్లను మాత్రమే ఖండించగలిగింది.

*　　*　　*　　*　　*　　*

హనుమంతరావుగారు చెప్పిన రైలు ప్రమాదం కథ అది.

ప్రేమ కోసం, వైవాహిక బంధం కోసం, వొక ఆదర్శం కోసం అన్న మాటను నిలుపుకోటం కోసం తన ప్రాణాన్ని బలి యిచ్చిన, సుధాకర్ కోసం విచారించాలో ...

లేక-

ప్రేమించిన వ్యక్తిని, మెడలో మంగళసూత్రం కట్టిన భర్తను పోగొట్టుకొని రెండు కాళ్ళు లేని అవిటిదానిలా బ్రతుకు నీడ్చవలసి వచ్చిన ప్రమిల కోసం ఏడవాలో నాకు తోచలేదు.

కానీ అతీంద్రియ శక్తి యిన్ని సంవత్సరాలుగా నన్ను ఆ ప్రమాదం గురించి తెల్సుకోమని ప్రోత్సహించిందో నాకు అర్ధమయింది.

నేను పుట్టు కుంటి వాడిని. ప్రమిల రాక్షస రీతిలో కుంటిది చేయబడింది.

ప్రమిల జీవితంతో నాకున్న అనుబంధం అది. ఆమె జీవిత కథ పట్ల నా వుత్సుకత యిప్పుడు మరింత పెరిగింది.


'యిప్పుడు ఆమె ఎక్కడున్నారుసార్. ఆ తర్వాత ఆమె కథ ఏమయింది?'

'ఏమవుతుంది సాయనా కూతురు జీవితానికి పట్టిన గతి చూచి తల్లి గుండెచెదిరి కన్ను మూసింది. ప్రమిల మానసిక రుగ్మతతో పిచ్చాసుపత్రి చేరింది.

'కాళ్ళు లేవు. మతి స్థిమితం లేదు. నా అన్న వారు లేరు. డబ్బూ లేదు. యిక ఆమెనెవరు ఆదరిస్తారు?అలా వుండగా ఆమె గర్భవతి అని తేలింది.

పుట్టిన పిల్లను అనాధాశరణాలయానికి పిచ్చాసుపత్రి వారే చేర్చారు.

అంత వరకే నాకామె కథ తెల్సు. ఆ తర్వాత నాకు



రిఫ్రిజిరేటర్లపైన ఉపన్యాసాలెన్నయినా వినండిక...

కాని వోల్టాస్‌లోని మేలైన లక్షణాల్ని తెలుసుకోండిక.

రిఫ్రిజిరేటర్ల సంగతెత్తితే, మీరు వోల్టాస్ కొనడంఅన్నిటికన్నా మంచిదిక. మిగతా రిఫ్రిజిరేటర్లన్నీ కలిసికూడా దీనికిగల అంతర్జాతీయ స్థాయికిగాని, ప్రత్యేక లక్షణాలతోగాని, లాభాలతోగాని సరితూగలేవు మరి.

ఈ 165 లీటర్ల రిఫ్రిజిరేటర్ యొక్క బాటిల్-షెల్ఫ్‌లను పైకి క్రిందకి జరుపుకోవచ్చును. **ఈ వీలున్న** రిఫ్రిజిరేటర్ యిక మరొకటిలేదు.

దీని క్రిస్పర్-బాక్స్, డెయిరీ కంపార్ట్‌మెంటూ, బాటిల్ షెల్ఫ్‌లూ **వీటిని** పరికించి చూడండి**క. అవి** పారదర్శకమై, జేగూరు రంగున్న పొగరంగులోని ఆకర్షణ గలవి-యివి <u>ఎస్ ఏ ఎన్</u> అనే ఒక కొత్త పదార్దంతో తయారు **చేయబడి**నాయి.

వోల్టాస్ రిఫ్రిజిరేటర్ చూడటానికైతే నాజూకుగా అలా సన్నగావుంటుంది గాని, నిజానికి లోపలగనక చూస్తే, కావలసినంత విశాలంగా వుంటుంది— యీ పొందిక పాలియురేథీన్ ఫోమ్ ఇన్సులేషన్ వల్ల వచ్చింది. దాంతోబాటే యిది కీటకాలను ఏమాత్రం పెరగనివ్వదు. దరికి చేరనివ్వదిది.

వోల్టాస్ యొక్క <u>ఏ బీ ఎస్</u> కేబినెట్, డోర్ లైనర్లూ. దృఢమైన, గీతలు పడకుండా వుంచే పదార్థంతో చేయబడ్డాయి.


వోల్టాస్ రిఫ్రిజిరేటర్, ఆధునికమైన పౌడరు కోటింగు ప్రక్రియతో పెయింట్ చేయబడింది. ఇది తుప్పు పట్టదు, పెకుక్కలూడదు, పాలిపోదు.

వోల్టాస్ 165 లీటర్ల రిఫ్రిజిరేటర్, మీరు ఎంచుకోగల రంగుల్లో దొరుకుతుంది.

300 లీటర్ల డబుల్ డోర్ మోడల్, అంతర్జాతీయ స్థాయీ, హోదాకి చెందిన రిఫ్రిజిరేటరు.

వోల్టాస్ యొక్క శక్తివంతమైన కంప్రెసర్‌కి ఏడేళ్ళ గ్యారంటీవుంది.

వోల్టాస్ రిఫ్రిజిరేటర్. దీనికి మరేదీ సాటిలేదిక.




వోల్టాస్
రిఫ్రిజిరేటర్

అన్నింటికన్నా మేలైనదే కావాలనుకుంటే.

ULKA-VR-102-86 TEL

గడుసులోకం —బాబు



బదిలీలు కావటం... ఎక్కడెక్కడో తిరగటం... ఆమె విషయమే మర్చిపోయాను. మళ్లీ యిన్నాళ్లకు నీద్వారా ఆ కథంతా మననం చేసుకొన్నాను' హనుమంతరావుగారు అన్నారు.

ఆ తర్వాత నేను నాకున్న పలుకుబడినంతా వుపయోగించి ప్రమీలకు సంబంధించిన ఎన్నో విషయాలు తెల్సుకొన్నాను. పిచ్చాసుపత్రికి వెళ్లి ఆమెన కలిసేను.

జీవచ్ఛవం... మురికి మనిషి... పిచ్చి వేషం... యిలాంటి ఎన్నో పదాలు అన్నీ కూడా ఆమె స్థితిని వర్ణించటానికి చాలవు.

మానసికంగా, శారీరకంగా చితకగొట్టబడిన వ్యక్తి ఆమె.

వో గొప్ప కళాకారిణి కావల్సిన ఆమె జీవితం యిలా ముగిసిపోవల్సిందేనా? నో... నోనో...

పిచ్చాసుపత్రిలో ఆమెను చేర్చటం పెద్ద పొరపాటు. ఆమెను అక్కడి నుండి విడుదల చేయించి అంగ వికలుర గృహానికి చేర్పించాను. శారీరకంగా, మానసికంగా ఆమె కొంత కోలుకోటానికి చికిత్స చేయించాను. ఆ తర్వాత ఆమెలో ఆత్మ విశ్వాసాన్ని పెంచటానికి మార్గాల నన్వేషించాను.

'మీరు వొక బిడ్డకుతల్లి. ఆ బిడ్డ కోసమన్నా మీరు తిరిగి మామూలు వ్యక్తి కావాలి. ఆత్మవిశ్వాసాన్ని పెంచుకొని జీవితంతో పోరాడి గెలవాలి'.

ఆమె పిచ్చి క్రమంగా తగ్గింది. సుధాకర్‌ను గురించి అస్తమానం పలవరించటం మానింది.

ఆమెకు రెండు కృత్రిమ కాలులను ఏర్పాటు చేయించాను. ఆ కాళ్లతో ఆమె నడవసాగింది.

'మిమ్మల్ని వుత్తమ' గాయకురాలిగా చేయాలని సుధాకర్ కలలుగన్నాడు. మీరు పట్టుదలతో ఆ స్థాయిని సాధించి అతని కలల్ని నెరవేర్చాలి'.

'వద్దు. నా గానమాధుర్యమే అతడిని ఆకర్షించింది. అతని ప్రాణం బలి కావటానికి కారణభూతమయింది. ఆ గుర్తులు మర్చిపోవాలి.

అసురసంతతి

మామూలు జీవితం చాలు నాకు. బ్రతుకు తెరువు చూపించండి. నా బిడ్డను తెచ్చుకొంటాను '

నేను ఆమెను ఆ వూరికి తీసుకొచ్చాను. ఆమె కొసం వుద్యోగాన్వేషణలో పడ్డాను. అదే నేను చేసిన పెద్ద పొరపాటు.

మనుష్యుల్లో పశు ప్రవృత్తిగలవారు వుంటారని నాకు తెల్సు. రాక్షస గుణాలు వున్నవారు కూడా వుంటారని తెల్సు. కానీ పశువులకన్నా, జంతువులకన్నా రాక్షసులకన్నా ప్రమాదకరమైన జాతి వొకటి వుంది.

ఆ జాతి వారిది రజో ప్రవృత్తి. అన్ని విషయాల్లో మామూలుగానే నవ్విస్తారు. కాని తమ అహంకారానికి- ఇగో- కి దెబ్బ తగిలితే మాత్రం- తామన్నా సర్వ నాశనం అవుతారు ప్రత్యర్థులనన్నా సర్వ నాశనం చేస్తారు. రావణాసురుడి సంతతివారు వారు దుర్యోధనుడి సోదరులు వారు సుందర రామయ్య ఆ కోవకు చెందినవాడే.

తన కొడుకు చావుకు కారణభూతురాలైన వో అర్భకురాలైన స్త్రీ- రెండు కాళ్ళు పోగొట్టుకొని కూడా పచ్చగా తిరగటమా?

ప్రమీలకు వుద్యోగం కూడా సంపాదించగలిగేను.

. ఆ రోజు కను చీకటి పడ్డాక ప్రమీల వుద్యోగం చేసే చోటి నుంచి యింటికి తిరిగివస్తోంది. యిప్పుడు ఆమెను రెండు కాళ్ళు లేని వ్యక్తి అని ఎవరూ అనుకోలేరు. అంత సహజంగా నడుస్తుంది.

యింటికి దగ్గర కాబోతుండగా సుందరరామయ్య కిరాయి మనష్యులు నలుగురు ఆమెను చుట్టు ముట్టేరు 'క్రింద పడేసేరు కృత్రిమంగా అమర్చబడ్డ కాళ్లను లాగి పారేసేరు. పక్కనే వున్న వో పాడుబడ్డ యింట్లోకి తీసుకెళ్లారు. అరవకుండా నోట్లో గుడ్డలుకుక్కారు.

రాక్షస నృత్యం- కృత్యం- ఆరంభమయింది.

తెల్లవార్లూ ప్రమీల కోసం నేను వూరంతా తిరిగేను.

తెల్లారేక చూస్తే చావు బ్రతుకుల్లో, కొట్టుమిట్టాడుతూ ఆమె నా యింటి ముంగిటేపడి వుంది. వొళ్ళంతా రక్కులు- గాయాలు... రక్తం...

జరిగింది. గ్రహించగలిగేను నేను. అయినా చనిపోయే ముందు ప్రమీలే స్వయంగా జరిగిన రాక్షస నృత్యాన్ని చెప్పింది.

'నా కూతుర్ని యీ అసుర సంతతి నుంచి- రాక్షస గుణం నుంచి దూరంగానే వుంచండి. నా కూతురని దానికిగాని, లోకానికిగాని తెలియనివ్వకండి. దానికిక తల్లీ తండ్రీ తోడూ నీడా అన్నీ మీరే

ప్రమీల ఆఖరి వాక్యాలు అవే.

*   *   *   *   *   *

కాస్సేపు భయంకర నిశ్శబ్దం ఆవహించింది. చేతనే దాన్ని ఛేదించింది.

'అంకుల్. మీరీ కథ నాకెందుకు చెప్పేరో నార్థమయింది. అసురుల అహంకారం చేత సర్వాన్నీ కోల్పోయిన ప్రమీల అనే ఆ స్త్రీ మూర్తి నా తల్లేనని తెలుస్తోంది. కానీ చందూకి ఆ సుందరామయ్య ఏమవుతాడు?'

నేను మౌనంగా చందూను గురించిన వివరాలున్న కాగితాన్ని ఆమెకిచ్చాను.

ఆమె అవి చదివి వులిక్కిపడింది. చందూవద్దకు బయలుదేరింది.

*   *   *   *   *   *

తన వివరాలంటూ చేతన యిచ్చిన వివరాలు చదివి కొయ్యబారిపోయాడు చందూ.

'చందూ, నేను నిన్ను వివాహం చేసుకోనని వేరే చెప్పనక్కర్లేదు నేను దైవ సంతతికి చెందినదాన్ని. నువ్వు అసుర సంతతికి చెందినవాడివి. దేవతల్లో చెడ్డవారు, అసురుల్లో మంచి వారు వుండవచ్చు. కాని వొకరు సత్య గుణాన్ని, మరొకరు రజో గుణాన్ని పెంచుకొనే తత్వం కలవారు. కనుక వారి మధ్య స్పర్థ

తప్పదు. స్నేహం కుదరదు. దట్సాల్'.

'వొక్క నిముషం ఆగు చేతనా. నా తాత చేసిన తప్పుకు నన్ను దండించటం నీకు సబబా? నా తాత అసుర సంతతివాడనయినంత మాత్రాన నేనూ కావాలని వుందా? అలా అనుకొంటే నీ తండ్రి- అదే మా మామయ్య సంగతేమంటావ్?

అతడామెను ఆపి బ్రతిమిలాడి లోపలికి తీసుకెళ్లాడు.

పెద్ద యిల్లు. అయితే చేతన వూహించినట్లు ధనాహంకారం తాండవించటం లేదాయింట్లో, యిల్లు దాటి దొడ్లోకి వో చిన్న గది వద్దకు తీసుకెళ్లాడతను.

'నీ పగకు కారణభూతుడైనా ఆ అసురుడి గతి చూడు చేతనా'.

మురికి కూపం లాంటి గది. దుర్గంధం. అందులో వో కుక్కి మంచంలో ఎముకల పోగులాంటి మనిషి కుళ్లిపోయి కంపు కొడుతున్న శరీరాన్ని భరిస్తున్న వో జీవి.

'స్వర్గం, నరకం ఎక్కడో లేవు చేతనా యిక్కడే వున్నాయి మన మనసుల్లోనే వున్నాయి. తాతయ్య స్వర్గ సుఖాలు ఏం అనుభవించాడో నాకు తెలియదు. కానీ చాలా సంవత్సరాలుగా ఆయన ఆ యమకూపంలో అలాగే మగ్గిపోతున్నాడు. తను చేసిన పాపాలకు ఆయన యీ లోకంలోనే అనుభవిస్తున్న శిక్ష ఏమో అది.'

జాలి వేసింది చేతనకు. కంటి వెంట రాలబోయిన అశ్రు బిందువును బలవంతంగా ఆపుకొంది. సగటు భారతీయ స్త్రీ కాకూడదు తాను! ఆవేశాన్ని తెచ్చుకొంది.

'సుందర రామయ్యా, నేనెవరినో తెల్సా? నీ కొడుకు సుధాకర్ కూతురిని. నువ్వు నానా హింసలు పెట్టి చంపిన ప్రమిలాదేవి కూతురిని. నీ మనువడు నన్ను పెళ్లి చేసుకొంటానని ప్రాధేయపడుతున్నాడు. నీ కుటుంబంలో పుట్టి పెరిగిన కారణంగా అతడిని తిరస్కరిస్తున్నాను. నువ్విలాగే యింకా చాలా కాలం కుళ్లి కుళ్లి చావాలి నన్ను నేను క్షమించను.'

"ఆచూకీ"

రోజులు తరుగు తున్నాయ్–
నెలలు కరుగు తున్నాయ్–
ఏడాదులు దాటు తున్నాయ్–
పెరుగుతున్న
చరిత్ర పేజీల్లో
మాత్రం–
"మానవత" జాడ
కనిపించటమే లేదు!

–ఈతకోట సుబ్బారావు

–కోలపల్లి ఈశ్వరరావు

సుందరరామయ్య వద్దకు ముక్కుకు గుడ్డ అడ్డం పెట్టుకొని వెళ్లి అరిచి చెప్పింది.

అతడిని హింసించి ఆనందిద్దామనుకొన్న ఆమె కోరిక తీర లేదు. ఎముకలపోగు మొహంలో మార్పే లేదు.

'లాభం లేదు చేతనా, ఆయనకు విన్పించదు, కన్పించదు, మాట లేదు.'

యిక అక్కడ నిలవలేనట్లు చేతన గిరుక్కున వెనక్కి తిరిగి బయటికొచ్చింది. నన్ను చూచి కొయ్యబారిపోయింది!

'నీతో బాటు అంతా చూవానమ్మా, విన్నాను.

దేవతలు, అసురులు అనేవారు ఎక్కడో వుండరు. మనుష్యుల బుద్ధులలోనే వుంటారు. మనుష్యులందరూ సత్వ రజస్తమోగుణోపేతులే. యీ త్రిగుణాల నిష్పత్తులనుబట్టి, మనుషులు, దేవతలుగా, అసురులుగా, రాక్షసులుగా మారుతుంటారు. సుందరరామయ్యది అసుర ప్రవృత్తి. భస్మాసుర హస్తంలా అతడి అహం యితరులని నాశం చేసింది అతడిని దహించి వేసింది. అసుర సంతతికి చెందిన వాడన్న అపోహతో మంచి మనసున్న చందూను శిక్షించి మరో అసురుడుగా అతడిని మార్చటం మంచిది కాదేమో! అన్ని శక్తులలోకి క్షమా శక్తి ఉత్తమమైనది. ఆలోచించు'

చేతన ఆగింది వెనక్కి తిరిగింది.

చందూ వైపు చూస్తూ ఆలోచించసాగింది □



సీరియల్

జీవితం చేజారిందా?

కాకాని కమల

(గత సంచిక తరువాయి)

ఒక నెల్లాళ్ళు వుండి వరలక్ష్మమ్మ వెళ్ళిపోయింది

ఆ మర్నాటి నుంచి ఆ ఇంటి బాధ్యత అంతా సీత కిందకి వచ్చింది

పనిమనిషి వుంది.

అన్ని పన్లు చేస్తుంది

వండటం, పెట్టడం, పిల్లల్ని చూసుకోవడం ... ఇదే సీత పని.

పెద్ద పెద్ద గదులు. విశాలంగా వున్న అందమైన బంగళా

ప్రతి చిన్న అవసరానికి ఆధునిక సామగ్రి. చేద్దామన్నా ఎక్కువగా పని వుండదు. ఆ కాస్త పని కూడా శ్రమ వుండదు!

మొత్తం ఇల్లంతా కలిపి ఎనిమిది గదులు దాకా వుంది

ప్రతి గదిలోనూ విలువైన అలంకరణ సామగ్రి. మెత్తటి ఫోమ్ సోఫాలు ... పరుపులు ... కాళ్ళ కింద పట్టు కుచ్చులాంటి తివాసీలు. గుమ్మాలకీ కిటికీలకి పల్చటి నాజూకైన సిల్క్ పరదాలు. గోడలకి లేత పసుపురంగు డిస్టెంబర్, అందమైన ఆయిల్ పెయింటింగ్స్, ఫోన్, ఫ్రిజ్, టి. వి. సెట్టు ..

ఒకటేమిటి?

ఆ ఇంట్లో లేని వస్తువులేదు.

మధ్యగా విశాలమైన డైనింగ్ హాలు, వంట గదిలో రెండు గ్యాస్ స్టవ్‌లు, కుక్కర్లు, అలమార్ల నిండా తళతళా మెరిసే స్టీలు, వెండి సామగ్రి.

సీతకి ఆ ఇంటి వైభవం చూస్తుంటే కలకన్నట్టుగ వుంటోంది.

వంటంతా గంటలో అయిపోతుంది

నీళ్ళు కాగబెట్టాలంటే గేజర్ వుంది.

స్విచ్ వేస్తే చాలు పది నిమిషాల్లో సలసలా మరిగిపోతాయి.

జరిగిన కథ –6 ప్రభాకర్ మొదటి భార్యకి ఇద్దరు పిల్లలు ఉన్నారు. సీత అందరికి నచ్చింది. ప్రభాకర్ తను తన పిల్లల కోసమే ఈ పెళ్ళి చేసుకుంటున్నానని, భర్తగా సీతకు న్యాయం చేకూర్చ లేనేమోనని ఆమెతో చెపుతాడు సీత ఏమైనా సరే ఈ పెళ్ళి చేసుకోనని ఇంట్లో చెప్పాలని నిర్ణయించు కుంటుంది. కానీ పరిస్థితులకు తల ఒగ్గిన సీత పెళ్ళి ప్రభాకర్‌తో జరిగి పోతుంది.

ఎంత పని చేసినా చేతికి మసి అంటుకోదు కట్టుకున్న బట్ట మాయదు

సీతకి తరచూ పుట్టిల్లు జ్ఞాపకం వస్తూంది.

కళ్ళమ్మట ధారగా నీళ్ళు కారుతూ వుంటే పచ్చి కట్టెలతో వంట, చిల్లులు పడ్డ గిన్నెలతో తంటాలు, చేతులు అరిగిపొయ్యేలాగ మసి గిన్నెలు తోమటం, వంటకి ఏ పూటకా పూట వెతుకులాడటం ... ఇబ్బందిపడని రోజు లేదు! ఇంత జరిగినా గిన్నెలు చూసుకు తినటం .. అర్ధాకలితో లేవటం.

అటువంటి దుర్భర దారిద్ర్యంలోంచి వచ్చి ఈ ఇంద్ర భవనం చూస్తుంటే సీతకి ఇంకా అయోమయమే!

ముళ్ళకంచెల మీద నలుగుతున్న శరీరం మెత్తటి పూల పాన్పు మీదికి విసిరినట్టు అయ్యింది.

ఇంతటి ఇంటికి తాను గృహిణి అనుకుంటే ఏమిటో .. ఎబ్బెట్టుగా అవాస్తవికంగా తోస్తుంది.

వచ్చి నాలుగు నెల్లు అవుతున్నా అదంతా "నాది" అన్న భావం సీతకి ఏర్పడలేదు.

పరాయి ఇంటికి ... ఏదో నాల్గు రోజులుండి వెళ్ళిపోవటానికి - చుట్టపు చూపుగా వచ్చినట్టు అనిపిస్తోంది.

ప్రభాకర్ మాటలు ఎంత మరిచిపోవాలని ప్రయత్నించినా మరుపుకి రావటంలేదు.

ఆ ఇంట్లో పనిమనిషి 'సుబ్బులు" కాక పధ్నాలుగేళ్ల పని కుర్రాడు "రంగా" కూడా వున్నాడు.

రోజూ ఫర్నిచర్ డస్ట్ తుడవటం, మొక్కలకి నీళ్ళు పెట్టటం, కారు తుడవటం లాంటివి చేస్తాడు.

ప్రభాకర్ ఇంట్లో ఉన్న కాస్సేపు అతని పన్లు అన్ని రంగానే దగ్గరుండి చూస్తాడు.

ప్రభాకర్‌కి ఏది కావల్సి వచ్చినా "ఒరేయ్ రంగా! రంగా ..." అంటూ పిలుపు మీద పిలుపు వేస్తాడు.

రంగా ఉదయం ఆరు గంటలకి వచ్చి తిరిగి సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో ఇంటికి వెళ్ళిపోతాడు. మధ్యలో భోజనానికి ఇంటికి వెళ్ళి వస్తాడు.

వంటపని, వడ్డన, పిల్లల సంరక్షణ తప్పించి సీతకి ప్రభాకర్ పన్లు చేసి పెట్టే అవకాశం ఈ నాలుగు నెలల్లోనూ ఒక్కసారి కూడా సీతకి కలుగలేదు.

అన్నింటికి "రంగా" అనే పిలుస్తాడు ప్రభాకర్. ఆఖరికి మంచినీళ్ళు కావలసి వచ్చినా రంగాయే. అంతగా వాడు లేకపోతే తను స్వయంగా చేసుకుంటాడు.

"సరే! ఈ రోజు అంటే నేను వచ్చాను. కాని మొన్నటి దాకా వాడే కదా అలవాటు ..." అక్కడికి వచ్చిన కొత్తలో మనసుకి సమాధాన పరుచుకుంది సీత.

కాని -

రోజులు గడిచి సీత వచ్చి ఆరు మాసాలు కావస్తున్నా ప్రభాకర్ ప్రవర్తనలో వీసం ఎత్తు కూడా మార్పు రాలేదు.

ఈ ఆరు నెలల్లోనూ అతడు సీతని ఏనాడూ అర్ధాంగిగా చూడలేదు.

"పెళ్ళి" అంటూ చేసుకున్నాడు గాని ఆ అమ్మాయి తన భార్య అన్న భావం ఏ విషయంలోనూ లేదు.

సీతని పరిశీలనగా రెండు నిముషాలు సేపు చూసిన సందర్భంగాని, తీరికగా ముచ్చటించిన సంగతులు గాని లేవు.

అతడు భోజనం బల్ల ముందు కూర్చున్న కాస్సేపు ... సీతతో క్లుప్తంగా సంభాషణ నడుస్తుంది అంతే

మిగతా సమయాల్లో మాట్లాడినా అది పిల్లల గురించే అయి ఉంటుంది

అతడు పగలంతా ఇండస్ట్రిలోనే వుంటాడు.

స్వంత బిజినెస్ కావటంతో వ్యవహారాలు ఎక్కువ. బాధ్యతలూ ఎక్కువే.

ఇంట్లో వున్న కాస్సేపు పిల్లలూ, రంగా ... ఆ కాస్తలోనే తరచూ ఎవరైనా వచ్చి వెళుతూ ఉంటారు.

రోజు కారులో ఉదయం తొమ్మిది గంటలకి వెళ్ళి సాయంత్రం ఆరు గంటలకి ఇంటికి వస్తాడు

ఇంటికి వస్తూనే కారు దిగి సరాసరి తన గదిలోకి వెడతాడు

కారులో ఫైల్సు తీసి అతని వెనకాలే రంగా గదిలోకి వెళ్ళి ఆ సామగ్రి అంతా షెల్ఫులో సర్దుతాడు.

అతని గదికి అటాచ్డ్ బాత్‌రూమ్ వుంది గేజర్ వేసి గోరు వెచ్చని యుడికొలోన్ నీళ్ళతో స్నానం చేస్తాడు మల్లెపువ్వులాంటి డ్రెస్ వేసుకుని ఫ్రెష్‌గా ముస్తాబు అవుతాడు

ఏదైనా అల్పాహారం వుంటే తిని బోర్నవిటా త్రాగుతాడు

అప్పటికే పిల్లలిద్దర్ని చక్కగా ముస్తాబు చేసి వుంచుతుంది

బాబుని ఎత్తుకుని, పాపని చేత్తో పట్టుకుని నడిపించుకుంటూ కారు దగ్గరకు వెడతాడు.

అతడు గది దాటి హాల్లోంచి వెడుతుంటే చక్కటి సుగంధ పరిమళం గాలితో కల్సి తెరలు తెరలుగా వీస్తుంది

ఒక్కోసారి కుక్క పిల్ల కాళ్ళకి అడ్డంపడుతుంది

అడపాదడపా దాన్ని కూడా కారులోకి ఎక్కిస్తారు

అలా ట్రిమ్‌గ ముస్తాబయి పిల్లలతో షికారు వెళ్ళి ఓ గంట తరువాత తిరిగి వస్తాడు.

వారంలో రెండు మూడు రోజులు పిల్లల్ని అలా దగ్గరుండి షికారు తీసుకువెడతాడు.

మిగతా రోజుల్లో ప్రభాకర్ "క్లబ్"కి వెళితే రంగా పిల్లల్ని పార్కుకి తీసుకువెళతాడు.

ప్రభాకర్ పిల్లల్ని ప్రేమగా ఎత్తుకొని బయటికి తీసుకువెడుతుంటే ఏ కిటికీ పరదా వెనకో చాటుగా నిల్చుని రెప్పవెయ్యకుండా చూడటం సీత వంతు

వచ్చిన కొత్తలో సీత చాలాసార్లు అనుకుంది

"అతడు తనని కూడా కారులో షికారుకి రమ్మని పిలుస్తాడేమో?"

కాని -

ఆమె ఆశ నిరాశే అయ్యింది.



జీవితం చేజారిందా

క్రమంగా అతనేమిటో తెల్సిన తరువాత అలాంటి ఆలోచన్ను మానివేసింది సీత.

సుబ్బులుకి కూడా ప్రభాకర్ పిల్లల్ని షికారుకి తీసుకెళ్ళే దృశ్యం అంటే చాలా ఇష్టం.

బుగ్గన చెయ్యి పెట్టుకుని వింతగా వుండిపొయ్యేది.

-"సీతమ్మగోరూ! చూశారా? అయ్యగారికి పిల్లలంటే పానం. మా సందెమ్మగారు వున్నప్పుడు అయ్యగారు ఎట్టా వుండేవారు? పూలరంగడు. పిల్లల్లో పిల్ల. పెద్దల్లో పెద్ద. ఏ వేళా నవ్వులు కేరింతలే ... .

... రోజూ సాయంత్రాలు ఇట్టాగే షికారు వెళ్ళేవారు.

ఈ అలవాటు ఇప్పటిదా?

ఆరి పెళ్ళి కాకముందు నుంచి. ఇద్దరూ సదువుకునే రోజుల్లో ప్రేమించుకున్నారుగా? సందెమ్మంటే అయ్యకెంత పానమో! రోజుకో చీర, రోజుకో నగ!...

... ఒకోసారి బయటే తిని వచ్చేవారు. సందెమ్మకి పళ్ళంటే ఇష్టం అని బుట్టల బుట్టలు తెప్పించి ఐస్ డబ్బాలో పెట్టేవోరు.

ఆ అమ్మకి ఏం లోటు?

ఏందో? ఆ మాయదారి దేవుడు చూడలేకపొయ్యాడు ... అంతే.!" -

సుబ్బులు ఆ రోజుల్ని కళ్ళకి కట్టినట్టు గుబులుగా చెప్పుకుపోతుంటే సీత వింటు నిశ్శబ్దంగా వుండిపోయేది....

"నా మనసులో సంధ్యకి తప్పించి వేరే ఎవ్వరికి స్థానం లేదు. ఇది నా బలహీనత...." అని కదూ అతను చెప్పాడు.

అటువంటి మనిషిని ఏ ముఖం పెట్టుకుని ప్రేమకోసం అర్థించ గలదు?

అడిగి తీసుకొనేది– డబ్బు పెట్టి అంగట్లో కొనుక్కునేదినా ప్రేమంటే?

కాదు.


అందుకే ముందు ముందు కలతలు రాకుండా అతడు అంత నిక్కచ్చిగా నిజాయితీగా చెప్పేశాడు.

ప్రతీ స్త్రీకి "పెళ్ళి" అంటే ఒక మధురమైన భావన వుంటుంది.

.... చల్లని సాయంత్రము.... వెన్నెల విహారాలు.... తెల్లచీర.... మల్లెపూలు.... తియ్యని అనుభూతుల పరిమళాలు....

ఒక అతి సామాన్యమైన అమ్మాయిగ ఇటువంటి అతి సామాన్యమైనవే తను కోరుకుంది.

పేదరికంలో మగ్గుతున్నా సిరిసంపదల్ని కోరుకో లేదు. ప్రేమానురాగాల్ని పంచే భర్తని ఆశించింది.



కాని–

భగవంతుడు కలలో కూడా కోరుకోని ఐశ్వర్యవంతుడైన భర్తని ప్రసాదించాడు.

అసామాన్యమైనవి అందించి – అతి సామాన్యమైనవి అందకుండా చేశాడు.

భగవంతుడు కరుణామయుడు అంటారే.... మరి ఎందుకిలా చేశాడు?

తన నెందుకింత చిన్న చూపు చూశాడు?

తనేం పాపం చేసింది?

భర్త ప్రేమ – అనురాగం ఆశించటం తప్పా?

నిత్య శిశిరంలా తన బ్రతుకు ఇలా మోడుగా మిగిలి పోవల్సిందేనా?

ఈ చాకిరీతో తన బ్రతుకు ఇలా తెల్లవారి పోవల్సిందేనా?

అయినా.... ఇందులో అతని తప్పు మాత్రం ఏముంది?

నిప్పు కాలుతుందని తెల్సి ముట్టుకుని కాలిందని ఏడవటం ఎందుకు?

అతను చెప్పినట్టు పెళ్ళికి ముందే తను ఇవన్ని ఆలోచించుకోవల్సి వుంది. కాని....

హుం.... ఆలోచన!

ఆలోచించుకుని మనసుకి నచ్చినట్టు నిర్ణయం తీసుకునేటట్టు వుందా తన బ్రతుకు?

పేదరికం ఒకపెద్ద శాపం.

ఈ పేదరికం వల్లనే కదా తను "పెళ్ళి" పేరుతో ఈ ఇంటికి బానిసగా వచ్చింది. మోడు జీవితాన్ని వరించింది?

అదే తనకి డబ్బుంటే ఇలా జరిగేదా?

కన్నీటితో .... చెఱకు పిండిన పిప్పిలా తన జీవితం ఇలా వెళ్ళమారి వుండేదా?

మగవాడు.... ఎంత నిర్దయుడు?

తరతరాలుగ చరిత్ర పుటలు తిరగ వేస్తే మగవాడు ఏదో ఒక రకంగా స్త్రీ కన్నీటికి కారణభూతుడు అవుతున్నాడు.

మగవాడిలోని ఈ శాడిజం ఇంకా ఎంత కాలం స్త్రీ జాతిని "బలి" తీసుకుంటుంది?

విశాలకూ పెళ్ళయి ఆరేళ్ళు అవుతున్నా ఇంకా "ఉఫ్" మంటే ఆరిపోయే దీపంలా ఆ కాపురం ఎప్పుడు కూలిపోతుందో తెలియదు. అమ్మ నిత్యం కుమిలి పోతుంది.

బంగారం లాంటి రాధిక తన కళ్ళముందే ఒళ్ళు కాలి చచ్చి పోయింది.

తను మాత్రం?

చావలేక బ్రతకలేక మధ్యస్థంగా నలుగుతూంది. రోజు రోజుకి ఏదో ఒకరకంగా ఆడదాని మీద ఇలా.... దుర్మార్గం ప్రబలి పోవల్సిందేనా?

విద్యార్థినులు, ఉద్యోగినులు, వివాహితలు, అవివాహితలు... ఏదో ఒక సమస్యతో బాధపడు తున్నారు.

బలవంతపు వ్యభిచారం, కిడ్నాపింగ్స్, రేపింగ్స్, టీజింగ్, చీప్‌సెక్స్.... ఇంకా ఎన్నో స్త్రీ జాతిని పిశాచాల్లా పట్టి పీడిస్తున్నాయి.

ఈ సమస్య లన్నింటికి చాలావరకు కారణం మగవాడే అవుతున్నాడు.

స్త్రీలపై ఈ అరాచకాలకి అంతు లేదా?

ఇలా సాగిపోవల్సిందేనా?...."

సీత రెండు చేతుల మధ్య తల దించుకుంది.

ఆమెకి ఏడుపు రావటం లేదు!

మనసంతా ఒక రకమైన ఫ్రిజిడిటీ!

ఎవరిమీదో ఎందుకో తెలియని కసి...

"క.... సి ....!"

* * * *

ఆడవాళ్ళ మనసు సుకుమారంగా వుంటుంది. మగవాడి మనసు కాస్త కఠినంగా వుంటుంది. ఆడవాళ్ళలో కాస్త త్యాగగుణం ఎక్కువ. మగవాడిలో కాస్త స్వార్థం, శాడిజం ఎక్కువ ఈ కారణాల చేత "మగవాడు" అనగానే చెడు, "స్త్రీ" అనగానే "మంచి" చప్పున స్ఫురణకి వస్తాయి మనకి......



అమూల్‌స్ప్రే పాపల పాల ఆహారం ఇప్పుడు చక్కని కొత్త డిజైన్‌లో వస్తోంది*

అమూల్‌స్ప్రే. స్ప్రే-డ్రయింగ్ ప్రక్రియతో తయారైంది—విటమిన్లూ ఇనుముతో సమృద్ధమైనది. భారతదేశం అంతటా గల తల్లులు కావాలని కోరే ఆహారం. అంటే, మీరు మీ పాపకి పాల ఆహారం యివ్వడం మొదలెట్టే ముందు, మీ డాక్టరును గాని లేదా హెల్త్ కేర్ వర్కర్‌గాని సంప్రదించండి. పాప ఆరోగ్యం దెబ్బ తినకుండా ఉండేలా చూసుకునేందుకోసం, డబ్బాపైన గల సూచనలన్నిటినీ జాగ్రత్తగా పాటించడం గుర్తుంచుకోండి.

అమూల్‌స్ప్రే

తల్లిపాలు పాపకు అత్యుత్తమం.

* ప్రభుత్వపు ఆదేశపు అనుసారంగా, పాప యొక్క చిత్రం తీసివెయ్యబడినది, దాంతోబాటే డబ్బాపైన, సూచనలలో యితర మార్పులు కూడా చెయ్యబడినవి.

మార్కెట్ చేసేవారు:
గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్
పోస్ట్ బాక్స్ 10, ఆనంద్ 388 001, గుజరాత్ రాష్ట్రం.

OPERATION FLOOD

జీవితం చేజారిందా

అయితే–

ప్రఖ్యాత ప్రపంచ చరిత్ర కారుడు "ఆర్నాల్డ్ టాయన్‌బీ" ఇలా అంటాడు.

"ప్రపంచంలో మంచి వాడు అంటు లేడు. చెడ్డవాడు అంటు లేడు. తక్కువ మంచి వున్నవాడిని – చెడ్డవాడని – ఎక్కువ మంచి వున్నవాడిని మంచివాడని–– అంటున్నాం. ప్రతి మనిషిలో నూ మంచి– చెడు వుంటాయి"– అంటాడు "టాయన్‌బి"

ఆ లెఖ్ఖన ప్రభాకర్ మంచి వాడా? చెడ్డ వాడా అన్నది కాలమే నిర్ణయిస్తుంది.

* * * *

లేత కొమ్మలు ఎటు వంచితే అటు వంగుతాయి. పిల్లలు కూడా అంతే. మంజు, బాబు సీతకి అతిస్వల్ప కాలంలో నే బాగా మాలిమి అయ్యారు.

తల్లిప్రేమకి దూరం అయిన ఆ పసిహృదయాలని సీత లాలింపు చప్పున సేద దీర్చింది.

ఇంతకుముందు వీధిలో, తండ్రి కారుశబ్దం వినిపిస్తే చాలు...... ఇంట్లో ఏమూల వున్నా రివ్వున వెళ్ళి గడపలో నే తండ్రి కాళ్ళని చుట్టుకునే వారు.

కాని–

ఇప్పుడు ప్రభాకర్ పోర్టికోలో కారు దిగి లో పలికి వచ్చి ప్రత్యేకంగా పిలిస్తే నే గాని సీతని వదిలి రావటం లేదు.

సీత ఆ ఇంటికి వచ్చిన మరుక్షణం నుంచి పిల్లల్ని శ్రద్ధగా చూస్తూ మంచి పోషణ చేస్తూంది.

అందువల్ల పిల్లలు మునుపటి ఆరోగ్యంతో పూలబంతుల్లా అందంగా హుషారుగా తయారయ్యారు.

తల్లి మరణించిన కొత్తలో పిల్లలు పూర్తిగా చిక్కిపొయ్యారు. బాగా బెంగటిల్లి పొయ్యారు.

ఆయాల పెంపకంలో సరిగా కోలుకోలేదు సరికదా ఎప్పుడూ జలుబూ, దగ్గు, జ్వరం, పట్టుకుని ఏ వేళా ఈసురో మంటూ వుండేవారు.

ప్రభాకర్ ఎదురుగా వుంటే ఆయా అతి ప్రేమ శ్రద్ధ ఒలికిస్తూ పిల్లల్ని ఆడించేవారు.

కాని...... అతడు అట్లా బయటికి వెళ్ళగానే పిల్లల్ని వదిలి తన మానాన తను పడుకొనేది. లేకపోతే ఆయాకి తెల్సున్న వాళ్ళు వస్తే వాళ్ళతో ముచ్చట–పెడుతూ కూర్చునేది.

పిల్లలు మన్ను తింటున్న , నీళ్ళల్లో నానుతున్న పట్టించుకునేది కాదు.

పళ్ళరసాలు పాలు తను తాగి పిల్లలకి బాగా నీళ్ళు కలిపి ఇచ్చేది.

అక్కడికి అది చాలదన్నట్లు పిల్లలు తల్లిపై బెంగ అనారోగ్యంతో అస్తమానం ఏడుస్తుంటే వాళ్ళని సముదాయించ లేక కొంచెం కొంచెం నల్లమందు పాలల్లో కలిపి ఇవ్వటం సాగించింది ఆయా.

దాంతో వాళ్ళు ఏవేళా మన్నుతిన్న పాముల్లా నిద్రపొయ్యేవారు.

చేతులు కాళ్ళు ఎండి పుల్లల్లాగ వుండేవి.

కడుపులో బల్ల పెరిగినట్లు వికృతంగా కనిపించేవారు.

ప్రభాకర్ మంచి జీతం ఇచ్చేవాడు.

అయినా వాళ్ళు కక్కుర్తి బుద్ధితో కనీస సానుభూతి లేకుండా పిల్లల గురించి అశ్రద్ధ చేసి స్వంత లాభం చూసుకొనే వారు.

ఆయాల లొసుగులన్ని తెలియని ప్రభాకర్ తన పిల్లలు కేవలం తల్లి బెంగతో నే చిక్కి పోతున్నారనుకొని మరింత దిగులు పడేవాడు.

"మంచి ఆహారం ఇస్తున్నా వీళ్ళు చిక్కి పోతున్నారు. తనకి కావల్సినంత డబ్బుంది. ఈ లోకంలో ఏదైనా తను తీసుకు రాగల్డు. కాని ఈ చచ్చిపోయిన తల్లిని ఎలా తీసుకు రాగల్డు? సంధ్యతో పాటు వీళ్ళు కూడా తనకి దూరం అయిపోరు కదా?"

అనుక్షణం ఇదే వేదన అతడ్ని కృంగదియ్య సాగింది.......

ఒకసారి–

డా. ఆనంద్ పిల్లల్ని పరీక్షించి నల్లమందు ప్రయోగం జరుగుతున్నట్లు కనిపెట్టాడు.

దాంతో ప్రభాకర్‌కి తల తిరిగినంత పని అయ్యింది.

తల్లిని వెంటనే బయలుదేరి రమ్మని తంతి పంపాడు.

కాని అదే సమయంలో తండ్రి ఆరోగ్యం క్షీణించటం, తల్లికి కూడా జొత్తిగా ఒంట్లో బాగుండలేక పోవటంతో వరలక్ష్మమ్మ నిజంగా కొడుకు దగ్గరికి రావాలని వున్నా రాలేక పోయింది.

"పిల్లల్ని మంచి బోర్డింగ్‌లో పెట్టమని, తను రాలేనని, వచ్చినా పిల్లల్ని చూసుకొనే ఓపిక శక్తి లేవని.... " కొడుక్కి తన అనారోగ్యం, అసహాయతని తెలుపుతూ ఉత్తరం రాసింది.

ఆ ఉత్తరం చదువుకొని హతాశుడయ్యాడు ప్రభాకర్!

––––––––

అలాంటి ఇబ్బందులే అతనికి సంధ్య పోయాక ఎన్నోసార్లు ఎదురయ్యాయి.

పోనీ తనే వెళ్ళి తల్లి తండ్రి దగ్గర వుందామంటే లక్షల మీద నడిచే వ్యాపారం.

ఈ పరిస్థితిలో వేరే గత్యంతరం లేక మళ్ళీ పెళ్ళికి తల ఒగ్గాడు.

అతడి భయాలన్నింటిని పటాపంచలు చేస్తూ సీత సత్‌ప్రవర్తన, సౌమ్యత అతడ్ని ఎంతగానో అలరించాయి.

సవతితల్లి అంటే "రాక్షసి" అన్న దురభిప్రాయం అతనిలో కొద్ది కొద్దిగా సడలి పోనారంభించింది.

సీత సౌమ్య ప్రవర్తన, కన్నతల్లిలా పిల్లల్ని లాలించే తీరు అతడ్ని ముగ్ధుడ్ని చేశాయి.

ఎండిన తీగ చల్లని నీరు తగిలి చిగురు వేసినట్లు పిల్లలు సీత పెంపకంలోకి వచ్చాక చక్కగా సేదదీరారు.

ఇదివరకు ప్రభాకర్ ఏ వేళ ఇంటికి వచ్చినా ఇల్లంతా చీదరగా వుండి పిల్లలు మారాంతో "గీ" పెడుతూ వుండేవారు.

రోజు సాయంత్రం పిల్లల్ని తీసుకుని డా. ఆనంద్ దర్శనం చేసుకోవల్సి వచ్చేది.

అతడు పది నిమిషాలు వైద్యం , పావుగంట వుపన్యాసం ఇచ్చేవాడు.

కంపెనీకి వెళ్ళినా మనసంతా ఇంటి మీదే వుండేది.

బిజినెస్ వ్యవహారాల మీద ఏకాగ్రత కుదిరేది కాదు.

మనసు ప్రశాంతత లోపించటంతో శారీరకంగా కూడా ప్రభాకర్ ఆరోగ్యం కొంత దెబ్బతింది.

"సంధ్యా!, నీవు నన్ను ఎంతగానో ప్రేమించావు అనుకున్నాను. కాని నిర్దాక్షిణ్యంగా నన్ను ఇలా నరకంలో పడేసి పొయ్యావేం? నీకు నేనంటే ప్రేమలేదా? సానుభూతి లేదా? ఆ దేవలోకం నుంచి నన్ను, నా పిల్లల్ని ఒకసారి...... చూడు......" అతని మనసు నిశ్శబ్దంగా రోదించేది.

తుఫాను వచ్చి అల్లకల్లోలం అయిన ప్రకృతి క్రమంగా ప్రశాంతతని పుంజుకొన్నట్లు..... సీత వచ్చాక తిరిగి అతనికి మనస్శిమితం చిక్కింది.

అతను ఏవేళ ఇంటికి వచ్చినా ఇల్లు మునుపటిలా పరిశుభ్రంగా ప్రశాంతంగా వుంటోంది.

పిల్లలు గిలకల్లా ఇల్లంతా తిరుగుతూ పూబంతుల్లా కేరింతలు కొడుతూ కనిపిస్తున్నారు.

సీత వచ్చిన ఈ ఆరునెలల్లోనే చాలా తేడా కనిపిస్తోంది. పిల్లలు ఆరోగ్యంతో కండపట్టి నవనవ లాడుతూ యాపిల్ పళ్ళలా తయారయ్యారు.

ఇప్పుడు ప్రభాకర్ మనసుకి ఎంతో హాయిగా అనిపిస్తోంది.

గాయపడిన హృదయానికి గంధపు పూత అద్దినట్లు చల్లగా వుంది మనసు.

"సంధ్య" లేదు అన్న ఆ ఒక్క వెలితి తప్పించి మిగతా అన్ని విషయాలు ఆ విధంగానే తు. చ తప్పకుండా జరిగి పోతున్నాయి.

సీత పట్ల కృతజ్ఞతతో మనసు నిండి పొయ్యేది. అలాంటి సమయాల్లో ఎన్నో సార్లు ఆమెకి హృదయపూర్వకంగా కృతజ్ఞత చెప్పాలి అనిపించేది.

కాని......

అంతలో నే సంకోచంతో మనసు వెనక్కులాగేది.

మరుగున పడిన భయాలు తల ఎత్తేవి.



–"ఊహుఁ..... ఆమెకి తను అలా లోకువ ఇవ్వకూడదు. ముందు మచ్చిక చేసుకుని తన మెప్పు పొంది తనని లొంగదీసుకుంటుంది. ఆ తరువాత పిల్లల్నుంచి తనని సునాయాసంగా దూరం చేస్తుంది. ఇలాంటి కథలు తను ఎన్ని వినలేదు?-

...... ఆడది అంటే జాణ! అందులోనూ ఈ సీత పేదయింటి అమ్మాయి. భార్య. ఈర్ష్య అసూయలు తప్పకుండా వుంటాయి....., వూఁ.....పొరపాట్న కూడా తను ఆమెకి అలుసు ఇవ్వకూడదు. ఇలాగే భయభక్తులతో దూరంగా వుంచాలి." అనుకునే వాడు.

అంతే!

అలా ఆలోచిస్తే అతని మనసు చిత్రంగా సీత పట్ల ద్వేషంతో దూరం అయ్యేది.

సంధ్య అంటే అతనికి వల్లమాలిన ప్రేమ! కాని అలాగ అని అతడు మడి కట్టుకొన్నాడా అంటే అదేం లేదు.

సంధ్య పొయ్యాక అతడు మద్యానికి అలవాటు పడ్డాడు.

అప్పుడప్పుడూ స్నేహితుల పుణ్యమా అని మగువని కూడా రుచి చూశాడు. ముఖ్యంగా అతని చుట్టు వున్న "సొసైటి" అటువంటిది పైగా అతని వయసు, మనసు అందుకు దోహదం చేశాయి.

"ఆ పన్లు" చేసి ఇంటికి వచ్చి సంధ్య పటం ముందు నిల్చుని చెంపలు కొట్టుకునేవాడు.

అందుచేత కేవలం-పిల్లల పెంపకం కోసం తప్పించి సీత అవసరం అతనికి అంతగా కనిపించ లేదు.

ముందు జాలిపడి పక్కకి రమ్మంటే ఆ తరువాత నెత్తికెక్కుతుందేమో అని అతని భయం.

సహజంగా లోకం మీద జరిగేది కూడా అంతే.

కాని సీత అలాంటి అమ్మాయి కాదని అతనికి తెలిసేది ఎలా?

మంజు, బాబు క్రమంగా రాత్రిపూటకూడా తండ్రిని ఒదిలి సీత దగ్గరే పడుకొంటాం అని మారాం చేసేవారు.

"అమ్మో! ఇది బాగానే వశం చేసుకుంది. " అనుకొని పిల్లల్ని బ్రతిమాలి లాలించి తన దగ్గర పడుకోబెట్టుకునే వాడు.

కాని వాళ్ళు అర్ధరాత్రి లేచి సీత కోసం మారాం చేసేవాళ్ళు.

బాబయితే మరీ.... సీతని ఒదిలి వచ్చేవాడు కాదు. ఎప్పుడూ ఆమె ఒళ్ళోనే వుండేవాడు. తండ్రి పిలిచినా రానని మారాం చేసేవాడు.

"పోనీలెండి. నాదగ్గరే పడుకోనియ్యండి. మీరు ఎప్పుడైనా టూర్స్ వెళ్ళినా, వాళ్ళు బెంగ పడరు. అస్తమానం ఇంట్లో వుండేదాన్ని నేనే కదా?" అంది ఒకసారి సీత.

ప్రభాకర్‌కి కూడా నిజమే అనిపించింది.

"నిజమే ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు. వాళ్ళ మనసుకి నచ్చిన విధంగా జరిగితేనే మంచిది. తన దగ్గర పడుకోవటం అవివేకం. ఇది వరకు కూడా పిల్లలు సంధ్య దగ్గరే పడుకునేవారు. పిల్లల్ని తల్లి బెంగ నుంచి మరపించే అమ్మాయి కోసమే కదా మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడు?" అనుకొనేవాడు.

అందుకు సీత సలహాని సహృదయంగా అంగికరించాడు.

ఇన్నాళ్ళు మళ్ళీ పెళ్ళి అంటే ఎంతగానో భయపడ్డాడు. కాని..... పిల్లలు అతి స్వల్ప కాలంలో నే సీతకి దగ్గర కావటం, ఆమెకి పిల్లల పట్ల వున్న శ్రద్ధ, కల్మషం లేని నిర్మల ప్రేమ చూస్తుంటే అతనికి చాలా ఆనందం అనిపించ సాగింది.

ఆ ఆనందమే అతనికి అప్పుడప్పుడూ సీతంటే అభిమానం కలిగేలాగ చేస్తుంది.

మనసుకి ప్రేమించడం సహజగుణం.

దగ్గర తనం – కృతజ్ఞత ఆ ప్రేమకి దోహదం చేస్తాయి.

రాత్రిపూట భోజనం అయ్యాక పడుకోబోయే ముందు కొద్దిగా పళ్ళు తినటం అతనికి బాగా అలవాటు.

"రంగా" ఆ సమయానికి ఇంటికి వెళ్ళిపోతాడు. గనక ఆ డ్యూటి మాత్రం సీతదే!

సీత ఫ్రిజ్ లోంచి పళ్ళు తీసి ముక్కలు కోసి ప్లేటులో పెట్టి అతని గదికి తీసుకు వెళ్ళేది.

ఒకోసారి ఆ ప్లేటుతో పాటు ఆమె చేతిని కూడా అందుకునే వాడు ప్రభాకర్.

అతడి మనస్సుకి లేని కోరిక శరిరానికి వుంది.


కాని –


సీతకి మనసే శరిరం!

"అతి స్వల్పత్యాగాలను చిరునవ్వుతో సత్వరం చెయ్యటం మీదనే వైవాహిక జీవన సౌఖ్యం ఆధారపడి వుంది." –అంటాడు –"సెల్డన్".

(ఇంకా ఉంది)




కొత్తది!


SUPER FRESH

అరుదైన ఆణిముత్యాలు

డా॥ ఇరగవరపు రంగాచార్యులు

ఊరికి చివర పూరి గుడిశ. శ్రమ జీవుల కష్టానికి విలువ ఎలా కట్టలేమో, వారి ఆదర్శానికి ఇంతా అని చెప్పలేము. శీలమే ప్రధానమనుకొనే ఈ పవిత్ర భారతావనిపై వన్నెతెచ్చే మనుష్యులకు కులగోత్రాలతో పనేమిటి వారి ఆశయమెప్పుడూ త్యాగాన్నే కోరుతుంది.

పేరుకే సిరిపురం. కాని, భోగభాగ్యాలకు నిత్యమూ అలమటింపే.

ఆ పూరి గుడిశలో నుల కుక్కిపై బల్లిలా అంటి పెట్టుకొని, తన ఇల్లాలు మల్లి కోసం కళ్లలో ఒత్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్న నాగులు దీన స్థితి చూస్తే కడుపు తరుక్కుపోతుంది. పక్షవాతాన పడి కుడి చెయ్యి, కాలు పడిపోయాయి. ఎజమానిగా భూషయ్య తోచిన వైద్యం వేయించి ఊరుకొన్నాడు. కాని, నాగులు లేచి తిరగలేదు. ఎవరన్నా లేవదీసి కూర్చోబెడితే కూర్చుంటాడు.

రాత్రి తొమ్మిది దాటింది. కీచురాళ్ల అరుపులు చెవులను చిల్లులు పడేస్తుంటే, వానపాము నోట పడ్డ కప్ప హీన స్వరం హృదయాన్ని ద్రవింప జేస్తుంది. విధి చేతలకు ఉన్నవాడు లేనివాడనే తారతమ్యాలుండవు. ఎంతటివారైనా తల వంచక తప్పదు.

నాగులు పోషణా భారమంతా మల్లి మీద పడింది. నాలుగిళ్లలో పని చేసుకొని, పది పదకొండు గంటలకు ఊడ్పులకో, కోతలకో వెళ్లి సంపాదించటం నిత్యకృత్యం. ఎంత కష్టపడ్డా ఆమె సంపాదనంతా నాగుల రోగానికే సరిపోతుంది. మల్లి మంచితనం వల్ల ఆ నాలుగిళ్లలోను ఆమె తిండి, టిఫిన్‌లు పోగా నాగులుకు ఇన్ని మెతుకులు పెట్టేవారు. అదిగాక వాళ్లిచ్చే పాత చీరెలు, రెవికలతో కాలం వెళ్లబుచ్చుతూండేది. మల్లి నలుపైనా గుణం నలుపు కాదు. చూడటానికి గుండ్రనైన ముఖం, సోగ కళ్లు బొద్దుగా ఉండి అందరి చేత ఆకర్షింపబడేది. కొంటిగాళ్ల చూపులకు లొంగకుండా గుట్టుగా కాపురం చేసుకొస్తూ నలుగురిలో "మల్లిలాంటి మనిషి లేదురా...! మచ్చ లేని ముత్యం..." అనిపించుకొనేది.

డాక్టర్ రఘురామ్ ఆ ఊరికి పెద్ద డాక్టరు. పుట్టింది అక్కడే. పేదసాదలంటి ఎనలేని అభిమానం. ఇచ్చినా, ఇవ్వకపోయినా, చివరికి లేనివాడంటి తన డబ్బు ఖర్చు చేసైనా వైద్యం చేసి ఊరంతలో పేరు తెచ్చుకొన్నాడు.

చాలా రాత్రైందేమో మల్లి ఆదరాబాదరా అంటూ ఇంటికి చేరి ఓరగా ఉన్న తడికె నెట్టుకొని లోపలకు అడుగుపెట్టింది. మల్లిని చూడగానే నాగులు "వచ్చావా మల్లీ...?" అంటూ నీరసంగా పలకరించాడు.

అతని స్థితికి కరిగిపోయిన మల్లికి చాలా సేపు నోటంట మాట రాలేదు. కట్టలు తెంచుకొచ్చే దుఃఖాన్ని దిగమింగుతూ దగ్గరగా చేరి "నీరసంగా ఉందా మావా..?" అన్నప్పుడు ఎంతో జాలి ఉట్టిపడుతూంది. కళ్ల వెంట కారే నీటి బిందువులను కొంగుతో ఒత్తుకొనటం చూచిన నాగులు ఎడం చేత్తో ఆమె కన్నీళ్లు తుడుస్తూ "బాధపడుతున్నావా? ఎంత కాలం నిన్ను కష్టపెట్టాలో తెలియటం లేదే..?" అంటూ పెద్దగా నిట్టూర్చాడు.

అవేం మాటలు మావా...? కష్టపడే వోళ్లకు ఇది కష్టమెలా ఔతది...? నీకొచ్చింది కాబట్టి అనుకొంటున్నావ్...! నీకు సేవ చేయకపోతే నేను బ్రతికుండి ఏం లాభం మావా...? నీకీ విధంగా వచ్చినందుకు బాధపడుతున్నాగాని మరో అందుకు కాదు..."

"మల్లీ అదృట్టం కొద్దీ దొరికావే... ఈ బాధలు నేను పడలేక నాతో బాటు నిన్ను పెట్టలేక తొందరగా పోవాలని కోరుకొంటున్నా...!"

"మావా...? ఏంటా మాటలు...? నేను కాలెట్టాకే ఈ మాయదారి రోగం నిన్ను పట్టిందని నలుగురూ నన్నంటుంటే బాధపడ్డాగాని..." అంటుంటే ఆమె కళ్లు జలపూరితాలయ్యాయి. కొద్దిసేపటికి తమాయించుకొని "సరేలే మావా...! చాలా రేత్రైంది ముద్ద తిను మావా...!" అంటూ తెచ్చిన అన్నం కలిపి నోటికందించింది.

"నువ్వు తిన్నావటే...?"

"ఆ మావా...!"

"నేను నమ్మను...! నా పొట్ట నింపటానికి నీ డొక్క మాడుస్తున్నావు...! అది న్యాయం కాదే..." అంటూ బాధతో విలవిలలాడిపోయాడు.

"అబద్ధం ఇంత వరకూ ఆడలేదు మావా.... బ్రతికుండగా ఆడను కూడా...!నలుగు రమ్మలూ అభిమానించి నాకూ పెడుతున్నారు. నీకూ పెడుతున్నారు...! టిఫిన్ ఇస్తారు. చినిగిన చీరెలు, రెవికెలు ఇత్తారు...! ఆళ్లే లేకపోతే మనమిపాటికి చచ్చి ఉండవలసిందే...!"

"నిజమేనే మల్లి...! ఆళ్లేఅభిమానించకపోతే నువ్వన్నదే సత్తెం...! నువ్వు తింటున్నావో లేదో అనే బాధకొద్దీ అనేసా...!" అంటూ నోరు తెరిచాడు.


వారిద్దరి మధ్యా అభిమానం, అనురాగాలు ఎలా పెనవేసుకుపోయాయో చెప్పటం చాలా కష్టం. విడివడని అనుబంధం ముడిపడిపోయిందీ.

తినటం పూర్తయ్యాక మంచి నీళ్లు త్రాగించి మెల్లగా పడుకోబెట్టింది. ఊరంతా సద్దు మణిగింది.

"చీకటుండగా లేస్తేగాని ఇంటి పనులు పూర్తి చేసుకొని, మళ్లీ పనిలోకి పోవాలి..." అనుకొంటూ మూలనున్న చింకి చాప మంచం పక్కనే పరచి నడుం వాల్చింది.

పది క్షణాల తర్వాత "మల్లీ నేనొకటి అడుగనా...?" అంటూ ఆత్రంగా ఆమె సమాధానానికై ఎదురు చూస్తున్నాడు.

"నాకాడుంటి నీకెప్పుడూ అడ్డు లేదు .. అడుగు..."



"అడిగాక ఇద్దైపోతావేమో..?"

"ఇద్దైపోయే ఇషయమైతే అడగకు...!"

ఆ సమాధానంతో అడగాలనుకొన్నది కూడా అడగలేదు. ఆడదాని సంపాదన మీద బ్రతకటమంటి సరైన మగవానికి బాధగానే ఉంటుంది. పదిమందిలో మగవాడనిపించుకోవాలని తాపత్రయపడటం మగత్వానికి వీర లక్షణం. కొందరిలో అది లోపించి కట్టుకొన్న ఇల్లాలిని అది తేలేదు, ఇది తేలేదని రాసి రంపాన పెడతారు. అటువంటి మగరాయళ్ళు పుట్టింది మానవ జాతైనా మృగం కన్నా హీనమనే అనాలి.

కొంతసేపైన తర్వాత నాగులు మెల్లగా ఒత్తిగిలి "మల్లీ.... నిద్రోతున్నావా...?"' అనగానే "లేదు...! ఏం కావాలి...?" అంటూ దగ్గరకు చేరింది.

ఆమె బుగ్గ మీద ఆప్యాయంగా నిమిరాడు. రెండు కళ్ళు చాలవన్నట్టుగా ముఖాన్నంతనీ కలయజూచి తృప్తి పడ్డాడు. కానీ, ఆ తృప్తి ఆట్టే కాలం నిలువలేదు. "ఈ అందం అడవిలోని మల్లెపూవులా వృధా అయిపోతుందే" అన్న బాధ కలగగానే "మల్లీ.. నా కోరిక తీరుస్తావా..?" అన్నాడు.. భావమేమో అర్థం కాక ముందు గాబరాపడ్డది.

బిత్తర చూపులతో "నీకు...?" అంటూ ప్రశ్నార్థకంగా చూస్తూ ఉండిపోయింది.

"కంగారడకే...! ఈ స్థితిలో నేనేదో కోరుతున్నా ననుకోకు...!"

"మరి...?"

"మరో ఇదంగా అనుకోకపోతే నీ సుఖాన్ని పాడు చేసుకోవటం కన్నా...!"

"కన్నా...?"

"మరో మనువాడి సుఖంగా ఉండమంటు న్నానే...!"

ఆ మాట వినగానే "మావా...!" అనే పెనుకేకతో ఆ నిశ్శబ్ద వాతావరణం చెల్లా చెదురైపోయింది. పెద్దగా ఏడుస్తూ నాగులు గుండెల మీదకు వాలి-పోయింది... నాగులు ఆమె తల నిమురుతూ "తప్పుగా అన్నానా...?" అనగానే-

చివాలున లేచి "నా సుఖం కోసం ఎప్పుడైనా ఇదిగా ప్రవర్తించానా...? సుఖం లేదని నీతో చెప్పానా...? కట్టుకొన్న వాడు పుట్టెడు రోగంతో బాధపడుతూంటె, సుఖం కోరే ఆడది మనిషి కాదుమావా...! నాకటువంటి సుఖం వద్దు... సుఖమే ముఖ్యమనుకొనే ఆడదుంటె మా జాతికి అంతకన్నా అవమానం మరొకటుండదు...! ఆడదానికి మానమే ప్రాణమన్నారు...! అటువంటి పరిస్థితే వస్తే నీ మల్లి నీకంటే ముందే చస్తుందని తెల్సుకో...!" అంటూ తన నిర్ణయాన్ని ఖండించి చెప్పేసింది. పౌరుషమైన స్త్రీ జాతి లక్షణమది... వెక్కి వెక్కి ఏడుస్తుంటే "పోల్లేయే...! మనసులో దాచుకోలేక అన్నాను...! తప్పైతే క్షమించు...! కాని, ఒక్క విషయం...! నేనెలాగూ బ్రతకను...! ఇక్కడంటి



రుసరుసలాడే మిరపకాయ
మిసమిసలాడే టమోటాను వరించింది

అప్పుడే అడ్డుకోనలవిగాని ఆశలు పరుగులుదీయ ప్రారంభించాయి.

కిసాన్‌వారి క్రొత్త టమోటా చిల్లీ సాస్ రుచులన్నీ సక్రమంగాకూడి ఆవిర్భవించిన నోరూరించే సరిక్రొత్త సాస్. ఆ రుచి, ఆ పక్వము, ఆ ఘాటు, ఓ•••లొట్టలేయించే ఆ రుచుల మేలు కలయిక••• చివరి బొట్టువరకు జుర్రుకోవాలనిపించే మీ ప్రయత్నాన్ని ఎవరైతే ఆపగలరు.


కారకారంగా, రుచి రుచిగా రెంటి కలయికలా

చిదిమితే పగిలేలాయుండే తేనెలొలుకు టమోటాలు, తలుచుకుంటే చాలు గగనానికి ఎగిరించే ఎర్రగారపు మిరపకాయలతో చేయగలిపాయి పరిపక్వము చెందిన రెండు విభిన్న రుచుల కలయికలో ఉద్భవించిన సరిక్రొత్త నోరూరించే రుచికి, సాస్‌ల తయారీలో అసమాన పేరు ప్రతిష్ఠలు గాంచిన కిసాన్ వారి అనుభవము తోడైంది. మీకు లభించే రుచి

ఇక చెప్పాలా! మీ జివ్హా చాపల్యం తీరదు!

మొదటిసారే ఆ రుచికి అంకితం

మొద్దుబారిపోయిన మీ నాలుకకు జీవముట్టిపడేలా చేయండి. మీరు ఇష్టపడే ఏ వంటకాల జతలోనైనా కిసాన్‌వారి టమోటా చిల్లీసాస్‌ను వాడి చూడండి. ఆ పైన ఆ పేరు చెబితే చాలు ఆరుచికి దాసులైపోగలరు. ఉత్తేజం పరుగులు వేయనివ్వండి. కిసాన్‌వారి చవులూరించే క్రొత్తటమోటా చిల్లీసాస్‌ను పూర్తిగా ఒంపుకోండి. ఎందుకంటే మీరు ఇష్టపడే ప్రతి వంటకముతో బాటుగాని లేక ఇతర ఏ వంట కపు జతకుగాని అలా జీవముట్టిపడే రుచిని మరే ఇతర సాస్ అందించ లేదు. ప్రయత్నించి చూడండి. ఆ రుచికి అంకితమై పోగలరు.



కిసాన్‌వారి క్రొత్త
టమోటా చిల్లీ సాస్
మరేది దీనికి సరిరాదు

OBM 2004 Tel

ఈ ఫోకిరీ వోళ్ళు నిన్ను బ్రతకనివ్వరు...! నీ పుట్టింటికెళ్ళిపో..." అంటూ ఆమెను సమాధాన పరచటానికి ప్రయత్నించాడు. కాని, ఆమె ఎటూ చెప్పలేదు. అతని పక్కనే ఒదిగి ఘుత్తులోకి ఒదిగిపోయింది.

* * *

పరుగులు తీసే కాలంతో పోటీ పడలేం కాని ఎధాశక్తి వెంటపడాలిగా ఈ మానవ లోకం.

కాకులు కూతలే మేలుకొలుపు ఆ పేద జీవులకు. మల్లి కళ్ళు తెరిచేసరికి ముసి ముసి చీకటుంది. లేచి కూర్చొని నాగులు ముఖంలోకి వంగి చూచింది. మెలకువలో లేడు.

"ఎంత అమాయకుడివి మావా..!" అనుకొంటూ తాళిబొట్టును కళ్ళకద్దుకొని, వీధి వాకిలి చిమ్మటానికి లేచి వెళ్ళింది. వాకిలి చిమ్మి, నీళ్ళు జల్లి ముగ్గు పెట్టి కాలకృత్యాలు తీర్చుకొనేసరికి తెల్లవారింది. నాగులును లేపి ముఖం కడిగించి కూర్చోబెట్టి, కుండ పుచ్చుకొని నీరు తేవటానికి చెరువుకు బయలుదేరింది.

అవకాశం కొసం ఎదురు చూసే గుంట నక్కలు కాచుకొనే ఉంటాయి. పెద కాపు భూషయ్య కొడుకు సినయ్య మల్లి కోసం వల వేస్తూనే ఉన్నాడుగాని చిక్కటం లేదు. ఎవరి కంటైతే పడకూడదనుకొన్నదో ఆ రోజు చేరువు గట్టు మీద సినయ్య పల్లు తోముకొంటూ కనిపించగానే "పొద్దుటే పిడి కళ్ళ పడ్డానేమో...?" యని మనసులో వాపోయింది. అలాగే రేవులోకి దిగి నీళ్ళు ముంచబోతుండగా-

"ఏ మల్లీ...! నీళ్ళట్రాయే...!" అంటూ గట్టిగా రంకె వేసాడు.

ఆ రంకెకు మల్లికి ఒళ్ళు మండిపోయింది. "కట్టుకున్న పెళ్ళాన్ని అదలించినట్లు ఎమిటి అదలింపు...?" అని అడగాలనిపించింది. చచ్చే చేకిరి చేస్తేనేగా ఆ కూలి ముఖాన పడేసేది. ఇంతప్పటి నుంచి మావ చాకిరి చేస్తే ఇస్వాసం లేకుండా పదిలేసాడు నీ అయ్య...! ఎందుకు తేవాలి నీళ్ళు...?" అని నాలుగు కడిగేయాలనిపించింది. నలుగురు తిరిగే చోట రాద్ధాంతం ఎందుకని ఊరుకొని. కడవతో నీళ్ళుపట్టుకళ్ళి ముంచరుంచి పక్కకు ఒదిగి నిలబడింది.

ముఖం తుడుచుకొంటూ "ఏటో ఆలో చిత్తున్నావ్...! నాగులుకు ఎలా ఉందేట...?" మాటల్లోకి దించటానికి ప్రయత్నించాడు.

"ఎలా ఉంటది...?" అని ముక్తసరిగా అనేసి, కుండ పట్టుకొని రెండడుగులు వేసింది.

"ఎలాగైనా దీన్ని పట్టాలనే... నిశ్చయంతో ఉండగా మెరుపులాంటి ఆలోచన తట్టింది. "అయ్యో, అమ్మో...! ఊళ్ళో లేరు... ఇంతకన్నా సమయం దొరకదు...! పిట్ట పడిపోతుం"దనుకొంటూ

"ఇదో మల్లీ... ధాన్యం ఆరబోసి బాగు చేయాలి...! కూలిచ్చేత్తా... తొందరగా వచ్చేయ్...!" అంటూ తిరుగు సమాధానానికి చూడకుండా వెళ్ళిపోయాడు.

ఆ మాటతో మరింత రెచ్చిపోయింది.

అరుదైన ఆణిముత్యాలు

తమాయించుకొని "నీ ఇంటికొచ్చి పని చేయటం కన్నా నాలుగిళ్ళు అడుక్కోవటం మంచిది..!తూ... ! నే చచ్చినా రాను...!" గొణుక్కుంటూ కడవ ముంచి చంకనెత్తుకొని ఇల్లు చేరింది... ఆమెను చూస్తేనే చచ్చిపడతారే, ఆమె నడకను చూస్తే దారమ్మట పోయే వాడు రాతి బొమ్మలా నిలబడిపోతాడు... డాక్టరు బాబు వచ్చి నాగులకు ఇంజక్షన్ ఇచ్చి కూర్చోబోతుండగా మల్లి చూచి "దండాలు బాబూ...!" అంటూ పక్కగా నిలడింది.

"ఆ... ఆ! మల్లీ ఇంకా పనిలోకి వెళ్ళలేదా...?" అంటూ ఆప్యాయంగా పలకరించాడు.

"ఎళ్లేదు బాబు...! ఇప్పుడే చెరువు నుండి వచ్చా... ఎల్తా...!" అని ఒకమారు పెద్దగా నిట్టూర్చింది.

"ఎన్ని జన్మలెత్తినా నీ ఋణం తీర్చుకోలేం బాబు... ఆదూ ఉన్నాడు.. ముదరనష్టపోడు .. నా మావ చివ్వూ నెత్తురూ ధారపోసాడా.. ఎలాగున్నాడని కూడా అడగడు... ఇప్పుడు నేనెల్లి ధాన్యం ఆరబోయాలట... నేనెల్లకెం.. ఆ మాయదారోడు సినయ్య నన్ను చూచి కంట్లో కారం కొట్టుకుంటాడు..."

అమె తిట్లు వినలేకపోయాడు నాగులు. లేవాలనే ఆత్రం కొద్దీ లేవబోయి పిలు కాక పరుండి "మల్లీ... తిట్టకు.. భూషయ్యబాబు రమ్మంటే ఎల్లక తప్పదే... మన మీద అభిమానముండబట్టే పిలిచాడు... మంచాన పడ్డాక కూడా ఎంత కాలం చూస్తాడు...? అది మన దురదృష్టం... ఎల్లు... ఎల్లకపోతే నన్ను చంపుకు తిన్నట్టే... ఆ..." అన్నప్పుడు అతనిలో బహిర్గతమయ్యే అమాయకత్వం, నిస్వార్థం చెప్పనలవి కాదు. మంచి వాని లక్షణం తన దురదృష్టమనే ఎంచుకొంటాడుగాని. పరులను ఎంచటానికి ఒప్పుకోడు.

"ఇది వరస డాక్టర్‌బాబు... మంచిగా ఉంటే ఎవరూ చెప్పక్కర్లేదు, నేనే ఎల్తా... కాని, ఆ సినయ్య చూపుల్లో ఇసం ఉంటే ఎలా ఎల్లగలను చెప్పు బాబు...?"

అళ్ళ... ఇసం... అళ్ళనే పాడు చేస్తుందే... మనం మంచిగా ఉంటే వాళ్ళ ఇసం మన్నేంచేయలేదు.. మీరే చెప్పండి డాక్టర్‌బాబూ...!" అంటూ ఇద్దరూ నిలదీసేసరికి కూర్చొన్నవాడల్లా లేచి నిలబడి-

"నాగులూ... వీళ్ళలో మంచిని చూచావు నువ్వు... కాని చెడును చూడలేదుగా...? మల్లి చెప్పింది కాదనటానికి వీల్లేదు... అమె సందేహాన్ని కాదనే ధైర్యం నాకు లేదు... ఇద్దరి భావాలు వేరు వేరు బాటలలో పయనించేటప్పుడు ఎవ్వరం చెప్పలేం...! ఏం జరుగుతుందో అనేది ఊహకందని విషయం... వస్తా..." అంటూ వెళ్ళిపోయాడు.

ఇంటి పనులన్నీ చక్కబెట్టుకొనేసరికి బారెడు ప్రొద్దెక్కింది. "మల్లక్కో...!" అన్న పిలుపు వినగానే, బయటకొచ్చింది. వచ్చింది పొరుగింటి సీత. తెచ్చిన రొట్టె మల్లి చేతిలో పెడుతూ "అక్కో ఇది బావకెట్టమంది అమ్మ...!" అని చెప్పగానే "నేను తిననులేవే...! బావకే పెడతా...!" అన్నది మల్లి.


సీత రెండడుగులు వేసి ఆగి "అక్కో... మరచా... మిల్లులో పనుందట... ఎక్కడా పనొప్పుకోద్దంది..." చెప్పి వెళ్ళిపోయింది.

బయట మాటలు నాగులు చెవిలో పడ్డాయి. "మల్లి రానని చెప్పలేదేమో" అన్న భావం మనసులో మెదలగానే ఎంతో బాధపడ్డాడు. అవిటి వాడేం చేయగలడు...?

లోపలకు వచ్చిన మల్లి తిన్నగా నాగులు మంచం మీదకు వెళ్ళి కూర్చొని "చానికమ్మ రొట్టిచ్చింది మావా... తిను.." అంటూ విరచి ముక్క నోటి కందివ్వబోయింది.

"వద్దన్న"ట్లుగా మూతి తిప్పేసాడు. విషయం పసిగట్టేసింది.

"కోపం వచ్చిందా..?" అంటూ అనునయంగా మీదకు వంగింది.



"నాకెందుకే కోపం?" అన్నాడేగాని ముఖం తేటగా లేదు.

"మావా! నేను ఎన్నో ఇదాలుగా చూచే అన్నాను!నీకు లేని బాధ నాకెందుకూ? ఎల్లా! కాని, ఆ మాయదారోడు ఏదైనా చేస్తే తగిన బుద్ధి చెబుతా!" అంటూ తన నిర్ణయాన్ని తెలియజెప్పింది

వెడతానన్నందుకు ఎంతో తృప్తి పడ్డాడు "సర్లే నీ ఇష్టమొచ్చినట్లే చేయి . నీ బమే గాని, అలాంటిదేం జరగదు !" అంటూ నోటి కందించబోయిన రొట్టె ముక్కను అందుకొన్నాడు. పూర్తిగా తిన్న తర్వాత అక్కడ నుండి లేచి, చిరె సవరించుకొని "నే యెల్లిరానా ?" అనగానే నాగలు చిరు నవ్వుతో ఆమెను సాగనంపాడు.

* * *

అదరిళ్ళల్లో పనులయ్యేసరికి పది గంటలు కావస్తుంది చేయవలసిన పనేం లేదు టిఫిన్ కాఫీ పూర్తయ్యేసరికి మరో అర్ధ గంటయ్యింది ఇంకక్కడ నుంచి ఆలో చనలో పడింది

"భూషయ్య ఇంటికి వెళ్లాలా? వద్దా?" అన్న తర్కం లో పడకొండైంది. మనసు ఒప్పుకోవటం లేదు వెళ్లకపోతే మావ తిండి ముట్టడు. ఒక మారు భారంగా తల పంకించి లేచింది.

కీచకుడు, కిరాతకుడని తెలిసి ద్రౌపది వెళ్లిందంటే ఆమె ఆత్మబలం, దైవబలం ఉండబట్టే వెళ్లి శీలాన్ని కాపాడుకొని రాగలిగింది ఏం జరిగితే అది జరుగుతుందనే నిర్ణయానికొచ్చి "సావిత్రమ్మగారూ ఇప్పుడే వస్తా " అంటూ తలుపు ఒరగా వేసి భూషయ్య ఇంటి ముఖం పట్టింది. ఆమె హృదయం ఒప్పుకోకపోతున్నా, తప్పనిసరై హాల్లో అడుగు పెట్టింది

లోపల అలికిడి లేదు. పది నిముషాలు చూచి తిరుగు ముఖం పట్టబోతుంటె సినయ్య వచ్చి "మల్లీ. ఎల్లిపోతున్నావేం? రా " అనగానే వెనుకకు తిరిగింది సిను కుర్చిలో కూర్చుంటూ "కొట్టు తాళాలు గదిలో మేకునున్నాయి తీసుకొని వద్దు అరబోయి " అన్నాడు తాళాలు గదిలో ఉన్నాయనేసరికి తటపటాయించి ధైర్యం తెచ్చుకొని

అరుదైన ఆణిముత్యాలు

గదిలోకి అడుగుబెట్టి మేకునున్న తాళాలు తీయబోతుండగా సిను వెనుకనే వచ్చి ఆమెను సందిటలో బంధించాడు "అమ్మో అయ్యో .!" అంటూ చాలా సేపు పెనుగులాడింది

ఆమె కూడా బింకంలో ఉందేమో, సిను లొంగతీయలేకపోయాడు పట్టు తప్పింది అంతే, పట్టు నుంచి బయట పడి పడగానే, వారగా ఉన్న చేతి కఱ్ఱను అందుకొని గొడ్డును బాదినట్లు బాదింది

"చావు చచ్చినోడా! నీ తల్లి, చెల్లెలులాంటిదాన్ని కానా? తప్పులేదనుకొంటే అళ్లతో కులకరా!" అంటూ వీధిలో పడి కేకలు మొదలుపెట్టింది.

ఆమె కేకలకు పది మంది ఆడవాళ్లు చేరి విషయం గ్రహించగానే, సినయ్యను బయటకు లాక్కొచ్చితలో నాలుగూ బాదారు గొడ్డయితే ఫర్వాలేదు చెప్పినట్లు వింటుంది మనిషిగా. .!

మల్లి క్షణం అక్కడ ఉండలేపోయింది. తిన్నగా గుడిసెకు చేరి నాగులు కాళ్ల వద్ద పడి ఏడ్చింది. నాగులుకి అప్పటికిగాని వాళ్ళ నిజ రూపం అర్థం కాలేదు.

"ఏడవకే ! మంచిని అర్థం చేసుకోలేని మనుషుల మధ్య బ్రతకలేవని నే చెప్పా... అందుకేనే, నా నిర్ణయం ఎప్పుడో చెప్పా నీకు . నీకది ఇష్టం లేదు"

"నాకలాంటి నిర్ణయం చెప్పొద్దు మావా... పుట్టింది నీచ కులమైనా, శీలాన్ని నీచపరచుకో లేను. వినలేను వినను ." అంటూ దూరంగా జరిగింది.

* * *

డాక్టరు తడికె తొ సుకుని లోపలకు రాగానే "ఏం నాగులూ . ఎలాగుంది. ?" అంటూ దగ్గర కొచ్చాడు


అప్పటికే నోట మాట లేదు నిలువు గుడ్లు పడుతున్నాయి


"ఏంరా పలకవూ .?" అంటూ నాడి చూచి "ఓ గాడ్..!" అంటూ చెప్పు తెరచి కలయజూచాడు. కాని, కావలసినది మాత్రం దొరకలేదు. పరుగున బయటకొచ్చి సైకిల్ ఎక్కి దౌడు తీసాడు. పరుల బాధ తనదిగా భావించే వాడి లక్షణం అది. దారిల్లో మల్లి కనిపించగానే "మల్లి తొందరగా ఇల్లు చేరు . " చెబుతూనే సైకిలు స్పీడు పెంచాడు.

మల్లికి కొంతలో కొంత అర్థమై పరుగు పరుగున గుడిశ చేరింది.

చిన్న గ్రామమేమో, అక్కడ మందుల షాపులో ఒకటుంటే ఒకటి ఉండదు అనుకొన్నది దొరకక దానితో సమానమైన మరొక ఇంజెక్షన్ తీసుకొని సైకిలెక్కి రొప్పుతూ గుడిశకు చేరాడు. సైకిల్ స్టాండు వేసాడో? లేదో? పరుగున లోపలకు చేరగానే తన కళ్లను తాను నమ్మలేకపోయాడు. జల జలా కన్నీళ్లు కారుతుంటె ఆ ఆదర్శ దంపతులిద్దరికి అంతిమ వీడ్కోలు చెప్పాడు. పెదవులు వణుకుతూండగా,

"ఈ సృష్టిలో వీళ్లు అరుదైన ఆణిముత్యాలు...! భార్యా భర్తల అనురాగానికి నిర్వచనాన్నిచ్చిన మణిపూసలు. భవిష్యత్తులో అరుదైపోతాయి. నాగులూ .. నీ తర్వాత మల్లిని ఒప్పించి మరొక పెళ్లి చేయించమని చెప్పావుగాని, నీతో తాళి కట్టించుకొన్న పుణ్యానికి తన శీలాన్ని మరొకరికి ఫణం పెట్టనంటూ నీకు తోడుగా ప్రయాణం కట్టిన ధన్య జీవి ఆ మల్లిరా.. స్త్రీ లోకానికి నీతి సందేశమిచ్చిన మల్లి కులం కాదు గుణం ముఖ్యమందిరా..! వయసు చిన్నదే ఆదర్శం గొప్పది.." అంటూ వాళ్ల గురించి కడపటి పలుకులు పెదవుల మధ్య నుండి దొర్లాయి. కన్నీళ్లు కార్చటానికి ఆత్మబంధువే అక్కరలేదు, అంతకు మించిన మనసున్న మనిషిగా, చదివింది ఎం.బి.బి.ఎస్ అయినా, తన వృత్తి ధర్మాన్ని పేదల సేవకే అంకితం చేయాలనే ధ్యేయంలో ఆ అరుదైన ఆణిముత్యాలలో తానొక ఆణిముత్యమై నిలచిపోయాడు రఘురాం .





విచిత్ర యథార్థ గాథలు — పులిగడ్డ విశ్వనాథరావు

ప్రథమ ఆణవిక చోరుడు

ప్రముఖ దేశాలన్నీ గోప్యంగా ఇతర దేశాలలో కీలకమైన సమాచారాన్ని సేకరిస్తూనే ఉంటాయి. అలాగే రష్యా కూడా కెనడా, బ్రిటన్, అమెరికా దేశాలు సమిష్టిగా నిర్మించిన అణుబాంబు రహస్యాన్ని కనుగొని, అది కూడా 1949లో అణుబాంబు తయారుచేసి రహస్యంగా ప్రేల్చింది. ఈ వార్త గూఢచారుల ద్వారా అమెరికా ప్రభుత్వానికి తెలియగానే దానికి సంభ్రమాశ్చర్యాలు కలిగాయి. ఆ తర్వాత అణుబాంబు నిర్మాణ కార్యం అతి రహస్యంగా ఉంచాలని అది భావించింది.

1945లో రష్యన్ గూఢచారులకు కెనెడాలో జరుగుతున్న కీలక వైజ్ఞానిక పరిశోధనా ఫలితాలను అందజేస్తున్న కెనాడియన్ ఏజెంట్లను కెనాడియన్ గూఢచారి శాఖ కనుగొనడం జరిగింది. ఆ ఏజెంట్లలో కెనాడియన్ కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యుడు ఫ్రెడ్‌రోస్ కూడా ఉన్నాడు. ఈ ఏజెంట్లను పట్టించడంలో కెనాడాలోని రష్యా రాయబారి కార్యాలయం గుమాస్తా ఇగోర్ గౌజెన్కో ప్రమేయం ఉంది. గౌజెన్కో రష్యన్ దేశస్థుడే. అతడికీ, అతని భార్యకీ అమెరికాలోనే ఉండాలని ఉంది కాని అతణ్ణి రష్యాకు బదిలి చేస్తున్నట్లు ఆదేశాలు వచ్చాయి దాంతో అతడు సెప్టెంబర్ 5, 1945 తేదిన దాదాపు 100 రహస్య పత్రాలను చివరికి తన డైరిని కూడా కెనెడా పోలీసులకి అప్పజెప్పి కెనెడా వైపు ఫిరాయించాడు



రష్యాకు ఆణవిక రహస్యాలను చేరవేసిన బ్రిటిష్ శాస్త్రవేత్త క్లౌస్ ఫుక్స్

ఆ రహస్య పత్రాల మేరకు దర్యాప్తు చేసి ఫ్రెడ్ రోస్‌తో సహా పదిమందిని నిర్బంధించి, కేసులు నడిపి శిక్షలు విధింపజేశారు గౌజెన్కో డైరిలో 'ఎలెక్' అనే మనిషి పేరు కూడా ఉంది అతడు ఇంగ్లీషువాడనీ, కెనెడా నుంచి బ్రిటన్‌కు తిరిగి వెళ్లాడనీ, అతడు అక్కడ ఒక రష్యన్ ఏజెంట్‌ని కలుసుకోబోతున్నాడని కూడా తెలిసింది. అతడు కెనెడాలో అణుబాంబు పరిశోధనకు సంబంధించిన సమాచారంతో బాటు కొద్దిగా యురేనియమ్‌ను కూడా రష్యన్ గూఢచారులకు అందజేశాడని గౌజెన్కో చెప్పాడు ఈ ఎలక్‌ని కనుగొనడానికి కెనెడా గూఢచారి శాఖ బర్ట్, స్పూనర్ అనే ఇద్దరుగూఢచారులను బ్రిటన్‌కు పంపింది అక్కడ వారికి ఎలక్ దొరకలేదు కాని కెనెడాలో జాతీయ పరిశోధనా మండలికి చెందిన మాంట్రియల్ ప్రయోగశాలలో పనిచేసి సెప్టెంబర్ 1945లో బ్రిటన్‌కు తిరిగి వచ్చిన 34 ఏళ్ల నన్‌మే అనే శాస్త్రజ్ఞుడిపై వారికి అనుమానం కలిగింది. ఈ సంగతి సంబంధ బ్రిటిష్ గూఢచారి శాఖ ఎమ్ ఐ 5కి తెలిపారు.

మరి నన్‌మేవే గౌజెన్కో డైరిలో పేర్కొనబడిన ఎలెక్‌గాని ఐతే నన్‌మే రష్యన్ ఏజెంట్‌ని కలుసుకోవాలిగా. ఎమ్ ఐ 5గూఢచారులు అతణ్ణి ఎంత వెంబడించినా రష్యన్ గూఢచారిని కలుసుకోలేదు. చివరికి మార్చి 1946లో అతణ్ణి నిర్బంధించి ప్రశ్నించారు అతడే ఎలెక్ అని ఖాయమయింది. "నేనిదంతా మానవజాతి భద్రతకి తోడ్పడుతుందని చేశాను కాని స్వలాభం కోసం కాదు" అని నేరం ఒప్పుకున్నాడు. కాని నిజానికి అతడు విస్కీ సీసాలలో డాలర్ నోట్లు పెట్టి ఇస్తే తీసుకొనేవాడట. నన్‌మేకి పదేళ్లు కారాగార శిక్ష పడింది కాని 1952లో అతణ్ణి విడిచి పెట్టారు. 1962లో అతడు భార్యతో సహా ఘనాకి వెళ్లిపోయాడు.

ఎలెక్ సందర్భంలోనే గౌజెన్కో డైరిలో "క్లౌస్ ఫుక్స్" అనే పేరు ఉంది దాన్ని కెనెడా గూఢచారులు అప్పుడు అట్టే పట్టించుకోలేదు. ఈ నిర్లక్ష్యానికి వారు తర్వాత పెద్ద మూల్యమే చెల్లించవలసి వచ్చింది. 1949లో రష్యాకు అణుబాంబు రహస్యం తెలిసిపోయిందని స్పష్టమవగానే అమెరికా గూఢచారి శాఖ ఎఫ్ బి. ఐ. తమ మనుషులను అమెరికాలో అన్ని ఆణవిక సంస్థలలో చొప్పించి అక్కడ పనిచేస్తున్న శాస్త్రజ్ఞులు, తదితరుల కార్యకలాపాలను పరిశీలించసాగింది. దాంతో బాటే ఎఫ్ బి. ఐ. గూఢచారులు బ్రిటన్‌కు కూడా వచ్చి అమెరికాలో ఆణవిక సంస్థలలో పనిచేసి తిరిగి వచ్చిన శాస్త్రజ్ఞుల ఆరా తీయసాగింది.

ఈలోగా జర్మనీలో (అప్పటికి జర్మనీలో కొంతభాగం అమెరికా ఆధీనంలో ఉంది.) ఎఫ్. బి. ఐ. కి ఒక ఫైలు చిక్కింది. అది జర్మన్ గూఢచారిశాఖ గెస్టాపో ద్వితీయ ప్రపంచయుద్ధంలో యూదుల నిర్మూలనకు సంబంధించి తయారుచేసిన ఫైలు. దాంట్లో ఒకచోట "క్లౌస్ ఫుక్స్, తత్వ శాస్త్ర విద్యార్థి; పుట్టిన తేది డిసెంబర్ 29, 1911; రసెల్‌షేమ్‌లో" అని ఉంది. అతడు కమ్యూనిస్టు అని కూడా ఉంది. ఎఫ్. బి. ఐ. ఈ వివరాలను సంబంధ బ్రిటిష్ గూఢచారి శాఖ ఎమ్. ఐ. 5కి అందచేసింది. ఎమ్ ఐ. 5 లో గూఢచారి అధికారి సూపరింటిండెంట్ జార్జ్ స్మిత్ అమెరికా నుంచి బ్రిటన్‌కు తిరిగి వచ్చిన శాస్త్రజ్ఞులలో ఫుక్స్ అనే పేరుగలతణ్ణి కనుగొన్నాడు. ఫుక్స్ అప్పుడు హార్వెల్‌లో బ్రిటన్ యొక్క ప్రముఖ ఆణవిక సంస్థలో పనిచేస్తున్నాడు. దేశభద్రతకు ముప్పుతెచ్చి పెట్టగల అటువంటి వ్యక్తి ఆ కీలకమైన సంస్థలో పని చేస్తున్నాడని తెల్సుకొని స్మిత్ ఆరాటం చెంది అతడి గురించి క్షుణ్ణంగా దర్యాప్తు చేశాడు.

1933లో హిట్లర్ అధికారంలోకి వచ్చాక 22 ఏళ్ల వయస్సులో ఫుక్స్ తన జన్మభూమి జర్మనీని విడిచిపెట్టి బ్రిటన్‌కు తరలివచ్చాడు. అతడు మేధావి. 1937లో అతడు గణితిక భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ తీసుకున్నాడు. 1939లో ప్రపంచయుద్ధం మొదలవగా ఫుక్స్ జర్మన్ జాతీయుడవడం వలన అతణ్ణి ఐల్ ఆఫ్ మాన్‌లోను, తర్వాత కెనెడాలోను బందీగా ఉంచారు. కాని ఇతర వైజ్ఞానికుల అభ్యర్థన మేరకు ఎనిమిదినెలల్లో అతణ్ణి విడిచిపెట్టారు.

విడుదలయాక ఫుక్స్ బ్రిటన్‌కి తిరిగి వచ్చి బర్మింఘుం విశ్వవిద్యాలయంలో అణుబాంబు నిర్మాణ కార్యంలో సహాయకుడిగా చేరి వెంటనే ట్యూబ్ అలాయ్స్ డైరెక్టరేట్‌లో అతి గోపనీయమైన పని చేపట్టాడు. యుద్ధం తర్వాత 1947లో అతడికి బ్రిటిష్ పౌరసత్వం లభించింది.

1943లో మాన్‌హాట్టన్‌లో బ్రిటన్, కెనెడా, అమెరికా ఉమ్మడిగా చేపట్టిన అణుబాంబు నిర్మాణ కార్యక్రమంలో పనిచేయడానికి యోగ్యులైన బ్రిటిష్ శాస్త్రజ్ఞుల దళంలో అతణ్ణి కూడా చేర్చారు. మాన్‌హాట్టన్ నుంచి కొంత కాలానికి అతణ్ణి లాస్ అలామాస్‌కు బదిలీ చేశారు. జూలై 16, 1945 తేదిన అలామోగోర్డో వైమానిక స్థావరం వద్ద జరిపిన ప్రథమ

విచిత్ర యథార్థ గాధలు

ప్రయోగాత్మక అణుబాంబు ప్రేలుడుని చూసిన వారిలో ఫుక్స్ ఒకడు

రష్యన్ ప్రభుత్వం ఈలోగా అణుబాంబు రహస్యాన్ని కనుక్కోవడానికి గూఢచారులను, ఏజెంట్లను సంఘటిత పరిచింది. జనరల్ యుకొవ్లేవ్ అనే మనిషిని అమెరికాలో సోవియెట్ వైస్ కవున్సిల్‌గా నియమించింది అతడు చాలా సరదా మనిషి అందరితో చనువుగా వ్యవహరించేవాడు. తాను కమ్యూనిస్ట్ దేశానికి చెందినవాడైనా నిజానికి పాశ్చాత్య దేశాల అభిమానినని చెప్పుకొనేవాడు అసలు అతడు ప్రధాన గూఢచారి. అతడికి రష్యన్ ప్రభుత్వం గూఢచారులను, ఏజెంట్లను నియమించి ఇతర రహస్యాలతో బాటు అణు బాంబు రహస్యాలను కనుగొనే బాధ్యత అప్ప చెప్పింది

యుకొవ్లేవ్ ముందుగా హారిగోల్డ్ అనే మనిషిని న్యూయార్క్‌లో ఏజెంటుగా కుదిర్చాడు. స్విట్జర్లాండ్‌లో జన్మించిన గోల్డ్ అమెరికన్ పౌరసత్వం స్వీకరించి ఒకచక్కెర ఫాక్టరీలో రసాయన శాస్త్రజ్ఞుడిగా పనిచేసేవాడు యుకొవ్లేవ్ గోల్డ్‌ని ఆయుధాల ఇన్‌స్పెక్టర్ జూలియస్ రోసెన్‌బర్గ్‌నీ, అతడి భార్య ఈథెల్ రోసెన్‌బర్గ్‌నీ, జనరల్ ఎలక్ట్రానిక్స్‌లో ఇంజనీరు మార్టన్ సొబెల్‌నీ కలుసుకోమన్నాడు. సొబెల్ కమ్యూనిస్టు. అతడు గోల్డ్‌కి రాకెట్లు, రాడార్ సంబంధ పరిశోధనా సమాచారాన్ని అందించాడు గోల్డ్ దాన్ని యుకొవ్లేవ్‌కి అంద జేశాడు. రోసెన్‌బర్గ్ బావమరిది గ్రీన్‌గ్లాస్ లాస్ అలామాస్‌లో అణుబాంబు కర్మాగారంలో పనిచేసే వాడు. రోసెన్‌బర్గ్ దంపతులు గ్రీన్‌గ్లాస్‌కి ధనాశ చూపెట్టి అణుబాంబు నిర్మాణ రహస్యం రష్యా వద్ద కూడా ఉండటం ప్రపంచ శాంతికి అవసరమని నచ్చజెప్పి తమ వైపుకి తిప్పుకున్నారు దాంతో గ్రీన్‌గ్లాస్ తన కర్మాగారానికి పోత పోయడానికి వచ్చే అణుబాంబు భాగాల రేఖా చిత్రాలను గోల్డ్‌కి అందించ సాగాడు. 1944లో యుకొవ్లేవ్ గోల్డ్‌ని ఫుక్స్‌ని కలుసుకోమని పురమాయించాడు. ఫలానా తేదిన ఫుక్స్ ఫలానా జాగాలో నిన్ను కలుసుకుంటాడని చెప్పి వివరాలు తెలియజేశాడు.


గోల్డ్‌ని కలుసుకోడానికి ఆ తేదిన ఫుక్స్ తన హోటల్ నుంచి బైలుదేరి న్యూయార్క్ సిటీలో భూగర్భ మార్గం గుండా వెళ్లి, ఆవలి వైపు బైటకు వచ్చి ఓవర్‌కోటులోంచి టెన్నిస్ బంతి తీశాడు. అక్కడున్న జనంలో బూడిదరంగు సూటులో ఉన్న ఒక లావుపాటి, గుండ్రటి మొహంగలతను అతడి వైపు తదేకంగా చూడసాగాడు. ఫుక్స్ అతడి వైపు నడిచాడు గోల్డ్ కుడి చేతిలో రెండు చేతితొడుగులు, ఎడమ చేతిలో ఆకుపచ్చ అట్ట గల పుస్తకం ఉన్నాయి ఇద్దరు చేతులు కలిపి అభివాదన చేసుకుని ఒక కాఫీలో కూర్చుని ముమ్ముందు ఎలా కలుసుకునేది చర్చించుకొసాగారు.

కొన్ని వారాల తర్వాత ఫుక్స్ గోల్డ్‌కి అమెరికన్ అణుబాంబు పరిశోధనా సమాచారాన్ని అందించ సాగాడు. గోల్డ్ ఆ సమాచారాన్ని యుకొవ్లేవ్‌కి అప్పజెప్పేవాడు ఫుక్స్ తర్వాత లాస్ అమోస్‌కి బదిలీ అయ్యాడు. గోల్డ్ వినోద పర్యాటకుడిగా అక్కడికి వెళ్లి ఫుక్స్‌ని కలుసుకున్నాడు ఈసారి ఫుక్స్ గోల్డ్‌కి అణుబాంబు నిర్మాణ చివరి దశ వివరాలన్నీ అంద జేశాడు. యుకొవ్లేవ్, గోల్డ్‌ల ఆనందానికి అవధులు లేవు. ఐతే ఈలోగా గౌజెన్కో ఫిరాయింపు వలన కెనెడాలో రష్యన్ గూఢచారి వ్యవస్థకి పెద్ద దెబ్బ తగిలింది

1946లో ఫుక్స్ తిరిగివచ్చాడు. తిరిగి వచ్చి కూడా అతడు రష్యన్ గూఢచారులను కలుసుకుని బ్రిటిష్ అణవిక పరిశోధనా సమాచారాన్ని అందజేశాడు. అప్పుడు ఫుక్స్ హార్వెల్‌లో బ్రిటన్‌లో ముఖ్య అణవిక సంస్థలో పనిచేస్తున్నాడు.

బ్రిటిష్ గూఢచారి సంస్థ ఎమ్. ఐ. 5అధికారి ఇన్స్‌పెక్టర్ స్మిత్ ఫుక్స్‌ని పిలిచి ప్రశ్నించాడు ఫుక్స్ తననేరాన్ని ఒప్పుకుంటూ ధనాశ కోసం తాను దేశద్రోహం చేయలేదని , కమ్యూనిజమ్ పట్ల తన విధేయతను ప్రకటించడానికి అణుబాంబు రహస్యం రష్యాకు చేరవేశానని చెప్పాడు అయితే అతడు డబ్బు పుచ్చుకున్నట్లు రుజువయింది దాంతో 14 ఏళ్ల కారాగార శిక్ష విధించబడింది. ఫుక్స్ నిరాడంబర మనిషి తన పనిలోనే ఎప్పుడూ మునిగితేలేవాడు. అయి తే అతిగా మద్యపానం చేసేవాడు. కమ్యూనిస్ట్‌గా అతడు అమెరికాకు వెళ్లక మునుపటి నుంచే, రష్యన్ గూఢచారులతో సంబంధం ఏర్పర్చు కున్నాడట. □

ఇద్దరూ ఉద్యోగస్తులైతే!....



శ్రీ శివకుమార్, శ్రీమతి కమలకుమారి

"కోరికలు గుఱ్ఱాల్లాంటివి!"

"ప్రతి మనిషికీ కోరిక లుంటాయి! వాటిని తీర్చుకోడానికి ఆర్థికస్తోమత కూడా ఉండాలి. ఆ కోరికలకు అంతుండదు. భార్యాభర్త లిద్దరూ ఉద్యోగస్తులైతే అన్నీ కాకపోయినా కొన్ని కోరికలను తీర్చుకోడానికి అవకాశం ఉంటుంది. కాస్తో కూస్తో వెనవేసుకో డానికీ కుదురుతుంది. ఉదాహరణకి మేమే ఉన్నాం! నేనొక్కడినే ఉద్యోగం చేస్తున్నప్పుడు అప్పులపాలయ్యాను. నా శ్రీమతి కూడా ఉద్యోగం చేయడం మొదలెట్టిం తరువాత ఆ అప్పులన్నీ తీర్చేసి, మా గృహానికి కావలసిన నిత్యావసర వస్తువులతో పాటు హైదరాబాద్‌లో చిన్న ప్లాట్ కూడా కొనుక్కున్నాము!" అన్నారు ఇసుకపల్లి శివకుమార్.

యూనివర్సల్ లగేజ్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్‌లో విజయవాడ బ్రాంచి మేనేజర్‌గా పని చేస్తున్నారు శివకుమార్. ఆయన శ్రీమతి కమలకుమారి సౌత్ సెంట్రల్ రైల్వేస్‌లో రిజర్వేషన్స్ క్లర్క్‌గా పని చేస్తున్నారు. "చేసే ఉద్యోగం మంచిదేకానీ శలవలు లేవు. షిఫ్ట్ సిస్టమ్. ఏదో కొన్ని పండగలకు తప్ప మాకు ఆదివారాలు, సెకండ్ సాటర్‌డేస్ లేవు. రిజర్వేషన్స్ పబ్లిక్‌తోటి డీలింగ్ కాబట్టి కాస్త కష్టంగా కూడా ఉంటుంది. రోజుకి ఎనిమిది గంటలు చేసే డ్యూటీలో ఎంతో ఓర్పుతో అడిగిన వారి ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ, రిజర్వేషన్స్ ఇస్తూ, డబ్బు విషయంలో జాగ్రత్తపడుతూ సీటుకి అతుక్కుపోయి అష్టావధానం చెయ్యాల్సిందే! నేను చేసే ఉద్యోగంలో ఈ ప్రాబ్లమ్స్ ఉన్నా సర్దుకు పోతూనే ఉన్నాను" అన్నారు శ్రీమతి కమల కుమారి!

"అలిసిపోయి ఇంటికి వచ్చిన భార్యమీద అజమాయిషీ చేయడం మంచి పద్ధతి కాదండి! అలాంటి పరిస్థితులు ఉద్యోగం చేసే భార్యాభర్తల మధ్య తలఎత్తితే అనేక చికాకులు-ఎడమోహం, పెడమోహం అవుతుంది. సుఖశాంతులుండవు భార్యాభర్తల్లో ఎక్కువ తక్కువలకు తావివ్వకుండా సమానంగా ఉన్న నాడు ఆ సంసారంలో అలుపు సొలుపులకు ఆస్కారం ఉండదు మాది ఆ కోవకు చెందిన దాంపత్యం!" అన్నారు శివకుమార్.


ఈ అన్యోన్య దంపతులకు ఒక కుమారుడు "మా బాబుని హైదరాబాద్‌లో తాత గారింట ఉంచాము కారణం మా ఉద్యోగాలే! ఇద్దరం ఉద్యోగాలకి వెళితే చంటివాణ్ణి చూస్తే వారుండరు. కాస్త ఎదిగే దాకా వాణ్ణి హైదరాబాద్‌లోనే ఉంచాలనుకుంటున్నాము. వాడి ప్రేమానురాగాలు దూరమయ్యాయన్నదే మాకు బాధ అయినా మా బాబు భవిష్యత్తు కోసమే మా ప్రాకులాట కాబట్టి సర్దుకు పోతున్నాము" అనే శ్రీమతి కమల కుమారి తీరిక దొరికితే కథలూ, కవితలూ రాస్తూ ఉంటారుట!

"కేవలం రాయడం వరకే వాటిని నేనే పత్రికలకి పోస్ట్ చేస్తాను. కొన్ని అచ్చయ్యాయి కూడా.... ఆవిడని మంచి రచయిత్రిగా చూడాలని నా కోరిక" అన్నారు శివకుమార్!

"ఆవిడ పెద్ద రచయిత్రి అయితే వంటా వార్పు కూడా మీరే చూడాలి!" అన్నాను!

"అదేమిటో నండీ సరిగ్గా ఆఫీసుకు వెళ్ళే టైమ్‌లోనే ఎవరో ఒకరు చుట్టం చూపుగా వస్తారు! శలవు పెట్టడానికి కుదరదు. వారితో మాట్లాడటానికా టైమ్ ఉండదు. పోనీ వారు మా బాధ అర్థం చేసుకుంటారా అంటే. "పెద్ద ఉద్యోగం వెలగబెడుతోందిలే!" అన్న సూటి పోటి మాటలు ఎదురవుతాయి! ఈ విషయం ఒక్కటే నాకు బాధాకరంగా ఉంది!" అన్న శ్రీమతి కమలకుమారి బాధను అపార్థం చేసుకోకుండా అర్థం చేసుకోడానికి ప్రయత్నించాలి!- చుట్టాలు!

-కృష్ణాజీ



సీరియల్

వసంతగానం

దేవినేని ఉష

(గత సంచిక తరువాయి)

అను భయపడినట్టుగా రాంబాబు మళ్ళీ కనిపించలేదు. మండే హృదయానికి తొలకరిజల్లులా కృష్ణ వచ్చాడు. తల్లీ, తండ్రీ అక్కలు, బావలు వెళ్ళి మాలతికి పసుపు, కుంకుమ పెట్టి వచ్చారని చెప్పాడు. అతని మొహం సంతోషంతో కనబడుతోంది. ఆ సాయంత్రం బ్యాంక్ దగ్గరకు వస్తానని చెప్పి అను కంపెనీ వద్ద దిగిపోయింది. కృష్ణ బ్యాంక్‌కు వెళ్ళిపోయాడు.

కాలం గడచిపోసాగిం జనవరి మాసం వచ్చేసింది. అను జీతం బాగా వెనకేసుకుని మళ్ళీ బంగారం కొనుక్కుంది. రాంబాబు ఆమెకు మళ్ళీ కనిపించలేదు. కృష్ణ వైశాఖమాసం కోసం ఎదురు చూడసాగాడు. ఎందుకంటే ఆ మాసం పెళ్ళి పెట్టబోతున్నట్టుగా సుబ్బారావుగారు కృష్ణకు లెటర్ వ్రాసారు. అతడు సంక్రాంతికి కూడా ఇంటికి వెళ్ళివచ్చాడు. అను ఇంటికి లెటర్ వ్రాయలేదు. మంచో, చెడో ఇలా ఉండిపోవటమే ఉత్తమం అనుకుంది. కృష్ణ మారేజ్‌కి కమలను తీసుకుని మద్రాస్ వెళ్ళాలని నిశ్చయించుకుంది. కమలకూడా అంగీకరించింది.

సంక్రాంతికి ఇంటికి వెళ్ళి వచ్చాకా కృష్ణ ఫోన్ చేసాడు కానీ అనుని కలవలేదు. వారం రోజులు గడచిపోయాయి.

అను ఇక ఉండబట్టలేక ఆ సాయంత్రం కృష్ణ ఇంటికి వచ్చింది. అను హాస్టల్‌లో జేరాకా అతని ఇంటికి తిరిగి రావటం మళ్ళీ ఇప్పుడే. ఆమె బస్‌లో ఉండగానే సన్నగా వర్షం మొదలయింది. ఆ జల్లులోనే బస్ దిగి కృష్ణ ఇంటికి వచ్చింది. వర్షం పడుతుండటంతో అందరు ఇళ్ళలో ఉన్నారు. అను సరాసరి కృష్ణ రూమ్ దగ్గరకు వచ్చింది. తలుపు దగ్గరగా వేసి ఉంది. తోయగానే తెరుచుకుంది.

అనుని చూడగానే కృష్ణ ఆశ్చర్యపోయాడు.

"ఏమిటి అనూ ఇలా వచ్చావు? కనీసం వస్తున్నట్టు ఫోన్ అయినా చేయలేదే"? ఆశ్చర్యపోయాడు.

అతడు ట్రాన్సిస్టర్ ఒడిలో పెట్టుకుని పడుకుని ఉన్నాడు. ఈ సారి మాలతి ఎడ్రెస్ తెచ్చాడు. ఆమెకు లెటర్ రాయాలని ఆలోచిస్తున్నాడు.

"ఏమో ! మిమ్మల్ని చూసి చాలా రోజులయిందిగా! రావాలనిపించింది వచ్చాను" అను కుర్చీలో కూర్చుంది.

జరిగిన కథ–4: మాలతిని చూడటానికి పెళ్ళి చూపులకై మద్రాసు వెళ్ళుతాడు కృష్ణ. కృష్ణ, మాలతి ఒకరినొకరు నచ్చారు. హైదరాబాదుకు తిరుగు ప్రయాణంలో అను పరిచయమైంది కృష్ణకి. రాంబాబు చేతిలో నుండి తప్పించుకొని వచ్చి కృష్ణ ఆశ్రయం కోరింది అను. ఆమెను ఒక వర్కింగ్ ఉమెన్ హాస్టల్లో చేర్పించి ఆమె డబ్బుతో ఆమెకు గవర్నమెంట్ జాబ్ ఇప్పిస్తాడు కృష్ణ.

కృష్ణ కాసేపు ఏవో కంపెనీలో విషయాలు అడిగాడు. కాసేపు మాలతి కబుర్లు చెప్పాడు. బైట వర్షం పెద్దదయిపోయింది.

"అయ్యో! నేను వెళ్ళటం ఎలా"? అను కంగారుపడింది. "వర్షం తగ్గాకా నేను వచ్చి దిగబెడతాను, కంగారు పడకు" కృష్ణ అన్నాడు.

"ఆ రాంబాబు మళ్ళీ కనిపించ లేదుగా"? అన్నాడు. "లేదు" తలూపింది

"అసలు రాంబాబు నీకు ఏమవుతాడు అనూ"? చెప్పదని తెలిసినా కుతూహలంగా అడిగాడు.

అను వదనం మ్లానమయింది.

"కృష్ణగారూ! ఇంత సాయం చేసిన మీనుంచి నా జీవిత రహస్యాలు దాచాను. మీరు వివాహితులు అయితే మనమధ్య ఈ స్నేహం ఇలా ఉండకపోవచ్చు. ఎందుకంటే మీ భార్య మెంటాలిటీ ఎలా ఉంటుందో మనకు తెలీదు కదా! నా గుండెలో ఇన్నాళ్ళుగా గూడు కట్టిన అగ్నిపర్వతాన్ని ఈ రోజు మీ ముందు ఉంచుతాను" వణికే కంఠంతో అంది.

కృష్ణ ఆశ్చర్య పోయాడు. "అనూ! మనసుకు మించిన వేదన మనిషిలో ఉండకూడదు చెప్పేయి" అన్నాడు.

కిటికీలో నుండి ధారాపాతంగా కురుస్తున్న వర్షం చూస్తూ అను చెప్పసాగింది....

"మా అమ్మా, నాన్నా ప్రేమించి పెళ్ళి చేసుకున్నారట. నాన్న గారి కోసం అమ్మ ఉన్న ఒక్కగా నొక్క అన్నయ్యను వదులుకుని వచ్చేసిందట. మా నాన్న గారికి అప్పట్లో చిన్న జాబే అయినా తరువాత, తరువాత ప్రమోషన్స్ వచ్చి ఇప్పటికి మానేజింగ్ డైరక్టర్ అయ్యారు. అమ్మా, నాన్నకు నలుగురు మగపిల్లలు పుట్టాకా చివరకు నేను పుట్టాను. నేనంటే ఎంతో ప్రేమ ఇంట్లో అందరికీ. ఆడింది ఆట, పాడింది పాటగా నన్ను పెంచారు. అన్నం తిన్న కంచం కడిగే పని కూడా లేదు. నలుగురు అన్నయ్యలు కూడా నన్ను ప్రేమగా చూసేవాళ్ళు. మా చిన్నతనం అంతా వేరే వేరే ఊళ్ళలో నాన్న జాబ్ మూలంగా గడిచి పోయింది. పెద్దన్నయ్యల చదువులు పూర్తి అయ్యాయి. ఒకన్నయ్య కర్నూలులోనూ, మరో అన్నయ్య గుంటూరు లోను జాబ్స్ చేస్తున్నారు. నా పెళ్ళి అయితే గానీ వాళ్ళు పెళ్ళి చేసుకోమని పట్టుపట్టారు. నేనేమో బి. ఎ పూర్తి కానిదే పెళ్ళి వద్దని మొండి కేశాను. దాంతో మా ఇంట్లో ఇంతవరకూ ఏ శుభకార్యమూ కాలేదు. మానాన్నగారు జాబ్ చివరిదశలో ఉన్నారు. ప్రస్తుతం విజయవాడ దగ్గరతో ఉన్న నూజివీడులో ఉంటున్నారు. మూడో అన్నయ్య వైజాగ్‌లో ఎమ్. కామ్ చేస్తున్నాడు. నాలుగో అన్నయ్య గుంటూరులో బి. టెక్ చదువుతున్నాడు.

నేను నూజివీడు కాలేజీలోనే ఇంటర్ పూర్తి చేసాను. అదే కాలేజీలో డిగ్రీలో చేరాను. బాగా చలాకీగా ఉండేదాన్ని. స్నేహానికి ఆడా, మగా బేధం లేకుండా మాట్లాడేదాన్ని. మగపిల్లలను చూడగానే సిగ్గుపడి పోతూ వంకర్లు తిరుగుతూ మాట్లాడటం అంటే నాకు అసహ్యం. ధైర్యంగా, నిజాయితీగా మాట్లాడే దాన్ని మగవాళ్ళతో.

ఇక్కడ మా అమ్మ సంగతి కొంత చెప్పాలి. మా అమ్మ అన్నయ్య పట్టుదలతో మా ఇంటికి ఎప్పుడు రాలేదు. కానీ ఆ ఊళ్ళోనే మా అమ్మకు వరసైన అన్న ఒకాయన ఉన్నాడు. వాళ్ళ అబ్బాయి సుధాకర్ మా కాలేజీలోనే నా క్లాస్ మేట్. అతను పెద్ద విలనే అని చెప్పుకుంటారు. మా కాలేజీలో అతను చాలామంది అమ్మాయిలతో నడిపిన వ్యవహారాలు నాకూ తెలుసు. అందంగా ఉంటాడు. డబ్బు ఉంది. అందుకే అందరూ అతని వలలో పడేవాళ్ళు. నాకు మాత్రం ఎందుకో అతన్ని చూస్తే ఇష్టం అనిపించేది కాదు. అయినా అతనితో ఏదైనా అవసరం అయితే నిస్సంకోచంగా మాట్లాడేదాన్ని. కాలేజీలో అందరూ "మీ బావ"! అంటూ ఎగతాళి చేసేవాళ్ళు. నేను పట్టించుకునేదాన్ని కాదు.

బి. ఎ. సెకండియర్‌లో ఉండగా ఒకసారి ఒక పత్రికలో కలం స్నేహం గురించి చదివాను. సరదాగా ఉంటుందనిపించి నేనూ నా ఎడ్రస్ ఇచ్చాను.

కాలేజీలో దీప అని ఒకామె నాకు బెస్ట్ ఫ్రెండ్. వాళ్ళనాన్న మెడికల్ రిప్రజెంటెటివ్. ఆయన ఎప్పుడూ ఇంట్లో ఉండేవాడు కాదు. వారిది స్వంత ఇల్లు. దీప ఒక్కతే ఆయనకు సంతానం. దీప తల్లి మేం ఇంటర్‌లో ఉన్నప్పుడు చచ్చిపోయింది. నేను శలవు రోజున దీప ఇంట్లో కూర్చుని ఆమెకు కాలక్షేపం

చేసేదాన్ని నాకుఇంట్లో మరో ఆడపిల్ల తోడు లేనందుకు, గారాబంచేతా నన్ను ఇంట్లో ఎవరూ ఏమనేవారు కాదు నా ఎడ్రెస్ తరువాత నేను పంపిన పత్రికలో పడింది. దీపకు చూపించాను. కలం స్నేహం పట్ల తనూ ఇంట్రస్ట్ చూపించింది.

నా ఎడ్రెస్ పడిన ఒక నెల రోజులకు నా కొక లెటర్ వచ్చింది. ఆ రోజు సమయానికి నేను ఇంట్లోనే ఉన్నాను. లేకుంటే అది ఏ అన్నయ్యో, అమ్మో విప్పి చదివేసేవారు.

లెటర్ చదివాను అది హైదరాబాద్ నుండి వచ్చింది. ఎవరో రాంబాబు అట. నా అభిరుచులు, పేరు అతనికి బాగా నచ్చాయట. స్నేహం తన ప్రాణమనీ, నాతో కలం స్నేహం కోరుతున్నట్టు రాసాడు.

నేను సందిగ్ధంలో పడ్డాను. కలం స్నేహం అంటే ఆడపిల్లలు రాస్తారనుకున్నాను . కానీ మగవాడి నుండి లెటర్ వచ్చింది నేను జవాబు వ్రాస్తే అతను మళ్ళీ వ్రాస్తాడు. ఇది ఇంట్లో తెలిస్తే వద్దని తిడతారు. ఏం చేయాలో తోచక ఆ లెటర్ దీపకు చూపించాను. దీప చదివింది

"పోనీ లెటర్ వ్రాయవే. ఎప్పుడు వద్దనుకుంటే అప్పుడు మానేద్దువుగాని" సలహా ఇచ్చింది.

'అమ్మో ! ఇంట్లో తెలిసిందంటే ఊరుకోరు " భయంగా అన్నాను.

"పోనీ మా ఎడ్రస్ ఇవ్వు. ఏం పోయింది"? దీప చాలా తేలిగ్గా అనేసింది. వాళ్ళ డాడీ ఎక్కువగా ఉండడు . ఉన్నా ఆయన ఇంటి విషయాలు ఎక్కువగా పట్టించు కోడు ఉన్న కొన్ని రోజులలో కూతురుకు కావలసిన సౌకర్యాలు అన్నీ అమర్చే ధ్యాసలో ఉంటాడు.

నిజానికి నాకూ పెన్ ఫ్రెండ్‌షిప్ అంటే చాలా ఉబలాటంగా ఉంది. అందుకే దీప ఎడ్రస్ ఇస్తూ ఆ రాంబాబుకు జవాబు వ్రాశాను.

అతను రిప్లై ఇచ్చాడు దాన్ని దీప ఇంట్లో కూర్చుని ఇద్దరం కలిసి చదివే వాళ్ళం . తిరిగి ఇద్దరం ఏం వ్రాయాలో ఆలోచించుకుని జవాబు వ్రాసే వాళ్ళం అతను చాలా భావుకుడు గండిపేట అందాలను, టాంక్ బండ్ చల్లగాలినీ , బిర్లా మందిర్ సౌజన్యతను ఎంతో ఆహ్లాదంగా వర్ణించి వ్రాసేవాడు అతని లెటర్ తప్పు పట్టాల్సిన మాట ఏదీ ఉండేది కాదు మేం మా కాలేజి గురించి, మామిడి తోటల గురించి వ్రాసే వాళ్ళం.

అలా మా పెన్ ఫ్రెండ్ షిప్ పెరగసాగింది మేమంతా సెకండియర్ నుండి ఫైనలియర్‌లోకి వచ్చాం. దీప వాళ్ళ బజారులోనే సుధాకర్ ఇల్లు ఉంది బంధువులని తెలిసినా నే నెప్పుడూ వాళ్ళ ఇంటికి వెళ్ళేదాన్ని కాదు నేనే కాదు మా ఇంట్లో ఎవరూ వాళ్ళ ఇంటికి వెళ్ళే వారు కాదు ఏదైనా శుభకార్యానికి పిలిస్తే వెళ్ళేవారు. అంతే .

రాంబాబు లెటర్ వ్రాసాడు. తను ఏదో పనిమీద విజయవాడ వస్తున్నాననీ మీరు రమ్మంటే అలానే నూజివీడు దీప ఇంటికి వస్తానని నాకు భయం వేసింది అయినా దీప సలహాపై అతన్ని దీప ఇంటికి ఆహ్వానించాను. అంత చక్కని లెటర్స్ వ్రాసే అతనెలా ఉంటాడా అన్న కుతూహలంతో నేనా పని చేశాను అతను వస్తానన్న టైమ్‌కు దీప ఇంట్లో రెడీగా కూర్చున్నాం. దీప టీ అట్టే పెట్టింది

రాంబాబు చెప్పిన టైమ్‌కే వచ్చాడు మనిషి బాగానే ఉన్నాడు మాటకూడా చక్కగా మాట్లాడాడు దీప ఇంట్లో ఉన్న స్వీట్స్ పెట్టి టీ ఇచ్చాం. వద్దనక తీసుకున్నాడు.

రెండుగంటలు సరదాగా మాట్లాడుకున్నాం . అతను వెళ్ళిపోయాడు తిరిగి లెటర్స్ సాగాయి. అలా బి ఎ. ఫైనలియర్ ఒక ఆరు నెలలు జరిగేవరకూ మా పెన్ ఫ్రెండ్‌షిప్ దివ్యంగా సాగి పోయింది. ఈ లోగా రాంబాబు రెండు మూడు సార్లు నూజివీడు దీప ఇంటికి వచ్చాడు అతని కలుపుగోలు తనం చూసి దీప తండ్రి అతను తమ ఇంటికి వచ్చినా అపార్థం చేసుకునే వాడు కాదు." "బెస్ట్ ఫ్రెండ్"! అంటూ అతన్ని ఒకటి రెండు రోజులు తమ ఇంట్లో ఉంచుకునే వాడు. రాంబాబు నాతో ఏరోజూ అతిగా ప్రవర్తించలేదు అంతే కాదు మా ఇద్దరికీ మధ్య ఏనాడు ఎటువంటి ప్రేమ సంభాషణ రాలేదు.

ఫైనలియర్ పరీక్షలు దగ్గర పడుతున్నాయి. మరో రెండు నెలల్లో పరీక్షలు వచ్చేస్తున్నాయి నా పరీక్షలు కాగానే నాకూ, అన్నయ్యలకు పెళ్ళి చేయాలని మా నాన్న ప్లాన్ వేస్తున్నారు నా పెళ్ళికి రాంబాబును ఆహ్వానించి, అప్పుడు అతని



వసంతగీతం

గురించి ఇంట్లో వాళ్లకు చెప్పాలని నిర్ణయించుకున్నాను.

ఆ రోజు దీప కాలేజీకి రాలేదు. కాలేజీ వదిలాకా నేను ఒక్కదాన్నే వస్తున్నాను. అప్పుడు సుధాకర్ పిలిచాడు.

"ఏమిటి?" అని ప్రశ్నించాను. మేం బంధువులం అనీ అందరికీ తెలుసు కాబట్టి మమ్మల్ని ఎవరూ పట్టించుకోలేదు. అందరూ ముందుకు వెళ్ళిపోయారు. మేమిద్దరం చివరగా మిగిలిపోయాం.

"అనూ! అయినవాడిని దూరంగా ఉంచడం నీకు న్యాయమేనా?" చిలిపిగా కన్నుగీటి అడిగాడు. నా మొహం ఎర్రబడింది.

"సుధాకర్! నువ్వేం మాట్లాడుతున్నావో నీకు తెలుస్తోందా?" ఆగ్రహంగా అడిగాను.

"తెలియకపోవటానికి నేను తాగలేదు. ఒక్కసారి ఈ దీనుడ్ని దయతలచవా?"

అతని భావం నాకు అర్థం అయిపోయింది.

"మరి మాట్లాడకు" అసహ్యంగా అన్నాను.

"నన్ను కాదంటే క్లయిమాక్స్ వచ్చేస్తుంది నీ ప్రేమ కథ" వెకిలిగా నవ్వాడు.

నాకు అయోమయంగా అనిపించింది. "నా ప్రేమ కథ ఏమిటి?" అడిగాను.

"అదే ఆ హైదరాబాద్ వాడు రావటం, మీరు దీప ఇంట్లో రహస్యంగా కలుసుకోవడం అదంతా మీ ఇంట్లో చెప్పేస్తాను."

నాకు పట్టరాని ఆవేశం వచ్చింది. కోపాన్ని అదిమి పెడుతూ "అయితే ఇప్పుడేం అంటావు?" అడిగాను.

"ఒక్కరోజు నువ్వు నాతో గడిపితే".... అతని మాటలు పూర్తి కాలేదు.

"షటప్ రాస్కెల్. నువ్వు మనిషివా? పశువ్వా? ఎంత మంది జీవితాలు నాశనం చేసావో! చివరకు నన్ను అంత మాట అంటావా?" ఆవేశంతో తిట్టాను. రోడ్డున నడిచేవాళ్ళు మా వంక చూడసాగారు.

"చూడు ఇటువంటి బుద్ధిలేని మాటలు మరెప్పుడూ మాట్లాడకు. మైండిట్!" ఆవేశంతో, వణుకుతున్న కంఠంతో వార్నింగ్ ఇచ్చి వడివడిగా ముందుకు వచ్చేసాను. నిప్పులు కక్కే కళ్ళతో చూస్తూ అతను వెనుకనే నిలబడిపోయాడు.

* * * * *

వారం రోజులు మామూలుగా గడచిపోయాయి. సుధాకర్ కాలేజీలో కనబడినా నన్నేం అనేవాడు కాదు. కానీ అతని విషం చిందే కళ్ళను నేను గమనించేదాన్ని. చూసీ చూడనట్టుగా ఉండేదాన్ని. అతని సంగతి దీపకు చెప్పాను. "లోఫర్" అయినా వాడేం చేస్తాడు. ఏదో వాడి వలలో పడే ఆడదానితో గడుపుతాడు అంతే," అంటూ తీసిపారేసింది.

ఆ రోజు సాయంత్రం మా పెద్దన్నయ్య కర్నూలు నుండి పది రోజులు శలవు పెట్టి వచ్చాడు. తనకు కామెర్లు అయిందని చెప్పాడు. అందరం కంగారు పడ్డాం. అన్నయ్యను కంటికి రెప్పలా చూసుకున్నాం. అన్నయ్య మరో పది రోజులు శలవు పొడిగిస్తూ లీవ్ లెటర్ పోస్ట్ చేసాడు. అస్తమానం ఇంట్లో కూర్చోలేక రోజూ కాసేపు బైటకు వెళ్ళసాగాడు. ఆ రోజు కూడా అలా వెళ్ళాడు. నేను నా గదిలో కూర్చుని నవల చదువుకుంటున్నాను.

చీకటి పడిపోయింది. టైమ్ ఏడుగంటలు దాటిపోయింది. నేను మంచి సస్పెన్స్‌లో ఉన్నాను. అమ్మ లోపలెక్కడో ఉంది.

"అమ్మా!" అని పిలుస్తూ అన్నయ్య నా గదిలోకి వచ్చాడు. అతని కంఠం కొత్తగా, చాలా ఆగ్రహంగా అనిపించింది.

"ఏమిటి అన్నయ్యా!" మంచి సస్పెన్స్‌లో నవల మూసి వేసినందుకు విసుగ్గా అడిగాను.

అంతే! నా చెంప పేలిపోయింది. వీపు పైన కూడా దెబ్బలు పడసాగినయి.

అనుకోని దుశ్చర్యకు నేను అప్రతిభురాలినయి కనీసం అన్నయ్య చేతుల నుండి తప్పించుకోవాలన్న ధ్యాస కూడా లేకుండా అలా ఉండిపోయాను. కాసేపటికి తేరుకున్నాను.

"వదులు ఏమిటిది?" అన్నయ్యని తోసేసాను.

"ఎవడే ఆ రాంబాబు? వాడికీ, నీకు ఏమిటి సంబంధం? ఎంత కాలం నుండి ఈ నాటకం ఆడుతున్నావు?" అంటూ అన్నయ్య నోటికి వచ్చినట్టు తిట్టసాగాడు.

అవమానంతో నా గుండె దహించుకుపోయింది.

"అన్నయ్యా! మర్యాదగా మాట్లాడు" అరిచాను. మళ్ళీ నా చెంపలు వాయించాడు. ఈ రగడకు అమ్మ పరిగెత్తుకు వచ్చింది.

"ఏమిటిరా?" కోపంగా కొడుకును అడిగింది.

"ఏమిటీ? దీన్ని గారాం చేసి నెత్తిన ఎక్కించుకున్నారు. ఇదేమో చల్లగా గోతులు తీస్తోంది. ఎవడితో నే రామాయణం సాగిస్తోంది. చివరకు పోయేది మన పరువే" కోపంగా అరిచాడు.

అమ్మ మొహం తెల్లగా పాలిపోయింది.


"నిజమేనేరా?" అదురుతున్న పెదవులతో అడిగింది.


"అవునమ్మా! ఇదిగో చూడు" అంటూ ఉత్తరాల కట్ట అమ్మకిచ్చాడు. అన్నయ్య బైటకు వెళ్ళిపోయాడు.

అవన్నీ రాంబాబు వ్రాసినవే. దీప ఇంట్లో దాచాను. అసలు అన్నయ్యకు ఈ సంగతి ఎవరు చెప్పారు? ఉత్తరాలు దీప అన్నయ్యకు ఎలా ఇచ్చింది? అనుకున్నాను. అమ్మ వాటిలో కొన్ని చదివి తల కొట్టుకుంది.

ఆ లెటర్‌లో అశ్లీలం ఏమీ లేదు కాబట్టి నేను భయపడలేదు.

"ఈ స్నేహాలేమిటి? ఈ ఉత్తరాలేమిటి? బైటకు అల్లరి పడితే నీ బ్రతుకు ఏమవుతుంది? ఒక్క ఆడపిల్లవని అపురూపంగా పెంచినందుకు బుద్ధి చెప్పావు"





అంటూ అమ్మ కళ్ళనీళ్ళు పెట్టుకుంది.

"ఏమీ లేనిదాన్ని వీళ్ళ ఊహాగానంతో వక్రంగా చిత్రిస్తున్నందుకు నాకు చిరాకు కలిగింది. అయినా నోరెత్తకమౌనంగా ఉండిపోయాను.

"ఇదుగో అనూ! ఇప్పుడే చెప్తున్నాను. ఈ స్నేహాలు తప్పు. ఇక అతనికి లెటర్స్ వ్రాయకు" అమ్మ గట్టిగా హెచ్చరించింది.

"అందులో ఏం తప్పు ఉందమ్మా?" మెల్లగా అడిగాను.

"లెటర్‌లో తప్పేంలేదమ్మా! కానీ నీ బ్రతుకులో తప్పుడు మచ్చ పెరిగిపోతుంది. నీకున్న మగ స్నేహం గురించే అందరికీ తెలుస్తుంది కానీ అది ఎటువంటి స్నేహమో ఎవరూ గమనించరుగా! ప్రేమ అంటూ అయిన వారినందరినీ విరోధం చేసుకుని నేనూ, మీ నాన్న ఎలిగాకుల్లా బ్రతుకుతున్నాం. నీకు అటువంటి గతి రాకూడదు. అన్నలకు, నాన్నకు విరోధం తెచ్చిపెట్టే పనులు చేయకు. అతని పైన నీకు పెళ్ళి చేసుకునే ఉద్దేశ్యం ఉంటే నేనేం చేయలేను?"

"అమ్మా!" కోపంగా అరిచాను."నాకు అతడితో ఒట్టి స్నేహం తప్ప మరేం లేదు" అన్నాను.

"మరి అయితే ఒట్టిగా అతనికి లెటర్స్ వ్రాయడం, అందరికీ కోపం తెప్పించడం ఎందుకు? మానేయ్!" అమ్మ సలహా ఇచ్చింది.

నేనేం జవాబివ్వలేదు. ఆ రాత్రి నేను భోజనం చేయకనే పడుకున్నాను.

నాన్నగారు వచ్చాకా అమ్మా, అన్నయ్య వరండాలో నాన్న దగ్గర జేరి గుసగుసల్తో ఇదంతా చెప్పారు.

"నాన్నగారూ! ఇప్పటికే బైటకు తెలిసిపోయింది. దాని పరీక్షలు అయ్యేసరికి సంబంధం రెడీ చేసేయండి. పరీక్షలు కాగానే చేసేద్దాం" అన్నయ్య కంఠం తగ్గించి మెల్లగా చెప్పినప్పటికీ నాకు వినబడింది. వాళ్ళు ముగ్గురూ కలసి నన్ను వేరు చేసి నేనేదో ఘోరమైన తప్పు చేసినట్టు అలా గుసగుసల్తో చెప్పుకుంటూంటే నాకు చాలా బాధ కలిగింది.

ఇప్పటికే ఈ సంగతి బైటకు తెలిసిపోయిందనంటున్నాడు అన్నయ్య. ఇప్పటి వరకూ నాకూ దీపకే తెలుసు. దీప ఎవరికీ చెప్పదు. నాకా నమ్మకం ఉంది. అన్నయ్యకు ఎవరు చెప్పారు. ఆలోచించాను. కాసేపటికి ఆరోజు సుధాకర్ బెదిరింపు గుర్తు వచ్చింది. ఇది అతని పనే అయి ఉంటుంది. నేను అతన్ని కాదన్నానని కక్షతో అన్నయ్యతో చెప్పి ఉంటాడు. తన కోరిక కాదంటే అందరికి తన ఫ్రెన్‌ఫ్రెండ్ మాట చెప్పేస్తానని బెదిరించాడు. అన్నంత పనీ చేస్తాడన్న మాట దర్టీ వెధవ! తిట్టుకున్నాను. ఆ రాత్రంతా మానసికమైన బాధ అంటే ఏమిటో అనుభవపూర్వకంగా తెలుసుకున్నాను.

మర్నాడు ఉదయం లేచాను. నాన్నగారు చాలా కఠినంగా నన్ను హెచ్చరించారు. రాంబాబుకు లెటర్స్ వ్రాయవద్దని. ఆయన ఎప్పుడూ అలా మాట్లాడలేదు.

"అది కాదు నాన్నా! అసలు అందులో ఏ తప్పూ లేదు" అంటూ నాన్న అయినా అర్థం చేసుకుంటారని చెప్పబోయాను.


"అనూ! ఇక అవన్నీ అనవసరం. అతనికి నువ్వు లెటర్స్ వ్రాయవద్దు. అంతే!" అంటూ వెళ్ళిపోయారు. అమ్మ కూడా మరోసారి ఆ సలహానే ఇచ్చింది. అన్నయ్య మొహం చిట్లించుకుని నాతో మాట్లాడలేదు.

నేను కాలేజీకి వచ్చాను. దీప కనిపించింది. దాని మొహంలో కూడా కళ లేదు. తిరస్కారంగా నన్ను చూసి తల తిప్పుకుంది. అసలు సంగతి చెప్తుందనుకున్న దీప అలా చూసేసరికి నా మనస్సు గాయపడింది... క్లాసులు జరిగినంత సేపూ దీప నా వైపు చూడలేదు. కాలేజీ వదిలాకా నేను దీపను పట్టుకున్నాను.

"దీపా! అసలేం జరిగింది చెప్పు? మా అన్నయ్య చేతికి ఆ లెటర్స్ ఎందుకిచ్చావు?" నిలేసాను.

దీప శూన్యంగా చూసింది. "అనూ! నిన్న సాయంకాలం మీ అన్నయ్య మా ఇంటికి వచ్చాడు. "అను ఎవడికో లెటర్స్ నీ ఎడ్రస్‌కు రాస్తుందట. నిజమేనా?"

మాతృదేవో భవ - పితృదేవో భవ



ధర్మపథం

మానవులు మున్నగు సమస్త ప్రాణుల మనుగడకు, కారణభూతుడైన, భగవంతుని ధ్యానించడం, పూజించడం సకల జనులకూ కర్తవ్యం. ఆ విధంగానే తమ జన్మకూ, సంరక్షణకూ, పోషణకూ కారణభూతులైన తలిదండ్రులను దైవ సమానంగా తలచి గౌరవించడం, వారి కష్టసుఖాలలో భాగం పంచుకోవడం మిక్కిలి ప్రధానం. దేవుణ్ణి పూజించినా, పూజించకపోయినా తలిదండ్రులను గౌరవించటం, వారి మనస్సుకు తృప్తిని కలిగించడం ఎంతో అవసరం. అందులో నూ తండ్రికంటే తల్లియే ముఖ్యమని "మాతృ దేవో భవ," అని జనకుని కంటే జననినే ముందు చెప్పిన వేద వాక్యం వల్లనే తెలుస్తున్నది. నవమాసాలూ మోసి, తన్ను పెంచి, పెద్ద చేసిన తల్లి ప్రాధాన్యం ఎరగని వారు ఎవ్వరు?చిన్నప్పుడు మంచి బుద్ధులు చెప్పి ఉత్తమ రీతిని తీర్చిదిద్దడంలో తల్లి పాత్రయే ప్రముఖంగా ఉంటున్నది.

కొందరు, తాము తలిదండ్రులను గమనించకపోయినా మంచివారనీ, దైవభక్తి కలవారనీ పేరు తెచ్చుకోవడం కోసం దేవాలయాలకు వెళ్లడం, పూజలలో పాల్గొనడం, మనం చూస్తూనే ఉన్నాము. తలిదండ్రుల మంచి చెడ్డలు గమనించకుండా తనకు చేసే పూజలు దేవునికికూడా నచ్చవు. తన్ను పూజించడం కంటే ప్రజా సేవయే ప్రధానమని భగవానుడే తెలిపియున్నాడు.

చిన్నప్పుడు బిడ్డల బాధ్యతను తల్లి వహిస్తే, వారి చదువు పట్ల, మంచి వ్యక్తిగా తీర్చిదిద్దడం పట్ల తండ్రి బాధ్యతను వహించి, వారికై ఎంతో ధనం వ్యయం చేస్తాడు. పెద్ద అయాక జీవనోపాధికి తగిన ఏర్పాట్లు చేస్తాడు. అప్పుడు తలిదండ్రుల యెడల గౌరవాభిమానాలు ఉన్నట్లు కాన వచ్చినా, వివాహం అయిన వెంటనే భార్యల చేతిలోని కీలుబొమ్మలై, వెనుకటిదంతా విస్మరించడం జరుగుతుంది. నూటికి తొంభై పాళ్లు ఈ విధంగానే కానవస్తుంది. తాను వారిని ఆదుకోవటం ఉండదు. సరికదా - వారే తమకు అన్నివిధాలా తోడుపడుతూ ఉండాలనే ఆశపడుతూ ఉంటారు. అట్టి వారికి తల్లిదండ్రులు దైవాలు కారు; దయ్యాలుగా తోస్తారు. యుక్తాయుక్త వివేకం కలవారిలా ప్రవర్తించరు.

—బులుసు వేంకట రమణయ్య

వసంతగీతం

అంటూ నన్ను నిలదీసాడు. అతను చాలాసార్లు రెట్టించి అడిగితే నేను ఒప్పుకున్నాను. ఆ లెటర్స్ అన్నీ ఇమ్మన్నాడు. నేను రాంబాబు వ్రాసిన లెటర్స్ అన్నీ తీసి ఇచ్చాను. అవన్నీ చదివి నన్ను కాల్చేసేలా చూసాడు.

"నీకు హద్దూ అదుపూ లేదు అలాగే మా అనూకు లేదనుకున్నావా? అన్నం, పున్నెం ఎరుగని దానిని ఈ రొంపిలోకి దింపుతావా?" అంటూ నన్ను చాలా అవమానంగా మాట్లాడాడు. సమయానికి నాన్న ఇంట్లో లేరు దుఃఖం ముంచుకు వస్తున్న నేను అతనికి ఎదురు చెప్పలేకపోయాను "నేనేం చేసాను?" అంటూ ఎలాగో అడిగాను.

'ఇంకా ఏం చేయాలి? నీ ఎడ్రస్‌కు దానికి ఉత్తరాలు రప్పించడం ఏమిటి? అవి నీ దగ్గర ఉంచడం ఏమిటి? ఇంకోసారి ఇలా జరిగిందంటే నేను సహించను. ఆ తరువాత నీ బ్రతుకు ఏమవుతుందో ఆలోచించుకో" అంటూ ఆ లెటర్స్ అన్నీ పట్టుకుని వెళ్ళిపోయాడు. "నువ్వింక నాతో మాట్లాడకు మా ఇంటికి రాకు" ఖచ్చితంగా చెప్పేసింది దీప.

ఇంటర్ నుండి దీపా, నేనూ ఫ్రెండ్స్ం. అటువంటిది అనవసరంగా విడిపోవాల్సి వచ్చినందుకు నాకు చాలా బాధ వేసింది అన్నయ్య అన్న మాటలు తప్ప దీప నా మనసు అర్థం చేసుకోవడం లేదు.

"దీపా! అసలు అన్నయ్యకు ఎవరు చెప్పారంటావు?" అడిగాను.

దీప పేలవంగా నవ్వింది "నన్నడిగితే నాకేం తెలుసు వస్తాను." అంటూ వడివడిగా వెళ్ళిపోయింది.

నేను దిగాలుగా నిలబడిపోయాను. సుధాకర్ నా దగ్గరకు వచ్చాడు.

"హల్లో అనూ, ఎలా ఉంది నా దోస్!" అంటూ.

దాంతో అది సుధాకర్ పనేనని అర్థం అయిపోయింది

అతన్ని కాల్చేసేలా చూస్తూ 'సుధాకర్! నువ్వు చచ్చేనాడు మామూలుగా చావవు. పురుగులు పడి చస్తావు" భరించలేని అసహ్యంతో అన్నాను.

"నీ పొగరు ఎలా దించి దారికి తెచ్చుకోవాలో నాకు తెలుసులే" తల ఎగరేస్తూ వెళ్ళిపోయాడు.

(ఇంకా ఉంది)



జానకి బయట మొక్కల మధ్య కుర్చీ వేసుకుని కూర్చున్నది . .

భానుమూర్తి యింకా యింటికి రాలేదు వాళ్ల ఫ్యాక్టరీ నుంచి

వాతావరణం చల్లబడ్డది.. ..

రోజులో – అహ్లాదపరిచే వుదయమూ, చురుకుగా వుండే మధ్యాహ్నమూ దాటి. చల్లగా వుండే సాయం సమయానికి చేరుకున్నాడు దినకరుడు

సాయం సంధ్య బంగారు రంగు చీరె కట్టుకుని, లోకం మీదికి వస్తున్నది

సంధ్య రాకకి స్వాగతం పలుకు తున్నాయి చల్లని గాలి, తెల్లని మల్లెలూ ..

ఇప్పటికి తన వయసు– యౌవనం దాటి ... నడి వయసులో పడ్డది– ప్రస్తుతం వున్న వాతావరణం లాగానే. .. అనుకున్నది జానకి.. .

జానకి మెదడు గతంలోకి పరుగులు తీసింది– ఆ రోజు వుదయం జరిగిన సంఘటనల ఫలితంగా–

* * * *

జానకి యిరవై ఏళ్ల వయసులో వుంది. . డిగ్రీ అయిపో వచ్చింది...

"నీకు పెళ్లి చేస్తానమ్మా!" అన్నారు జానకి తండ్రి . పాతిక సంవత్సరాలు వెనక..

"నాన్నా! నేను రాజుని పెళ్లి చేసుకుంటాను" అన్నది జానకి.

"ఏ రాజు?" తెలియనట్టుగానే అడిగారు రామారావు గారు.

"ఎదురుగా మేడమీద వుంటున్నాడు నీకు తెలుసు కదా నాన్నా!" తెలియనట్టుగా అడిగిన తండ్రి ప్రశ్నకు కాస్త ఆశ్చర్యపోయినా, మృదువుగానే అన్నది జానకి

"వద్దు. .." ఏ వుపోద్ఘాతమూ లేకుండానే ఖచ్చితంగానే అన్నారు

"రాజు చాలా మంచివాడు నాన్నా! ఉద్యోగం కూడా చేస్తున్నాడు కట్నాలూ, కానుకలూ అక్కర లేదు ." నచ్చ చెప్పటానికి ప్రయత్నించింది జానకి

ఏం మాట్లాడకుండా బయటికి వెళ్లిపోయారు రామారావు గారు..

* * * *

రాత్రి భోజనాలు అయినాయి అందరూ హాల్లో కూర్చున్నారు

జానకి, యిద్దరు చెల్లెళ్లూ, ఒక తమ్ముడూ, తల్లీ, తండ్రీ. ..

"జానకీ! నువ్వు పొద్దున్న అడిగిన ప్రశ్నకి యిప్పుడు ఖచ్చితమైన సమాధానం చెబుతానమ్మా! దాన్ని గురించే వుదయం నుంచి ఆలోచించి నేనొక నిర్ణయానికి వచ్చాను!" చాలా శాంతంగా వున్నది ఆయన ధోరణి.

"ఏమిటి నాన్నా?" జానకిలో ఆశ రేగింది, ఆనందమూ కలిగింది, తండ్రి ధోరణికి.

రెండు నిముషాలు నిశ్శబ్దం నిలబడి పోయింది.

"రాజుని చేసుకుంటా నన్నావు కదా!" అని ఒక క్షణం ఆగారు

"కుదరదమ్మా!" అన్నారు.

జానకిలో రేగిన ఆశ అణగారి పోయింది నిరుత్సాహం తల ఎత్తింది

"ఎందుకని నాన్నా?"

"అతని ఆస్తులూ, అంతస్తులూ వదిలెయ్యి... అవి నాకు అంతగా పట్టింపు లేవు.. అతని కులం వేరూ, మన కులం వేరు. అతనికి నా అనేవాళ్ళు ఎవ్వరూ లేరు దాదాపు అనాధ లాంటి వాడు.

మనిషి ఎంత మంచివాడైనా– సమాజంలో బ్రతకటానికి, వాడికి కొన్ని బేసిక్ అర్హతలు కావాలి నా దృష్టిలో ...

అతనితో నీ పెళ్లి జరిగితే–

నీ చెల్లెళ్లూ, తమ్ముడూ..... వాళ్లకి మంచి భవిష్యత్తు వుండదు . నీ పెళ్లితో వాళ్ల భవిష్యత్తు తగులుకుని వున్నది.

ఆ తరువాత – వాళ్ళ జీవితంలో నానా అవస్థలూ పడుతూ వుంటే– నువ్వు ఎంత ప్రేమించి పెళ్లి చేసుకున్నా సుఖంగా వుండలేవు. రాజునీ సుఖపెట్టలేవు. ఇప్పుడు నీకు తెలియదు గానీ. నీ స్వార్థం కంటే కూడా నీ వాళ్ల జీవితాలూ, వాళ్ల భవిష్యత్తూ. .. ఎక్కువ బలమైంది.

మనం వున్న సమాజం అలాంటిది. తప్పదు మరి .. నాకూ ఎన్నో ఆశలూ, ఆలోచనలూ, ఆదర్శాలూ వున్నాయి. కానీ– నేను పిరికివాడ్ని. నా పిరికి తనమే నీకూ నేర్పుతున్నాను– అంటే యింక యీ విషయంలో మళ్లీ, మళ్లీ అడిగి, నువ్వు బాధపడి, నన్ను బాధ పెట్టద్దు.. . అంతే...." ఆయన మాటల్లో ఖచ్చితమైన నిర్ణయం వున్నది.

"నీ వన్నీ అపోహలు నాన్నా!... నువ్వనుకున్నంత ఘోరంగా లేదు యీ సమాజం..... నా పెళ్లి మూలంగా ఎవరి భవిష్యత్తూ పాడవదు" అని అనాలనుకున్న జానకి.. . ఆ మాటల్ని గొంతులో నుంచి బయటికి రానీయకుండా, మింగేసింది.

అక్కడి నుంచి మౌనంగా లేచి, వెళ్ళిపోయింది. రాత్రి ప్రక్క మీద పడుకుంటే– నిద్రరాలేదు.

'తన మనసులో అనుకున్నది..... ' తనకి నచ్చిన

పని.... తన కోరిక... అది చేయటానికి తనకి స్వేచ్ఛ లేదు.

ఎందుకిలా.... ? ... ఏమిటీ పరిస్థితి.....? చుట్టూ వున్న సమాజాన్ని నిలబెట్టి..... ఎందుకిలా నువ్వు అడ్డు వస్తున్నావు? అని ఈ సమాజాన్ని ప్రశ్నిస్తే.... ?

నిన్ను ప్రశ్నించే పని , అడ్డుపడే పని నాకేమిటి? నీ యిష్టం వచ్చినట్టు చేసుకో.... ఆతరువాత' నాపని నేను 'చూసుకుంటాను....' అని తప్పుకునే సమాజంలో వున్నది తను.

'ఇప్పటి వరకూ – చాలా మంది కంటే స్వేచ్ఛగా, హాయిగా పెరిగాను., తన తల్లితండ్రులూ తనకి కావలసినంత స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు యిచ్చారు' అని మురిసి పోయింది తను.

'ఆ స్వేచ్ఛని తనేమి దుర్వినియోగ పరచలేదే?– ఇష్ట మొచ్చినట్టుగా ప్రవర్తించలేదే.....!

రాజా చాలా యోగ్యుడు. మంచి వాడు, తెలివి గలవాడు, సంస్కారవంతుడు. కష్టపడి చదువుకుని ఉద్యోగం సంపాదించు కున్నాడు. తన తండ్రే రాజాని చూసి మురిసి పోయాడు. తన తమ్ముడితో – "వొరే బాబూ! నువ్వు రాజా అంత మంచివాడివి కావాలిరా" అని ఆయన కొడుక్కి కూడా చెబుతారు.

అటువంటిది – తను రాజాని పెళ్ళి చేసుకుంటానంటే, తన యింటి అల్లుడిగా అంగీకరించాలంటే– ఎన్నో అభ్యంతరాలూ, వాటికి కారణాలూ చెప్పి, తన కోరికకి సంకెళ్ళు వేశారు.

ఇంకెక్కడి స్వేచ్ఛ!

తన తల్లి తండ్రుల పోషణలో.... వాళ్ళ నీడలో నే...., మొదటి సారిగా తన స్వేచ్ఛకి సంకెళ్ళు పడిపోయినాయి. ఆ రాత్రి కుమిలి , కుమిలి ఏడ్చింది జానకి.

★ ★ ★

తరువాత – మరో రెండు నెలలకి భాను మూర్తితో జానకికి పెళ్ళి జరిగి పోయింది.

సంకెళ్ళు

మొదట్లో మనసు లేక పోయినా, పరిస్థితులకి రాజీ పడి పోయింది జానకి.

కొడుకు పుట్టాడు.

భానుమూర్తి మంచివాడు. అతని మంచి. తనంతో, సహకారంతో జీవితం సాఫీగానే గడిచి పోతున్నది..... ఎవరికైనా, ఏదైనా సహాయం చెయ్యగలిగే మంచి స్వభావం వున్నది భానుమూర్తికి.

ఆ తరువాత–

తన యింట్లో పని చేసే పని మనిషీ, మొగుడూ అకస్మాత్తుగా ప్రమాదంలో చచ్చిపోయారు.

అనాథగా మిగిలిపోయిన , తన పనిమనిషి మూడేళ్ళ కూతురిని చూసి, జానకి హృదయం ద్రవించి పోయింది.

"ఆ పిల్లని మనం పెంచుకుందాం" భానుమూర్తిని అడిగింది జానకి....

"జానకి! ప్రతి చిన్న విషయానికి యింతగా చలించి పోతే ఎలా"?

అంతటితో వూరుకోక, 'అన్ని బాధ్యతలూ నెత్తిన వేసుకుంటా నంటే ఎలా చెప్పు.....!'

మృదువు గానే అన్నాడు భానుమూర్తి.

"ఏమైందండీ.... ?"

"ఆ పని పిల్లని పెంచుకుంటానంటే ఎలా మరి?"

"ఎలా ఏముంది? మానవతా దృష్టితో.... దాని తల్లి తండ్రులు పాచిపనులు చేశారు గనుక– అది పని పిల్ల అయింది.

పాపం వాళ్ళు చచ్చి పోయారు. దానికి 'నా' అన్న వాళ్ళు ఎవ్వరూ లేరు. కాస్త మానవతా దృష్టితో ఆలోచించి , ఆ పిల్లని మనం పెంచుకుంటే– అది మన పిల్ల అవుతుంది. దాని భవిష్యత్తు బాగుపడుతుంది.– లేకపోతే ఆ పసి పిల్ల , అందులో ఆడపిల్ల– నా అన్న వాళ్ళు ఎవ్వరూ లేని యీ సమాజంలో – భవిష్యత్తులో దాని బ్రతుకు నాశనమై పోతుంది.

దాన్ని మనం పెంచుకున్నందు వల్ల – మనం ఆర్థికంగా ఏమి నష్ట పోము... మీరు సరే నంటే.....' బ్రతిమి లాడే ధోరణిలో అన్నది జానకి......

రెండు నిముషాలు ఆలోచించాడు భాను మూర్తి....

"జానకి ! నీ ఆలోచన బాగుంది.

ఆ పిల్లకి కావాలంటే – ఏంతో కొంత ఆర్థిక సహాయం చెయ్యి. అంతేకాని , ఆ పిల్ల బరువు బాధ్యతలూ, మంచి చెడులూ చూడట మనేది చాలా కష్టమైన పని.

ఎక్కువ బాధ్యతలూ, బాదర బందిలూ వుండకూడదనే మనం ఒక్క పిల్ల వాడితో నే మన కుటుంబాన్ని పరిమితం చేసుకున్నాం. నువ్వేమో పెంచుకుందాం అంటావు, మానవతా దృష్టి అంటావు..., ఏమిటిదంతా?"

"ఆ పిల్లకి కావలసింది – ఆర్థిక సహాయం కంటే – మోరల్ సపోర్ట్ కావాలి. ఆత్మీయతా, అనురాగం కావాలి.... ఆ బాధ్యతలన్నీ నేను పడతానుగా...." అర్థింపు ధ్వనించింది జానకి గొంతులో ....

"క్షమించు జానకీ– నాకు యిష్టం లేదు. నా భార్యగా నువ్వా చెయ్యటం నాకు యిష్టం లేదు.... యింక నీ యిష్ట ప్రకారమే చెయ్యాలనుకుంటావా....' యింక బహుశ .... ఆ తరువాత ఎవరి దోవ వాళ్ళదే.... " కొంత ప్రత్యక్షంగా, కొంత పరోక్షంగానూ తన అభిప్రాయాన్ని స్పష్టం చేశాడు భానుమూర్తి.

భానుమూర్తి సమాధానం విని, కృంగిపోయింది జానకి.

తెగించి, ధైర్యం చేసి, తన కోరికని అమలు పరచే స్వేచ్ఛ లేదు.

తనకి ఆర్థిక స్థోమతా లేదు. పోనీ– ఏ వుద్యోగమైనా చేసి, ఆ పిల్లని పెంచితే– తన భర్త నుంచి తనకి విడాకులు తథ్యం... తన కొడుక్కి తండ్రి ప్రేమని దూరం చెయ్యటం....

దీని మూలంగా ఏమిటి ప్రయోజనం? ఏమిటి సాధించ గలదు...? ఒక మంచి పని చెయ్యటానికి..... ముగ్గురిని బాధపెట్టటంలో – అర్థం ఎంత వరకూ వున్నది.... ?

తన యీ కోరిక– తన భర్త మంచివాడు.... తన కోరిక తీరుతుంది అనుకున్నది.

లాభం లేదు......


ఇక్కడా తన స్వేచ్ఛకి సంకెళ్ళు పడినాయి....

ఆ నాడు తన తండ్రి , ఈ నాడు తన భర్త.... తన కోరికకి, తన స్వేచ్ఛకి సంకెళ్ళు వేశారు.... ' బాధగా నిట్టూర్చింది జానకి.


★ ★ ★

కాల చక్రంలో మనసుకి తగిలిన చిన్న చిన్న గాయాల్ని మాన్పుకుంటూ ప్రశాంతంగానే నెట్టు కొచ్చింది కాలాన్ని. తనకి ఒక్కడే కొడుకు. చల్లని సంసారం. బాధ్యతలూ, బరువులూ లేవు.

తన కొడుకు రమేష్‌ని సంస్కార వంతుడిగా,



మీ పాపాయికి
అందించండి సెరిలాక్ లాభం



ఘనపదార్థాలను తొలిసారిగా రుచి చూపిస్తూ

సుమారు 4వ నెల నుంచి మీ పాపాయికి పాలతోపాటు ఘనపదార్థాలూ కావాలి. దీన్ని సెరిలాక్ కానుకతో ప్రారంభించేందుకు ఇదే సరైన సమయం.

పోషకాహార లాభం :
సెరిలాక్ ప్రతి మోతాదులోనూ మీ పాపాయికి కావలసిన పోషక పదార్థాలు-ప్రొటీన్లు, కార్బొహైడ్రేట్లు, క్రొవ్వుపదార్థం, విటమిన్లు, ఖనిజాలు అన్నీ ఉన్నాయి. మీ పాపాయికి ప్రత్యేక అవసరాలకు తగినట్టుగా సరైన పాళ్ళలో అన్నీ సమతూకంలో ఉన్నాయి.

రుచి లాభం :
సెరిలాక్ మంచి పోషక పదార్థాలకు, మంచి రుచిని కలిపింది. పాపాయిలకు సెరిలాక్ రుచి బలే ఇష్టం.

సమయం ఆదా లాభం :
సెరిలాక్ ముందుగా వండినది. దానిలో పాలూ పంచదార ఉన్నాయి. దాన్ని వెచ్చటి నీటిలో కలిపితే చాలు. క్షణంలో ఆహారం తయారు.

మీ పాపాయికి సమతూకంలో పోషకాహారాన్ని అందించేందుకు తయారుచేయడంలో పరిశుభ్రతను పాటించేందుకూ డబ్బా మీది సూచనలను జాగ్రత్తగా పాటించండి.

ఉచిత సెరిలాక్ పుస్తకం కోసం వ్రాయండి.
సెరిలాక్
పోస్ట్‌బాక్స్ నం: 3,
న్యూఢిల్లీ-110 008.



SAA/FSL/379(R)/TEL

Nestlé

సెరిలాక్ రక్షణ: పోషకాహారంలో పరిపూర్ణం-ఎంతో రుచికరం

విజ్ఞత తెలిసిన వాడుగా, మంచివాడుగా పెంచాలనుకున్నది.

అలాగే పెంచింది. రమేష్ పెద్దవాడైనాడు. బాగా చదువుకున్నాడు. మంచి వుద్యోగం చేస్తున్నాడు.

తన కొడుకు మంచి తనం చూసి, తనే మురిసిపోతుంది జానకి.

ఎదిగిన కొడుకులో – ఎన్నో ఆశలూ, ఆదర్శాలూ చూసుకుంటుంది.

కొన్ని నెలలుగా తన మనసులో వున్న కోరికని రూపు దిద్దాలనుకున్నది జానకి.

రెండు సంవత్సరాలుగా.... ఎదురింట్లో వున్న మాధవిని చూస్తూనే వున్నది.

తన పెద్ద భవనం ఎదురుగా– ఓ చిన్న యింట్లో – రెండు గదుల రేకుల యింట్లో చిన్న వుద్యోగం కోసం ప్రయత్నిస్తూ.... తల్లితో కాపురం వుంటున్నది మాధవి.

దేముడి పూలకోసం – జానకి యింటికి వస్తూ వుంటుంది . బాగా పరిచయం అయింది. పరిచయాన్ని పరిమితంగానే వుంచుకున్న సంస్కార వంతమైన పిల్ల. చదువు కున్న పిల్ల– అందచందాలున్న పిల్ల.... తల్లి తప్ప, ఆస్థి పాస్తులూ, నా అన్న వాళ్ళు లేని పిల్ల.

తల్లి వంటలు చేస్తూ వుంటే, మాధవి ఉద్యోగం కోసం వెతుకులాడుతూ అతి కష్టం మీద సంసారం నెట్టుకు వస్తున్న పిల్ల–

"మా అమ్మాయికి ఏదైనా ఓ వుద్యోగం యిప్పించండి. పెళ్ళి ఎలా అవుతుందో ఏమో – నా దగ్గర డబ్బూలేదు, నా అనే వాళ్ళూ లేరు". అన్న ఆ తల్లి అర్థింపులోని బాధని అర్థం చేసుకున్నది జానకి.

* * *

తన పెళ్ళి ఓ అనుభవం.....

అది గతం–

ప్రస్తుతంలో – మాధవిని తన యింటి కోడలుగా చేసుకోగలిగితే– అంత మంచి పిల్లని, చక్కని పిల్లని తనే తన కొడుక్కే ఎందుకు చేసుకో కూడదు....!

తన కోరిక..... తను రాజు విషయంలో చెయ్యలేని పని..... తన విషయంలో – తన పెంపకంలో పెరిగిన తన కొడుకు వింటాడను కున్నది.....

ఉదయం కాఫీలు అయినాయి. భానుమూర్తి, రమేష్ కూర్చుని వున్నారు.

"మాధవి బాగుంటుంది కదూ?" అని అడిగింది రమేష్‌ని.

"చాలా బాగుంటుంది. చాలా మంచి అమ్మాయి". అన్నాడు రమేష్.

"మరి .... నువ్వు పెళ్ళి చేసుకుంటావా రమేష్?" ధైర్యంగానే అడిగింది జానకి. ఒక్క సారిగా వులిక్కి పడ్డారు రమేష్, భానుమూర్తి కూడా.

"అదేమిటమ్మా! నీ ప్రశ్న చాలా సిల్లీగా వున్నదమ్మా!.... అలా ఎప్పుడూ ఆలోచించకు.

మాధవి మంచి పిల్ల.. బాగుంటుంది. చదువుకున్న పిల్లే. కాదనను. అంతమాత్రాన, నన్ను పెళ్ళి చేసుకోమనటంలో – మీనింగ్ లేదు"

"ఎందుకనిరా?"

"నా ఆలోచనలు నావి, నా కోరికలు నావి. వాటిని అమలు పరచుకోవటానికి నాకు స్వేచ్ఛ కావాలి.

మాధవికి కావాలంటే – సహాయం చెయ్యి, పెళ్ళి సంబంధాలు చూడు నీకు చేతనైతే. సహాయం చేద్దాం. అంతే కానీ....."

"అది కాదు రమేష్! ఇంతవరకూ నువ్వు ఎవ్వరినీ ప్రేమించలేదుకదా! అందుకే ధైర్యంగా అడిగాను.

అన్ని మంచి లక్షణాలున్న పిల్లకి.... ఎవరెవరినో సంబంధాలు చూసే కంటే– మన అబ్బాయికే చేసు కోవచ్చు కదా అనిపించింది. అందుకే– ఏ ఆదర్శమైనా ముందు మనం కూడా కొంత చెయ్యటంలో ఆనందం వున్నది....."

"అమ్మా! ఆదర్శాలు వుండటం– అందులో నీ ఆదర్శాలు మంచివే– కానీ – నీ ఆదర్శాలు నెరవేర్చుకోవటం నీ వరకే పరిమితం చేసుకో. నీకున్న స్వేచ్ఛ అంత వరకే.

నా గురించి అంటావా?..... నా వూహలు వేరు, నా కోరికలు వేరు. పెళ్ళి అనేది మనసుకి సంబంధించినది. నాకు మనసు లేనప్పుడు , నీ ఆదర్శం పేరుతో – నీ కోరికను చెల్లించి, ఆ తరువాత

నా మనసుని బాధపెట్టు కోలేను. క్షమించమ్మా! నీ మాట కాదంటున్నందుకు. కొన్ని కొన్ని విషయాలకి కారణాలుండవు. ఒక వేళ వున్నా, చెప్పటం కష్టం. అయినా– మనసు సంగతి నీకేం తెలుసమ్మా!" నవ్వుతూ అన్నాడు రమేష్.

"అవునురా! మనసు సంగతి నాకేం తెలుసు" కళ్ళ జోడు సవరించుకుంటూ అన్నది జానకి.

"జానకి! అనవసరంగా రమేష్‌ని యిబ్బంది పెట్టకు. వాడి మాటల్లో వున్న యదార్థం కూడా ఆలోచించు. నాణేనికి రెండు ప్రక్కలా చూడాలి మరి..... నీ కోరికని వాడి నెత్తిన రుద్ది , అమలు పరచమనటానికి నీకేం అధికారం, స్వేచ్ఛా వున్నాయి చెప్పు...... నువ్వు అమ్మవేననుకో....... అయినా కూడా !" భానుమూర్తి కూడా నవ్వుతూనే అన్నాడు.

'మనసుసంగతి నీ కేం తెలుసమ్మా!' అన్న కొడుకు మాటలూ, నీ కోరికని నీ కొడుకు నెత్తిన రుద్దటానికి నీకేం స్వేచ్ఛా, అధికారం వున్నాయి అన్న 'భర్త మాటలూ ఉదయం నుంచీ జానకి మనసుని కలచి వేస్తున్నాయి.

'నిజమే .... ఎంత సున్నితంగా చెప్పినా, తన మనసులోది ఖచ్చితంగా చెప్పాడు రమేష్ .... వాడి జీవితం వాడిది.

స్వతంత్రించి తను అనుకున్న ఒక మంచిపని ఒక పక్కని ఆదర్శం చెయ్యటానికి.... యిప్పుడూ తనకి స్వేచ్ఛ లేదు.

పాతిక సంవత్సరాల నాడు.... , ఆ తరువాత, ఇప్పుడూ.... తనకి స్వేచ్ఛ ఎక్కడిది......

తన తండ్రి దగ్గర, ఆ తరువాత...., తన భర్త దగ్గర, ఇప్పుడు తన కొడుకు దగ్గర... తనకి స్వేచ్ఛలేదు.

ఎందుకని...? తను స్త్రీగా పుట్టినందుకేనా...? ఈనాడు ... రమేష్ తన పెళ్ళి విషయంలో చెప్పినంత ఖచ్చితంగా – ఆనాడు రాజు విషయంలో ఎందుకు చెప్పలేక పోయింది తను?

ఒక అనాథను పెంచుకునే విషయంలో – తన భర్త తన అభిప్రాయాన్ని ప్రకటించి, తనని బెదిరించి అతని మాటని నెగ్గించుకున్నంత స్వేచ్ఛగా.... తనెందుకు చెయ్యలేకపోయింది...?

ఇంకెక్కడ వున్నది తనకి స్వేచ్ఛ? ఎక్కడ వున్నది లోపం? తను స్త్రీగా పుట్టినందుకా? తన ఆలోచనల్లోనా? తన కోరికల్లోనా?... తన తెలివితేటల్లోనా? ఈ సమాజంలోనా...? ..."

* * * * *

"ఆంటీ!" మాధవి పిలుపుతో – ఈ లోకంలోకి వచ్చింది జానకి.

సంధ్య కూడా జారిపోయింది. చీకటి చిన్నగా లోకంపైకి పాకుతున్నది.

"ఏం మాధవీ! కూర్చో!" అన్నది జానకి.

బంగారు బొమ్మ లాంటి మాధవిని చూసేసరికి – మరోసారి మనస్సు కలుక్కుమన్నది జానకికి.

"మా అమ్మ నాకు పెళ్ళి నిశ్చయం చేసింది ఆంటీ!" అన్నది మాధవి.

ఎవరమ్మా పెళ్ళి కొడుకు?"

"ఆనంద్" అని... బ్యాంక్‌లో వుద్యోగం చేస్తున్నాడు. కానీ – అతనికి ఒక కాలు లేదు. కొంచెం కుంటివాడు. నన్ను చేసుకుంటానని వచ్చాడు. అతనికి ఎవరూ లేరు. అమ్మను కూడా చూసుకుంటానన్నాడు. ఆనంద్ చాలా మంచివాడు. ఒప్పేసుకున్నాను ఆంటీ!" అన్నది మాధవి. జానకి కళ్ళలో నీరు తిరిగింది.

"వస్తాను ఆంటీ! పని వున్నది. మళ్ళీ వస్తాను." అని వెళ్ళిపోయింది.

"అతను కుంటివాడు ఆంటీ" అన్న మాధవి మాటలు మరోసారి జానకి చెవుల్లో గింగురుమన్నాయి.

"కుంటితనం ఆనంద్‌కి కాదు, తన మనసుది, తన కోరికది. స్వేచ్ఛలేని తన వ్యక్తిత్వానిది.

స్త్రీగా పుట్టి జీవితంలో – తండ్రి చాటుగా, భర్త చాటుగా, ఆఖరికి కొడుకు దగ్గర కూడా – తనకి స్వేచ్ఛ లేదు అంటే –

అసలు స్వేచ్ఛకి 'అర్థం' ఏమిటి? నా కూతురు సుఖంగా వున్నది అనుకునే తన తండ్రి–

నా భార్య నా సాహచర్యంలో ఆనందంగా, హాయిగా వున్నది అనుకునే తన భర్త – మా అమ్మ చాలా మంచిది, నాకు మంచి బుద్ధులు నేర్పింది, తల్లిగా నాకు స్వేచ్ఛ యిచ్చింది... మా అమ్మ గొప్పది అనుకునే తన కొడుకూ –

జానకి ఉత్తమ యిల్లాలు, ఆదర్శ గృహిణి అని అనుకునే సమాజంలో వున్నది తను.... నిజంగా వీళ్ళకి .... వీళ్ళల్లో ఏ ఒక్కరికైనా ఏం తెలుసు తను ఏం పోగొట్టుకున్నదో....! 'తనకు అసలు ఏం కావాలో...?' ఆలోచనలతో మెదడు మొద్దుబారిపోయింది. మనసంతా బాధగా వుంది... ఏదో ఆవేదన మనసుని కలచి వేస్తున్నది జానకిని.

అన్యమనస్కంగా తలఎత్తి ఆకాశం వైపు చూసింది.

విశాలమైన ఆకాశ వీధిలో – అక్కడక్కడా పక్షులు ఎగిరిపోతున్నాయి స్వేచ్ఛగా. జానకి మనసు మూగగా బాధ పడింది వాటిని చూసి..... □

ఈ వేమన పద్యాలు



మందు దిను వరకు బథ్యము
'పొందుగ నుండంగవలయు పుడమిం దానై
మందు దిని పత్యముడిగిన
నెందున నా వ్యాధి కుదర దిలపై వేమ

హైదరాబాద్ నోట్‌బుక్

మహానటి సరోజిని:-

ప్రపంచంలో చెడి బ్రతికినవారు, బ్రతికి చెడినవారు ఉన్నారు. నేడు చెడి బ్రతికిన వారి దశ మూడు పువ్వులు-ముప్పై కాయలు కాగా, బ్రతికి చెడినవారి దురవస్థ కూడ ముప్పైవేల కాయలుగా వుంటున్నది. ముఖ్యంగా సాహిత్య కళారంగాలలో బ్రతికి చెడినవారి ఫజీతు చెప్పతరంకాదు. పాత చప్పట్లు చప్పట్లతో మేను పులకరించిన వీరు తమ దీనావస్థను ఇతరులతో చెప్పుకోలేరు. మింగలేరు. పిల్లాజెల్లా లేని ఇలాంటివారి పరిస్థితి పరమ ఘోరం. తమకు తిండి పెట్టే వాడెవడూ లేక తమ బహుమతి పతకాలు, కప్పులు అమ్ముకొని కొంతకాలం కాలక్షేపం చేసి, కట్టుబట్టలతో మిగిలిపోయి అభిమానుల, మిత్రుల ఆదరణతో కొనవూపిరితో కాలక్షేపం చేస్తున్నవారు నాకు తెలిసి నాలుగు డజనుల మంది ఉన్నారు. అలాటివారిలో ఒకరు సోదరి శ్రీమతి కొప్పరపు సరోజిని. విఖ్యాత సంగీత దర్శకుడు, నాటక రచయిత శ్రీ కొప్పరపు సుబ్బారావుగారి సతీమణి ఈమె. నేటి ఒరిస్సా రాష్ట్రంలోని రసూల్‌కొండలో 1920 జనవరి 3వ తేదీన జన్మించారు. 14వ ఏటనే తొలిసారిగా ముఖానికి రంగు పూసుకొని నటించారు. అది ముసలి అత్తగారి వేషం. 1934లో వేల్ పిచ్చర్స్ వారి కృష్ణలీల సినిమాలో. సుప్రసిద్ధ సంగీత దర్శకుడు శ్రీ ఎస్. రాజేశ్వరరావు కృష్ణుడు, వేమూరి గగ్గయ్య కంసుడు, పారుపల్లి సుబ్బారావు వసుదేవుడు. సీనియర్ శ్రీరంజని దేవకి. శ్రీమతి సరోజిని కంఠం శ్రావ్యమైంది. సంగీత దర్శకుడు శ్రీ కొప్పరపు సుబ్బారావుగారు ఈమెను హెచ్. ఎం. వి. రికార్డు నాటకాలకు తీసుకున్నారు. ఆ విధంగా ఈమె భక్తమాల, మీరాబాయి, పతిభక్తి, మొదలయిన నాటకాలలో పాత్ర వహించారు. ఈలోగా ఈమెకు విదేశాలకు వెళ్ళే అవకాశం కలిగింది. మాజీ రాష్ట్రపతి వి. వి. గిరి గారి వియ్యంకుడు ప్రొఫెసర్ వంగల శివరాం లక్నో విశ్వవిద్యాలయంలో రాజకీయ శాస్త్రాచార్యులు. ఆయనను లీగ్ ఆఫ్ నేషన్స్‌వారు ఆహ్వానించారు. ఆయన కుటుంబంతో పాటు సరోజినిగారు యూరోప్ వెళ్ళారు. అక్కడ 1937-38 రెండేళ్ళపాటు లండన్, పారిస్, రోమ్‌లలోను, స్విట్జర్లాండ్‌లోను ఉన్నారు. ఆరవ జార్జి సార్వభౌముని పట్టాభిషేకోత్సవం తిలకించారు. విదేశాలనుంచి తిరిగివచ్చిన పిదప 1939లో ఆర్. ఎస్. ప్రకాశ్ ప్రొడక్షన్స్‌వారి చదువుకొన్న భార్య అనే ఏకాంకికలో నాయికగా నటించారు. కొప్పరపు సుబ్బారావుగారితో పరిచయం ప్రణయంగా మారింది. తత్ఫలితంగా 1939లోనే ఆయనను వివాహమాడారు. వివాహానంతరం 1940లో నాటకరంగంలో ప్రవేశించారు. ఈ ప్రవేశం కూడా విచిత్రంగా జరిగింది. చెన్నపురి ఆంధ్ర మహాసభ నాటకాల సందర్భంలో ఈమెను భర్త సుబ్బారావుగారు శ్రీమతి దుర్గాబాయికి, శ్రీ బళ్లారి రాఘవకు పరిచయంచేసి, నాటకరంగంలో ప్రవేశించే కుతూహలం ప్రకటించారు. ఈమెకు ఇంగ్లీషు, తెలుగు, బెంగాలీ, హిందీ, ఒరియా, ఫ్రెంచి భాషలు వచ్చునని తెలిపారు. రాఘవ సంతోషించి, నేను నీకు శిక్షణ ఇచ్చి గొప్ప నటిని చేస్తాను అన్నారు. అప్పుడు నాటకరంగంలో కుటుంబ స్త్రీలు తక్కువ. శ్రీమతులు కొమ్మూరి పద్మావతీదేవి, మాడపాటి సరోజిని, కాకినాడ అన్నపూర్ణ మాత్రమే ఉండేవారు. ఏదైనా పాడు, కంఠం ఎలా వుందో విందాం - అన్నారు రాఘవ. సరోజినిగారు రుక్మిణీ కల్యాణంలోని ఘనుడా భూసురుడేగెనో అన్న పద్యం ధనాయించి పాడారు. ఆయన సంతృప్తి ప్రకటిస్తూ, తెలుగు చంద్రగుప్తలో హెలెన్ పాత్ర ఇచ్చారు. బళ్లారి రాఘవ చాణక్యుడు, బాలాంత్రపు నళినీకాంతరావు





చంద్రగుప్తుడు, గిడుగు సీతాపతి - చంద్రకేతువు. కుమారి టి. వి. సౌదామిని ఛాయ. దుర్గాబాయి మరొక పాత్ర. నాటకం జయప్రదమైంది. మొదట ఈమె హెలెన్ పాత్రకు జంకాను పొట్టివారు కాబట్టి. పొట్టి పొడుగు కాదు ముఖ్యం. నటన ముఖ్యం - అన్నారు రాఘవ. తర్వాత పాదుకా పట్టాభిషేకం ప్రదర్శించారు. దానిలో రాఘవ దశరథుడు. సరోజిని సీత పాత్ర కావాలన్నారు. సీత పాత్ర చాల చిన్నది. దానిలో నటనకు అవకాశం తక్కువ. మంథర పాత్ర తీసుకో - అన్నారు రాఘవ. మంథరగా ఈమె అమోఘంగా నటించారు. రాఘవ శిక్షణ అంటే సామాన్యమా? తర్వాత దుర్గాదాసులో చారిణి, హిందీ దుర్గాదాస్‌లో గుల్నార్, హిందీ నూర్జహాన్‌లో లైలాగా నటించారు. శ్రీమతి దుర్గాబాయి నూర్జహాన్‌గా నటించారు. సాంఘిక నాటకాలలోనూ సరోజిని గారికి మంచి ఖ్యాతి వచ్చింది. ఈమె మొదట సాంఘిక నాటక పాత్ర కన్యాశుల్కంలో బుచ్చమ్మ. మద్రాసు స్కూల్ ఆఫ్ టిక్నాలజీవారు ఈ నాటకాన్ని ప్రదర్శించారు. దీనికి రాఘవ దర్శకత్వం వహించారు. గోవిందరాజుల సుబ్బారావుగారు గిరీశం, గిడుగు సీతాపతిగారు లుబ్ధావధానులు, స్థానం నరసింహారావు మధురవాణి. బుచ్చమ్మ పాత్ర గొప్ప ప్రశంస పొందింది. పిదప 1946-47లో పండిట్ రావు మేవాడ్ పతన్ హిందీ నాటకంలో ఇప్పటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు నాయకుడు కాగా, ఆతని చెల్లెలు సత్యవతిగా సరోజిని నటించి, ఆరు ప్రదర్శనాలలో పాల్గొన్నారు. ఆనిసెట్టి సుబ్బారావు రచించిన మా వూరు నాటకంలో కామేశ్వరమ్మగా నటించి ప్రశంసలు పొందారు. ఈ నాటకంలో రక్తకన్నీరు నాగభూషణం, డైరెక్టరు మధుసూదనరావు, ఆయన భార్య సరోజిని, బుర్ర కథ నాజర్, కర్నాటి లక్ష్మీనరసయ్య మొదలయినవారు తక్కిన పాత్రలు. ప్రజా నాట్యమండలి దీనిని నిర్వహించింది. ఈ నాటకం ఇరవైసార్లు ప్రదర్శితమైంది. 1949లో కొప్పరపు సుబ్బారావుగారు ఇనుపతెరలు నాటకం రచించారు. దానిలో డి. వి. నరసరాజు, రామచంద్ర కాశ్యప, గంపలగూడెం జమిందారు పార్థసారథి, వి. సరోజిని నటించారు. దీనిలో ఈమె నాయిక తల్లిగా నటించారు. 1954లో ఆంధ్ర నాటక కళాపరిషత్తు పోటీ నాటకోత్సవంలో బుర్రకథ నాజర్ రచించిన 'ఆసామి' నాటకంలో రైతు భార్య వీరమ్మ పాత్ర నటించి ఉత్తమ నటి బహుమతి పొందారు ఈమె. ఆ సంవత్సరమే కేంద్ర ప్రభుత్వం సాంగ్ అండ్ డ్రామా శాఖవారి పంచవర్ష ప్రణాళిక నాటకం హమారాగాంవ్‌ను శ్రీ కొప్పరపు సుబ్బారావు తెనిగించారు మన వూరు అనే పేరుతో. ఆయన ఆధ్వర్యంలోనే ఇది అనేక స్థలాల్లో ప్రదర్శితమయింది. దానిలో రత్తమ్మ పాత్ర సరోజినిగారిది. 1957 మే 3న గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో ఈ నాటకం 16వ ప్రదర్శనం జరుగుతుండగా, శ్రీ సుబ్బారావుగారు గుండెపోటుతో హఠాత్తుగా మరణించారు. (62వ ఏట). ఈ నాటక ప్రదర్శనాలు ఆపవద్దని అప్పటి కేంద్ర మంత్రి డాక్టర్ కేస్కర్ కోరడం వల్ల సరోజినిగారు ప్రదర్శనాలు నిర్వహించారు. ఇది మూడు వందలసార్లకు పైగా ప్రదర్శితమయింది. అప్పటి అనుభవాన్ని సరోజిని గారు ఇలా వివరించారు:- నాంపల్లి స్టేషన్ వద్ద వున్న సత్రంలో మకాంపెట్టి తెలంగాణాలో ప్రతి జిల్లాలోను ఈ నాటకం ఆడాము. పల్లెటూళ్ళలో నటులకు కాఫీ, టిఫిన్లు, భోజనాలు నేనే సిద్ధపరిచేదాన్ని. అంతా ఒక్క కుటుంబంగా వుండేవాళ్లం. పంచవర్ష ప్రణాళికపై 'ఐదు చక్రాల బండి' అనే నృత్య నాటికను 1958లో ఢిల్లీలో డాక్టర్ కేస్కర్, డాక్టర్ బెజవాడ గోపాల్‌రెడ్డి గార్ల సమక్షంలో ప్రదర్శించాము. ప్రపంచవిఖ్యాత రంగస్థల నటుడు కె. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆత్రేయగారి 'కప్పలు' నాటికలో పంకజమ్మ పాత్ర నిర్వహించాను. ఇది ఢిల్లీలో ఇంటర్ నేషనల్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ప్రదర్శించారు. రాష్ట్రపతి



"అమ్మా! నా బినాకా యొక్క పేరు 'సీ' తో ఎందుకు మొదలవుతుంది?"
"ఎందుకంటే యిప్పుడు దీని పేరే కొత్తది గనక!"
Ciba
Fluoride
బినాకా
అయిందిక
సిబాకా*
అదే ఉత్పాదనలు. అదే ప్యాకేజింగ్.
అదే నాణ్యత.
Cibaca
Cibaca Top
Cibaca Fluoride

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

వ్యాస రచన పోటీ







ప్రత్యేక బహుమతులు 3 హెచ్.ఎం.టి. చేతి గడియారాలు



1. ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకులందరూ ఈ పోటీలో పాల్గొనవచ్చు. ఆంధ్రపత్రిక సంస్థలోని ఉద్యోగులు, వారి బంధువులు ఈ పోటీలో పాల్గొనరాదు.

2. వ్యాసంలో మీకునచ్చిన వ్యక్తిగా ఇప్పుడు జీవించి ఉన్న వారిలో ఎవరినైనా పేర్కొనవచ్చు.

3. వ్యాసం ఒక అరఠావు (సుమారుగా 17x29 సెం.మీ) మించరాదు. కాగితానికి ఒకవైపే సిరా లేదా బాల్‌పెన్‌తో రాయాలి.

4. ఈ పేజీలలో ఇచ్చిన ప్రశ్నావళి, కూపన్‌లని పూర్తి చేసి వ్యాసంతో పాటు విధిగా పంపాలి. వ్యాసం రాయనివారు కూడా ప్రశ్నావళి పూర్తి చేసి పంపవచ్చు.

5. పోటీకి పంపిన వ్యాసాలని ఎటువంటి సందర్భంలోనూ తిప్పి పంపటం సాధ్యంకాదు. కాబట్టి వాటితో పాటు స్వంత చిరునామాకల, స్టాంపులు అంటించిన కవర్లు జతపరచవద్దని కోరుతున్నాము.

6. గడువుతేది 31-5-1986 ఆ తర్వాత అందిన వ్యాసాలు పరిశీలింపబడవు.

7. ఈ పోటీలో తుది నిర్ణయం సంపాదకునిదే. పోటీలో పాల్గొనే వారంతా దానికి బద్ధులై ఉండాలి. దీని విషయమయి ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

8. పోటీకి పంపే వ్యాసాలని సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ-520003 అన్న చిరునామాకి పంపాలి. కవరుమీద "నాకు నచ్చిన వ్యక్తి వ్యాసరచన పోటీకి" అని స్పష్టంగా రాయాలి.

పాఠకులందరూ ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొని దీనిని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము.

–సంపాదకుడు

ప్రశ్నావళి

ముగింపు తేదీ : 31-5-1986

1. నాకు ఎక్కువ నచ్చిన శీర్షిక ____________________

2. కథలు	చదువుతాను	☐	చదవను	☐
3. సీరియల్ నవలలు	చదువుతాను	☐	చదవను	☐
4. సినిమా శీర్షిక	చదువుతాను	☐	చదవను	☐
5. న్యూఢిల్లీ లేఖ	చదువుతాను	☐	చదవను	☐
6. హైదరాబాద్ నోట్‌బుక్	చదువుతాను	☐	చదవను	☐
7. బొమ్మల కథ	చదువుతాను	☐	చదవను	☐
8. వారఫలాలు	చదువుతాను	☐	చదవను	☐
9. ప్రశ్నావళి	చదువుతాను	☐	చదవను	☐
10. డాక్టర్ సలహాలు	చదువుతాను	☐	చదవను	☐
11. ధర్మపథం	చదువుతాను	☐	చదవను	☐
12. కార్టూన్‌లు	చూస్తాను	☐	చూడను	☐
13. కవిత	చదువుతాను	☐	చదవను	☐
14. ఉత్తరాలు	చదువుతాను	☐	చదవను	☐
15. సినిమా శీర్షికలో సినిమా ప్రముఖులతో ఇంటర్వ్యూలు	ఉండాలి	☐	ఉండనక్కరలేదు	☐
16. వ్యాసాలు	చదువుతాను	☐	చదవను	☐
17. ఆంధ్ర సచిత్ర వారపత్రికకి లేఖలు	రాస్తాను	☐	రాయను	☐
18. ఆంధ్ర సచిత్ర వారపత్రిక నాకు సక్రమంగా	అందుతోంది	☐	అందటంలేదు	☐
19. నేను ఆంధ్రసచిత్ర వార పత్రికని తెప్పించేది	ఏజెంటుద్వారా	☐	పోస్టుద్వారా	☐
20. నేను ఆంధ్రసచిత్రవార పత్రికని ప్రతివారం షాపులో కొంటాను	అవును	☐	కాదు	☐

(తగిన విధంగా ఆయా గడులలో ✓ గుర్తుపెట్టండి)

- -

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

"నాకు నచ్చిన వ్యక్తి"

వ్యాస రచన పోటీ

వ్యాసం రాసిన వారి పేరు ....

పూర్తి చిరునామా ....

....

....

....

KASI


మళ్ళీ మళ్ళీ తిరిగి చూస్తారు జనం
సూపర్ రిన్‌తో తళతళలాడే
ఆ తెల్లదనం
SUPER
RIN
STRIKES WHITER
సూపర్ రిన్‌తో తళతళలాడే తెలుపు
మరే ఇతర డిటర్జంట్ బిళ్ళ లేదా బార్ కంటే తెలుపు
హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

రాదాకృష్ణన్ సమక్షంలో గొల్లపూడి మారుతీరావు 'రాగరాగిణి' నాటకంలో హీరో తల్లి వేషం వేశాను. డాక్టర్ రాజారావు అధ్వర్యంలో 1960-61లో అల్లూరి సీతారామరాజు నాటకంలో కోయగూడెం నాయకురాలుగా నటించాను. ఇది 50 సార్లు ప్రదర్శితమయింది. మద్రాసు దక్షిణభారత హిందీ ప్రచార సభవారి అనార్కలీ హిందీ నాటకంలో అక్బర్ పట్టపురాణిగా నటించాను. తమిళ నాటకాలలో నటించాను. హిందీ రక్తకన్నీరు ఖూన్‌కి ఆసూఁలో వ్యాంప్ తల్లి వేషం వేశాను. ఈ నాటకం 60 సార్లు ప్రదర్శితమైంది. 20 సినిమాలలో నటించాను. 1939 నుంచి నేటివరకు రేడియో ఆర్టిస్టును. విజయవాడ రేడియో వారోత్సవాలలో (1959) స్త్రీలకు ప్రత్యేకం అనే నాటకం నిర్వహించి నటించాను. పెక్కు నాటకాలకు దర్శకురాలిని. 1967లో సినీ నటి సావిత్రి దర్శకత్వం నిర్వహించిన 'చిన్నారి పాపలు' సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశాను. 1944లో శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి విద్యాపతి నాటకంలో మంత్రిగా మగవేషం వేశాను. దీనిలో అందరూ స్త్రీలే నటించారు. ఆంధ్ర నాటక పరిషత్తు నిర్వహించిన నాటక పోటీలలో 22 సార్లు న్యాయ నిర్ణేతగా వ్యవహరించాను. తమిళ రంగస్థలం, తమిళ నాటకాలు చాల ముందుకు పోయాయి. మనకంటే వంద సంవత్సరాలు ముందున్నారు అని అన్నారు. ఈమె నటనలో చాలమందికి శిక్షణ ఇచ్చారు వారిలో శ్రీమతులు బి. ప్రమీల, మమత, సునీత



ప్రముఖ సాంస్కృతిక సంస్థ "కళాసాగర్" ఇటీవల ఏర్పాటు చేసిన "షాడో మాజిక్" కార్యక్రమంలో షాడో కళ్ళకు కట్టుకున్న గంతలు పరీక్షిస్తున్న కళాసాగర్ కార్యదర్శి శ్రీ సుభాన్, ప్రసిద్ధ దర్శకులు శ్రీ జంధ్యాల

చలనచిత్రరంగంలో ప్రస్తుతం అనేక నాటకాల్లో వున్నారు. నాటకరంగానికి ఇంత చేసినా, సరోజినిగారికి మిగిలింది సేవే. ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం నెలకు 150 రూపాయలు ఉపకార వేతనం ఇస్తున్నది. ఇప్పటి లెక్కన ఇది ఎంత? దేనికి చాలుతుంది? అయినా సరోజినిగారు సంతృప్తితో నిండుగా వుంటారు. ఇప్పుడామె నివాసం హైదరాబాద్ పరిసరాలలోని కూకట్‌పల్లిలోని ఓల్డ్ ఏజ్ వెల్‌ఫేర్ సెంటర్‌లో. ఈ సెంటర్ నిర్వాహకులు శ్రీమతి ఎం. రమణమ్మగారు. ఈమెను ఎంతో ప్రేమగా చూస్తారు. రాష్ట్రప్రభుత్వం మొన్నటి ఉగాదినాడు సరోజిని గారిని సత్కరించి, వేయిన్నూట పదార్లు బహూకరించింది. కాని, ప్రభుత్వం ఇలాటివారి జీవిక ఒడుదుడుకులు లేకుండా జరగడానికి శాశ్వతంగా సహాయపడాలి.

ఉపశ్రుతి:-

ఒకమారు శ్రీ సాళ్వ వెంకటసుబ్బయ్యగారు (మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీ తెలుగు ప్రొఫెసర్ శ్రీ సాళ్వ కృష్ణమూర్తి తండ్రిగారు) మహానంది మహాత్మ్యం గురించి ఎవరితోనో చర్చిస్తున్నారట. ఆ చర్చను ఒక గొల్లవాడు శ్రద్ధగా వింటున్నాడట. రెండవ పండితుడు ఆ గొల్లని చూచి, ఏమిది, ఏమైనా అర్థమైందా?- అని అడిగారట. ఆతడు నవ్వి, మీ చర్చలో దశావతార వర్ణన ప్రసక్తి వచ్చింది. దానిని ఒక పద్యంలో వర్ణించవచ్చు. ఎంత కష్టపడ్డాడు కవి పాపం?- అన్నాడట. నీవు ఒక పద్యంలో వర్ణించగలవా?- అని ఆ పండితుడు సవాలు చేశాడట - ఆ గొల్ల మళ్ళీ నవ్వి "మృగద్వంద్వం జల ద్వంద్వం నరషట్కంత దైవచా" అని చెప్పి, సగం శ్లోకం మీకు వదిలాను ఏమైనా చెప్పుకోండి -అన్నాడట. పామరుడుగా కనిపించే అతని పాండిత్యానికి వారిద్దరూ ఆశ్చర్యపడి లేచి నిలబడి గౌరవించారట

—తిరుమల రామచంద్ర

పెద్దకథ

బానిసబ్రతుకులు

బలివాడ కాంతారావు

(గత సంచిక తరువాయి),

నేషనల్ హైవే మీదుగా ఆటో పోతోంది. ఒకరి ముఖాలొకరు తొలిసారి స్పష్టంగా చూసుకున్నారు. ఎప్పుడూలేని వెలుగును గోపాలం ముఖంలో చూసాడు వాసు. మనసును మండించుకున్నాడు అని అంతా అన్న ఆ మనసును మెరుగు పెట్టుకున్నట్లునిపించింది. ఈ మెరుగు మనిషికి యింకో మనిషితో సంబంధం వలన వస్తుంది. ఆ వెలుగు యెవరో యింకో ధగధగ మెరిసే మనిషి ప్రకాశం పడగా వస్తుంది. ఇతనిలో యీ మార్పు తెచ్చిన ఆమెను చూడాలని వాసు ఆతృత పడుతున్నాడు.

ఆటో ఆగింది. ఇద్దరూ దిగారు.

"ప్రస్తుతానికి నేనున్న యిల్లు చూపిస్తాను. నివ్వు యీ ఇల్లు నీ ఇంట్లో వాళ్ల కెవ్వరికి చూపించవనే నమ్మకంతోనే నిన్ను తీసుక వెళ్తున్నాను. ఇంకో విషయం. నడు చెప్తాను. అని నేషనల్ హైవే మీదనుంచి వుత్తరవేపు వుండే కొండ మీదకు పోయేరోడ్డు మీద పడ్డారు. 'ఈ రోడ్డుకు యిరువేపులా పాకలే. ఇంచుమించు కొండదిగవ చెరియలు పాకలతో నిండిపోయి వున్నాయి. గోపాలం తీసుక వెళ్లినది అన్నిటికన్నా యెత్తున వున్నది. ఆ వెనుక ప్రక్కన యెక్కడా యిల్లులేవు. ఆ పాక వెనుకనే పెద్ద తంగేడు చెట్టు వుంది. పావు గంటపైగా అక్కడికి చేరడానికి పట్టింది. అక్కడ నిల్చొని చూస్తే పట్టణం అంతా కళ్ల యెదుట వుంది. హాయిగా మంచి గాలి వీస్తోంది. చుట్టుపట్ల తుప్పలపైన పూలతీవలు, రంగు రంగుల పూలమధ్య కుటీరంలా వుంది పాక. పాకలోనికి వెళ్లే ముందు గోపాలం అన్నాడు.

"నీకు అంతా యీ సరికి తెలిసే వుంటుంది. నీకేమైనా అనాలనుంటే అడగాలని వుంటే లేక తెలుసుకోవాలని వుంటే నన్ను అడుగు. నారాయణమ్మని యేమీ అడగొద్దు."

"అలాగే. పదండి" అన్నాడు.

పాకలో ముందు గోపాలం దూరేడు. వెనుకనే వాసు వెళ్లాడు.

"వీడు మా బావ వాసు.." అంటూ నారాయణమ్మతో చెప్పాడు. చాపపరిచి కూర్చోబెట్టింది. టీ చేసి యిచ్చింది.

ముగ్గురూ టీ తాగేక.

"చెట్టు కిందకుపోయి పాడుకుందామా?" అన్నాడు వాసు.

"నా పాటేమిటి వింటావోయ్?"

"ఇంకెవరిది వినమంటారు?"

"నారాయణమ్మ... పల్లెపదాలు అమోఘంగా పాడుతుంది"

నారాయణమ్మ కాటుక కళ్లు ఒక్కసారి సిగ్గుతో మెరిసాయి.

"వీళ్లయ్యకి తప్పెడిగుళ్ళ ఆటవచ్చు. చిన్నప్పటినించి వినేదికదా... ఆలయ, దరువు పట్టేసింది. కోతలపాట నించి కోయ్యోడ పాటవరకు... యెంతవిన్నా విసుగుపుట్టదు."

ముగ్గురూ చెట్టు కిందకు వచ్చారు. ఆ క్రింద కూర్చుంటే పట్నం పట్నం అంతా థియేటరయి పోయినట్లుంది. ముందుగా గోపాలం యెత్తితే నారాయణమ్మ అందుకుంది.

"పన్నెండు పరగణ్ణాలు వానదేవుడా
పంటలు పండాలి "
పేద సాద బతకాలి "
కూలినాలి దొరకాలి "
ఊరికెళ్లిన బావ "
ఉరికురికి రావాలి "
చేటంత మబ్బుపట్టి "
చెరువంతా నిండాలి "
డబ్బుకు తవ్వెడు బియ్యం "
మనిషికిద్దరు పెళ్లాలు "
మూడు రోజుల యెండ "
ముప్పయి రోజుల ముసురు "

ఇలాగానా బజానా కొంత సేపు సాగింది.

"మన చుట్టం వచ్చాడు. వంట చెయ్యవా?" అడిగాడు గోపాలం.

"ఇంటికి వెళ్లిపోతాను."

"నా చాతనైన వంట. కాదనకు బాబూ?"

"ఇప్పుడు వద్దు. రేపు రాత్రి భోజనానికి వస్తాను"

"అలాగే..." అంటూ ఆమె పాకలోనికి వెళ్లిపోయింది. ఇంత యెత్తులో నీరులేకపోయినా గాలిబాగుంది. వెనుకనున్న డొంకలలో మేకలు తిరుగుతున్నాయి. డొంకల మీద తివ్వలపై పిట్టలరుస్తున్నాయి. చెట్టుకింద యిద్దరూ కోపాలు, తాపాలు లేని వాళ్లలా కాస్సేపు మౌనంగా కూర్చున్నారు. గారడ వాడి దగ్గర గారడీ చేస్తే లాభంలేదని తెలుసుకున్నవారు వాసు. అందుకే "మేష్టారూ మీ మీదనున్న మూడుప్రాణాల భారం మోసేసి యిలా యేం వచ్చేసారు?" అన్నాడు స్పష్టంగా చప్పున.

వాసు కారణం అడుగుతాడనుకున్నాడు గాని యిప్పుడే అడుగుతాడని అనుకోని గోపాలం కాస్సేపయ్యాక సమాధానం చెప్పాడు.

"దెబ్బలు తినే బలంలేక..."

"నేను వెళ్లాక దెబ్బలుతిన్నారా?"

గోపాలం నిట్టూర్చి

"ఒకరు చేతో కొట్టారు. కొందరు మాటలతో కొట్టారు. మరికొందరు చేష్టలతో కొట్టారు."

బాధ్యత అన్ని అవమానాలనీ భరింప జేస్తుందనుకున్నాను."

"నన్నేం చెయ్యమంటావ్? నేను చచ్చిపోతున్నానని కలలుగన్న రోజులున్నప్పుడు నేను యెవర్నికాను. దేనికి పనికిరాను. అన్నభావం వచ్చేసింది. సరే! లేద్దాం! ఇంకా తవ్వితే పాతిపెట్టిన శవం బయటపడుతుంది. దాన్ని చూసి మళ్లీ నాలో పోయిన భయం రాగలదు."

అంటూ గోపాలం లేచిపోయాడు.

ఇంటికి వెళ్లేసరికి తండ్రి ఆతృతగా అడిగాడు.

"కలిసావా?"

"కలిసాను?"

"ఎక్కడ?"

"మేష్టారింట్లో"

"వాడికొక యిల్లా?"

"అతని డబ్బుతో లేపుకున్న పాక"

"ఎక్కడుంది?"

"చెప్పకూడదు"

"ఏం?"

"చెప్తే – మీ రెవరైనా వెళ్తారు. వెళ్తే ఆ పాక పీకేసి యింకో చోటికి పోతాడు"

"గతిలేక గంజితాగినోడికి అన్నంపెట్టి చదివించి, వాడికో అంతస్థు యిచ్చానురా."

"ఏనాడూ అతను కాదనలేదు"

"మరి యిదేంపని?"

"సుఖం, శోకంతో జీవితాన్ని కొలుస్తాంగానీ, అంతస్థులతో కొలుస్తామా?"

"ఇప్పుడూ అతని దగ్గగ పాఠాలు నేర్చుకుని వచ్చాడు వాసు. ఊరుకొంట నాన్నా?" అంది పావని చిరాగ్గా.

"నీ దగ్గరా మేష్టారు పాఠాలు నేర్చుకున్నట్లున్నారు." అనేసి అక్కడనించి వెళ్లిపోయాడు ప్రక్క గదిలోనికి.

★ ★ ★ ★

మరుచటి రోజు చీకటి పడక ముందే వాసు గోపాలం గుడిసె దగ్గరకు వెళ్లాడు. గోపాలం యింకా రాలేదు. నారాయణమ్మ వాసును లోపలకువచ్చి చాపమీద కూర్చోమంది కూర్చున్నాడు. తెచ్చిన పేకెట్ పక్కనే

పెట్టుకున్నాడు. పాక పెరటకు చిన్న వంటకొట్టులా వుంది అక్కడ కూరగాయలు తరుక్కుంటుంటే వాసు మాటలు కలిపాడు

"ఏం కూర?"

"వంకాయ ముద్దకూర"

"ఏకూరైనా వండివచ్చుగానీ వంకాయ ముద్దకూర రుచిగా వండటం చాలా కష్టం"

'గోపాలంగారే నేర్పించారు"

"బాగా వండుతారాయన మీ వూర్లో యేంవండేదానవు?'

"ఏం వంట?పల్లెటూరివంట ఇంత వుప్పు ఇంత కారం యేసి వుడకేసేవాళ్లం ఇన్ని రుచులుంటాయని యెన్నడూ అనుకోలేదు "

"తెలియక అడుగుతాను పట్నం యెందుకొచ్చేసావ్?

అదంతా పెద్ద కత మీతో చెప్పి మీ మనసేల పాడుసెయ్యాల "

"ఫరవాలేదు వింటాను చెప్పు"

"మొగోడెలాగేనా బతికేస్తాడు గానండి, ఆడదానికి నానా పత్రాకులు'

'ఏం?"

'ఆడదానికి గులాబి పువ్వు అంటూనే తెంపేస్తారండి ఆడదాన్ని సూస్తే అవతారం యెత్తినోలే ఎక్కువ అంబోతుల్లా పరుగెత్తుతారు పందుల్లా దొర్లుతారు నిలబడితే గుండెసి కొట్టారు అడ్డడు మినుములు తిని రెండ్వడ్ల పాలు తాగి కొవ్వినాడిలో అదే రకతం, పస్తులు చేసిన ఆడదానిది అదే రకతం కదా - అంబపైత్యాలు పెంచుకొని ఆడదాన్ని, చెట్టును నరికి చీరేసి వంట చెరుకుగా అమ్మేసినట్లు చేస్తే

"నిన్ను అలా చేసారా?'

"మరి అడక్కండి ఆ సంగతులు గుండె బెదరుతున్నాది నివ్వేం పాపం ఎరుగనిదానివి కదా!

'తెలిసి పాపాలు ఎవరూ సెయ్యరండి పాపాలు చెయ్యిస్తారండి చెయ్యించినోలు తప్పుకపోతారు చేసినోలు దొరికిపోతారు "

అలా దొరికిపోయావా?'

నారాయణమ్మ మౌనం దాల్చింది

ఏం వూరుకున్నావ్?"

'సుఖంకి పోతే శోకం కుక్కారు! ఒకరు కాదు కట్టుకున్నోడి దగ్గర్నుంచి కలిసినోడి వరకు

అంటూ వెక్కి వెక్కి యేడుస్తూ తమరూ మరసిపోయిన పైనాన్ని కెలికి

'నారాయణమ్మా! గోపాలంకు పెళ్లం, ఎదిగిన కూతుఁరు ఒక కొడుకు వున్నారని తెలుసా?'

"తెలుసండి' అంధి కళ్ళు తుడుచుకుంటూ

"తెలిసి యీయన్ని యిక్కడ ఎందుకు యిలా కట్టిపెట్టేసావో?"

"నేనేం కట్టేలేదండి. ఉచ్చుల దొడ్లో దొర్లుతున్నవోడ్ని తీసి పక్కనేసుకున్నాను. నన్ను కలుసుకున్నాక మనిషయ్యానన్నారు. ఆ మాటలెంత నిజమోగానీ నన్ను మాత్రం మనిషి గారంగా సూసుకుంటున్నారు అలాంటి బాబుని నరకంలో తొయ్యమంటారా? నాలాంటి పాపిష్టిది అలాటిదేముడులాంటి బాబుకి యేటివ్వగలను?నన్ను నాను మరిసిపోనాను. అంతా ఆ బాబే ఆ బాబే నిజం నాను అబద్ధం "నాను మిగల్ను, ఆ బాబే మిగల్నాడు .. మిరెలిపోండి బాబూ . యెలిపోండి

వాసు లేవకపోటంతో ఆమె లేచి పెరటికి వెళ్లిపోయింది కొన్నేపు చూసి వాసు బయటకు వచ్చాడు పొద్దు సగం క్రుంగింది ఆ యెర్రని వెలుగులో తంగేడు చెట్టు క్రింద నారాయణమ్మ కూర్చొని వుంది మెల్లగా అక్కడికెళ్లాడు

నారాయణమ్మా! ఇంకెప్పుడూ యే విషయం అడగను వెళ్ళు వంకాయ ముద్దకూర వండు' అన్నాడు

కళ్ళు తుడుచుకొని నారాయణమ్మ పాక వేపు వెళ్లిపోయింది వాసు చెట్టు కింద కూర్చున్నాడు పొద్దును కప్పడానికి కదిలిన తెల్ల మేఘాలు యెర్రగా మండి కదలుతున్నాయి అర్ధచంద్రుడు ఆకాశం నోటిలో నవ్వుతూ, అప్పుడే కనిపిస్తున్నాడు కొన్నేపయ్యాక యీ నవ్వు చుట్టూ మిణుగురులా చుక్కలు కదులుతున్నాయి

గోపాలం యింకా రాలేదు పాక నించి హరికెన్ లాంతరు వెలుగు కనిపిస్తోంది గోపాలం గుర్తుకొచ్చి అనుకున్నాడు "ఓ బాటసారికి యిల్లూ పెళ్లాం పిల్లలూ సమకూరాయి అయినా భతకలేక మళ్లీ బాటసారి అయిపోయాడు త్రోవలో తారసిల్లిన యీ తంగేడు పువ్వును చూసి ఆగిపోయాడు మన్మధుడు పంపిన మోహిని అనుకుని మనసు కట్టుకోలేకపోయాడు "

ఇలా ఆలోచనలు పొంగించే ఆహ్లాదకరమైన



బానిస బ్రతుకులు

వాతావరణం. ఊరంతా వెలిగిపోతూ తన కౌగిలిలోనికి కోరి వచ్చిన అతివలా వుంది. తన చిన్ననాడు చీకటిలో చిక్కుకున్న యీ పట్నం తన తల్లిలా ఆప్యాయంగా తాకి జోకొట్టినట్లుండేది. ఏవేవో జ్ఞాపకాల పరిధిలో పడి బయటకు రాలేకపోయాడు.

అంతలో గోపాలం వచ్చాడు. "అర్జంటు పని తగలటం వలన ఆలస్యమైందని "సంజాయిషీ యిస్తూ "ఇంకా వంట కాలేదు. ఇక్కడే కబుర్లు చెప్పుక కూర్చుందాం అన్నాడు. ఆకాశం నించి ప్రసరిస్తున్న ప్రకృతి వెలుగు -పట్నంనించి ప్రసరిస్తున్న కృత్రిమ వెలుగులో యిద్దరూ ఒకరినొకరు చూడగలుగుతున్నారు. సహజం, కృత్రిమం రెండూ బతకడానికి అవసరమన్నట్లు వాళ్ల ముఖాల్లో మారే భంగిమలు చెప్తున్నాయి. సహజమైన చిరునగవుతో పాటు కోరి తెచ్చుకున్న మందహాసం కూడా ముఖాన వెలిగించుకుంటున్నారు.

"ఏమిటి? వచ్చిన దగ్గరనించి నా మీద చాలా రిసెర్చి చేస్తున్నావని విన్నాను" అన్నాడు గోపాలం నవ్వుతూనే.

"అలా అని ఎవరు చెప్పారు?"

"నేనేం మందులు తినేవాడినో కూడ తెలుసుకున్నావట"

"ఏ జబ్బో తెలుసుకోడానికి! అంతే. నారాయణమ్మతో కూడా మీరు రాక ముందు మాటాడాను."

"నిన్నెవరు మాటాడమన్నారు?"

"నిజం తెలుసుకోడానికి."

"కళ్లెదరగా వున్న నిజం చూడకపోతే నా తప్పా?"

"ఏమిటండి ఆ నిజం? ఇంట్లో పెట్టుకుని పిల్లనివ్వటం తప్పా? ఇంటి బాధ్యతలను అప్పజెప్పటం తప్పా? అనవసరమైన ఖర్చుల గురించి అడగటం తప్పా?"

"అందుకు నేను యింటి నించి నేను బయటికి రాలేదు."

"మరి దేనికి?"

"నివ్వు వెళ్లాక ఆ యింట్లో వుండలేకపోయాను"

"ఏం?"

"అంతవరకూ ఆ యింట్లో కనీసం నీ ఒక్కడి గౌరవం నన్ను ఆ యిల్లు వదలకుండా చేసింది. నివ్వు వెళ్లిపోయాక నేను పూర్తి బానిసనయిపోయాను. నేను బాండెడ్ లేబర్గా బతికాను. మీ అక్కకు ముట్టుకోడానికి కూడా నాకు స్వతంత్రం లేదు. ఏదో భయం - ఆ భయంతో ముట్టుకుంటే ఒళ్లు వణికిపోయేది. ఇదేదో జబ్బనుకొని నానా మందులు, ఇంజక్షనులు వాడాను. నాకే జబ్బూ లేదని నారాయణమ్మ నిరూపించింది. ఎలా? మీ అక్క యివ్వలేని స్వతంత్ర భావం యీ నారాయణమ్మ నాకిచ్చింది. ఇక్కడే రెక్కలు కట్టుకుని యెగురుతున్నాననిపిస్తోంది ... ఈ యెత్తు నించి చూస్తే మీ మేడ ఒక నరకంగా కనిపిస్తోంది ..." పెద్ద నిట్టూర్పి "హమ్మయ్య! ఎలాగో ఆ నరకం నించి బయటపడ్డాను."

ఇంటి విషయాల్లో యింత వివరణ యిదివరకెప్పుడూ వినని వాసు హఠాత్తుగా ప్రశ్నలు వెయ్యకుండా వూరుకోగానే గోపాలం మరి మాటాడలేదు. ఇన్నాళ్ళు యింత విషాదాన్ని దాచిన నవ్వు యిప్పుడు గోపాలం ముఖంనించి తొలిగిపోయింది.

భోజనాలయ్యాయి. తరువాత

"ఇదిగోండి. మీ కోసం ... నారాయణమ్మ కోసం బట్టలు తెచ్చాను. ఇక్కడ కొన్నవి కావు" అని అందిచ్చాడు.

ఆ సిమ్మెంటు రంగు పువ్వుల నైలెక్సు చీర పట్టుకుని గోపాలం ప్రశ్నార్థకంగా చూసాడు.

"మా అక్కకు తెచ్చిన చీరల్లో ఒకటి అట్టిపెట్టాను. ఎవరికైనా యిద్దామని. దగ్గరి వాళ్ళు యింకెవరున్నారు?" వెళ్లిపోతుంటే గోపాలం "మళ్లీ యెప్పుడొస్తా" వన్నాడు.

"నన్ను ఆలోచించనివ్వండి. అవసరమైతే వస్తాను" అని వెళ్లిపోయాడు.

* * * *

మరుచటి రోజు ఉదయం

"ఏమన్నాడురా?" అని తండ్రి అడిగితే

"ఏమంటారు? ఇల్లు వదిలేసాక తిరిగి రావటం అంత సులువా?

"అసలు యెందుకు వెళ్లిపోయాడో తెలుసుకున్నావా?"

"త్వరలో తెలుసుకుంటాంలెండి."

"ఆ మచ్చ యెలానూ వచ్చింది. పొరపాటు అయ్యేపోయింది. నా లోభం నన్నే తిన్నాది. సరే దాని మాటకేం గానీ ఎవరి ఖర్మ వారిది. నీ సంగతి తేల్చు"

"నా సంగతేమిటి?"

"నీ పెళ్లి?"

"నాకేం తొందర?"

"ఈ గొడబతో తొందరపడకపోతే యే సమయంలో యేమవౌతాదనన్న అధైర్యం వచ్చేసింది."

"ఇంత గొడబ యింట్లో జరిగాక నన్ను యింకా పిల్లనిస్తామని వస్తున్నారా? నేను నమ్మను"

"నివ్వు నమ్ము నమ్మకపో. పోటీల మీద వస్తున్నారు"

"మూడేళ్ల క్రితం యెవరూ పోటీ పడనిది యిప్పుడు పడతున్నారంటే యెలా నమ్మమంటారు?"

"ఇప్పుడు నీ విలువ బాగా పెరిగిపోయింది. పదేళ్లలో కోటీశ్వరుడవైపోవా? అందుకే బజారులో నీ విలువ లక్షల్లో వుంది."

"నేను తిరిగి వెళ్లటం లేదని వాళ్లకు తెలుసా?"

"ఏం? ఉద్యోగం పోయిందా? అందుకేనా తెలియపర్చకుండా వచ్చేసావు?"

"నీ మీద యేమైనా నేరాలు మోపారా ఉద్యోగంలో?"

"లేదు."



ఆచార్య తిరుమల

"అక్షరాగ్ని'కి జ్యోతిర్మయి స్మారక అవార్డు

స్వర్గీయ జ్యోతిర్మయి పేరిట ఆమె భర్త కొంపెల్ల విశ్వం నెలకొల్పిన జ్యోతిర్మయి స్మారక అవార్డు ఆచార్య తిరుమల వచన కావ్యం 'అక్షరాగ్ని'కి లభించింది. నిర్ణీత గడువు లోగా వచ్చిన 143 కవితా సంపుటులను పరిశీలించిన న్యాయనిర్ణేతల సంఘం 'అక్షరాగ్ని'కి అవార్డును ఇవ్వాలని తీర్మానించింది. మే 17 వ తేది జ్యోతిర్మయి జన్మదినం రోజున మద్రాసులో ఆచార్య తిరుమల జ్యోతిర్మయి స్మారక అవార్డు పేరిట 1,116/– అందుకుంటారు.

నెల్లూరులో ఉగాది కవితల పోటీ

నెల్లూరు టౌన్ జేసీస్ సింహపురి సాహితీ సమాఖ్య సంయుక్తంగా ఉగాదినాటి ఉదయం రాష్ట్రస్థాయి కవితల పోటీ నిర్వహించబడినది. వివిధ ప్రాంతాల నుండి 67 మంది కవులు పోటీలో పాల్గొన్నారు. కవితా గోష్ఠిలో 38 మంది కవులు తమ తమ కవితలు చదివి వినిపించారు.

ఆ సాయంత్రం జరిగిన సాహితీ సదస్సుకు సాహిత్య రత్న శ్రీ సి.సి. సుబ్బరాయుడు శ్రేష్ఠి అధ్యక్షత వహించగా, అభ్యుదయ కవి శ్రీ నాగభైరవ

కోటేశ్వరరావు ప్రధాన ఉపన్యాసకులుగా, ప్రముఖ కవి శ్రీ మోనా, ఇండియన్ బాంక్ మేనేజరు శ్రీ యస్.యస్.యస్. శర్మ వక్తలుగా, కళాప్రపూర్ణ మరుపూరు కోదండరామిరెడ్డి, డి.పి.ఆర్.ఓ. శ్రీ రత్నం, లాయర్, పత్రికా సంపాదకులు శ్రీ తుంగా రాజగోపాలరెడ్డిగార్లు సభను ఉద్దేశించి ఉపన్యసించారు. జేసీస్ అధ్యక్షులు శ్రీ జి. రాధాకృష్ణ, సమాఖ్య అధ్యక్షులు శ్రీ సి.హెచ్. రామూర్తిగార్లు కూడా వేదికను అలంకరించారు.

కవితల పోటీలలో ప్రథమ బహుమతి పొందిన శ్రీ ఎండ్లూరి సుధాకర్, ద్వితీయ బహుమతి పొందిన శ్రీ పరిమి ఐజాక్ ప్రవీణ్, తృతీయ బహుమతి పొందిన శ్రీ వి.ఆర్. గణపతి, ప్రత్యేక బహుమతులు పొందిన శ్రీయుతులు డి. గురురాజారావు, అల్లూరు ఉపేంద్రరెడ్డి, డా. ఈదూరు సుధాకర్, కన్సొలేషన్ బహుమతులు పొందిన శ్రీయుతులు పణిదపు వీరబ్రహ్మం, మునికేశవలరెడ్డి, వెసల లక్ష్మీకాంతారావు, గుంటూరి వెంకట రమణయ్య దుర్భా కమలాకరరావు గార్లకు శ్రీ నాగభైరవ నగదు బహుమతులతో పాటు షీల్డులు పంచిపెట్టారు. కార్యదర్శి జేసి బి. సుబ్బారావు స్వాగత సత్కారాలతో ప్రారంభమయిన ఈ కార్యక్రమం జేసి. పి. ప్రసాద్ వందన సమర్పణతో ముగిసింది.

కళాసాగర్ వార్షికోత్సవం

ఏప్రిల్ నెల 20 వ తేదిన జరుగవలసి వున్న కళాసాగర్ 14వ వార్షికోత్సవాన్ని అనివార్య కారణాల చేత మే 11వ తేది నాటికి మార్చబడినది. అందుచేత 12వ కళాసాగర్ ఫిలిం క్రిటిక్స్ అవార్డ్స్ ఫంక్షన్ మద్రాసులోని మ్యూజిక్ అకాడెమి హాలులో మే 11వ తేది సాయంకాలం 6 గం.లకు జరుగుతుంది. ఈ



ఆంధ్రప్రదేశ్ స్పెషల్ కమిషనర్ ఏర్పాటు చేసిన అక్షయ ఉగాది ప్రత్యేక కార్యక్రమంలో పద్మశ్రీ రాధా రాజారెడ్డిగార్ల శిష్యురాలు కుమారి రాణీ కౌసల్య కొత్త ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్‌లో చక్కటి కూచిపూడి నృత్య ప్రదర్శననిచ్చి పురప్రముఖుల, పార్లమెంటు సభ్యుల, ప్రేక్షకుల మన్ననలనందుకున్న సందర్భంగా తీసిన చిత్రం.

ఉత్సవంలో శ్రీయుతులు శోభన్‌బాబు, సి. హెచ్. రామోజీరావు, మురళీమోహన్, విజయశాంతి, సుధాచంద్రన్, ఊర్వశి శారద, సుత్తివేలు, కోట శ్రీనివాసరావు, రమాప్రభ, ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల మొదలగు సినీ ప్రముఖులు వేలాది నగర ప్రముఖుల సమక్షంలో కళాసాగర్ ఫిలిం అవార్డులను అందుకుంటారు. ☐

బానిస బ్రతుకులు

"ఎవరితో నైనా జగడమాడావా?"

"లేదు"

"మరి యిక్కడుండి ఏం చేస్తావ్?"

"ఒక కిళ్ళీ షాపు పెట్టుకుంటాను"

అదేం పనిరా? "అల్లుడలాగ చేసాడని సగం చచ్చాను. నువ్విలా చేస్తే మిగతా సగ ప్రాణం పూడుతుంది."

"అక్కడకు వెళ్ళే ముందు డబ్బే సర్వస్వం అనుకున్నాను. అదే గౌరవం, సుఖం అన్నీ యిస్తుందనుకుని అంత తాపత్రయపడి వెళ్ళాను. చిన్నప్పటినించి చందమామను కోరినట్లు డబ్బునే కోరుకొనేటట్లు పెంచారు. ఈ పచ్చని భూమినించి ఆ చందమామ దగ్గరకెళ్తే గుట్టలే కనిపించాయి."

"ఈ నిరాశ యెందుకొచ్చిందో నాకేం అర్థంకాలేదు.

"ఎందుకా! అక్కడ మిరన్న డబ్బుకు విలువలేదు. ఆ డబ్బు నేను బానిసగా సంపాదించాను." "అంటే అక్కడ యెవరిల్లల్లో చాకిరీ చేసావురా?"

"కాదు ఉద్యోగమే చేసాను. ఉదాహరణకు ఒక చిన్న విషయం చెప్తున్నాను. అక్కడ ఒక రెస్టారెంటులో కుర్చీలో నేను కూర్చుని తింటుంటే ఆ దేశం మనిషి వస్తే నేను కుర్చీ ఖాళీ చేసి వాడికివ్వాలి. ఇవ్వకపోతే నా బతుకు హేయమైపోతుంది. నేను అక్కడ వాళ్ళ డబ్బుతో కట్టి పెట్టేసిన బాండెడ్ లేబర్‌ని - బానిసను. ఆ బానిస బతుకు బతికేకన్నా నా దేశంలో కిళ్ళీషాపు పెట్టుకుంటే సుఖసంతోషాలతో హాయిగా వుంటాను."

తండ్రి తల పట్టుకుంటే అదంతా వింటున్న పావని తమ్ముని వేపు కొర కొర చూస్తుంటే, వాళ్ళ వేపు నిదానంగా చూస్తూ "మన యిల్లు మేష్టారికి ఆ పరాయి దేశంలా అనిపించింది. ఇప్పుడున్న పాక అతనికి నేను పెట్టబోయే ఖిళ్ళీషాపు. మేష్టారు ఆ పాకలో స్వతంత్రంగా బతకడం నేర్చారు. ఇక యీ బానిస బ్రతుక్కి వచ్చే అవకాశంలేదు." అని వాసు అంటే యిద్దరూ తల దించేసారు.

(అయిపోయింది)

Printed and Published for Nageswara Rao Estates Private Ltd.,
by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3,
Editor: S. Radhakrishna; Phones :- Business : 61247, 61248, Editorial : 75667

జయసుధ సమాధానాలు



దువ్వాడ శ్రీకాంత్, కాశీబుగ్గ

మన హీరోలు తమ పుత్రుల్ని మాత్రమే వారోలుగా రంగ ప్రవేశం చేయిస్తున్నారు పుత్రికలను మాత్రం హీరోయిన్స్‌గా ప్రవేశ పెట్టడం లేదు దీనికి కారణం తెలియజేస్తారా?

గతాన్ని ఓ సారి నెమరేసుకోండి. ప్రస్తుతం లేకపోయినా త్వరలో మీ పశ్నకు సమాధానం లభిస్తుంది.

కె. వి. పద్మావతి, నిడుద్రోలు

మి నటనంటే చాలా యిష్టం. ఈ మధ్య మిరు నటించిన 'శ్రీమతిగారు' చూశాక చాలా బాధ కల్గింది వీనికి మి సమాధానం?

ఆ పాత్ర స్వభావం అటువంటిది.

జె. వెంకటేశ్వరరావు, సికింద్రాబాద్

మిరు మొదటగా సినిమారంగం ప్రవేశం చేసినప్పుడు పొందిన అనుభూతిని, అగ్రనటిగా నేటి మి అనుభూతిని తెలుపరూ –

నాటి నా మొదటి చిత్రం 'పండంటి కాపురం' లో నటించినప్పుడు కొంచం భయం ... భయం అన్పించింది. ఈ నాడు అనుభూతులు అంటూ ఏమి లేవు. చక్కని పాత్రలు ధరిస్తున్నప్పుడు మాత్రం ఆ పాత్రల స్వభావాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకుని నటిస్తున్నాను.

జి. వి. నాగేశ్వరరావు, వలవేరు

నాకు రామరాజ్యం అక్కర్లేదు కృష్ణుడు రాజ్యం వస్తే బాగుంటుంది అనుకుంటున్నాను దినికి మి సమాదానం?

మి ప్రశ్నకు నా సమాధానం –?

రాజకీయం గురించి చెప్పేంత స్థాయికి నేను యింకా ఎదగలేదు.

ఆర్. శివనాగేశ్వరరావు, తెనాలి

మి దృష్టిలో ప్రేమికులు ఎలా వుండాలి?

చిలకా–గోరింకల్లా.

ఉత్తమ ప్రశ్న

యం. చక్రాచార్యులు, నల్లగొండ

సినిమాకు మంచిపేరు రాకపోయినా బాగా నటించామన్న తృప్తి గొప్పదా? పేరు వచ్చిందనే తృప్తి గొప్పదా?

జయాపజయాలు దైవాదీనాలు. ఒక పాత్రలో కష్టపడి నటించినప్పుడు ఆర్థికంగా చిత్రం విజయం కాకపోయినా ఆ పాత్రలో కష్టపడి నటించినందుకు, ప్రేక్షకులు చూపించే అభిమానాలే ఆ నటీనటులకు తృప్తిని, సంతృప్తిని కలుగజేస్తాయి.

ఎ. లక్ష్మణరాజా, హైద్రాబాద్–29

భాషకు అందనిది ఏంటి?

బంధం ... అనుబంధం.

కె. వెంకటేశ్వరరావు, ఏలూరు

మిరు యిదివరలో లా కాకుండా యిప్పుడు నటన మిద అంతగా శ్రద్ధ చూపడం లేదు అని అంటే ఒప్పుకుంటారా?

ఎంత మాత్రమూ ఒప్పుకోను. ఒక్కొసారి ధరించే పాత్రలు ఆ చిత్రాలు మీకు నచ్చి వుండవు. యీ కారణంగా నా మీద నెపం వేయడం అంత బాగా లేదని అంటాను.

వి. ఈశ్వరరెడ్డి, తిరుపతి

మిరు నటించే చిత్రాలు ఓ ప్రత్యేకతతో మి స్థాయిని పెంచేవిగా వుంటాయి. దీనికి మి కృషి తప్ప మరేదైన కారణం వుంటుందంటారా?

నలుగురి కృషి కలిస్తేనే ఏదైనా ఓ మంచి జరుగుతుంది. అలాగే ఓ చిత్రం సక్సెస్‌కు నటీనటులే కాక దర్శకుడు తదితర సాంకేతిక నిపుణుల అందరి సహకారం వుంటుంది.

బండారు వెంకటేశ్వర్లు, ఖమ్మం

మీకు సినీజీవితం మనశ్శాంతినిస్తుందా?

శాంతి లేకపోతే నటిగా యిన్నాళ్ళు ఎలా కొనసాగగల్గుతాను? మిలాంటి అభిమానులు చూపే అండదండలే మాకు శాంతిని మనశ్శాంతిని కలుగజేస్తుంది.

ఎ. ఆర్. భానుజ్యోతి, పాలకొండ

మి మదిలో నిల్చి మిమ్మల్ని జీవితాంతం మర్చిపోనివ్వని పాత్ర ఏది?

ఎన్నో వున్నాయి. వాటి గురించి యింతకు ముందు "ఆంధ్రసచిత్ర వారపత్రిక"లో నే చెప్పాను. కావాలంటే ఒకసారి చూడండి. □

కూపన్

ఆంధ్రసచిత్రవారపత్రిక

జయసుధ సమాధానాలు

ప్రశ్న: ______________________________

____

____

పంపినవారి పేరు:

పూర్తి చిరునామా:

అభిమాన తారలపై అభిప్రాయం

చలన చిత్ర పరిశ్రమలో ఒక మంచి మనసున్న వ్యక్తిగా, ధైర్యసాహసాలు- కీర్తి ప్రతిష్ఠలు గల నటుడిగా, నిర్మాతగా వుండి దర్శకుడిగా రూపొందిన కృష్ణగారంటే నాకెంతో అభిమానం. అలనాటి మీనా,






పం...టి కాపురం చిత్రాల నుంచి నిన్నటి పల్నాటి సింహం, పచ్చటి కాపురం చిత్రాల వరకు కృష్ణగారు పోషించని పాత్రలేదు. మహా సంగ్రామంలో విప్లవ సింహంగా, పల్నాటి సింహంలో పౌరుష మూర్తిగా, వివిధ చిత్రాలలో లాయర్‌గా, ఇంజినీర్‌గా, డాక్టర్‌గా పలు పాత్రలకు ప్రాణం పోశారు కృష్ణగారు. అయితే కృష్ణగారు శివాజీ చిత్రాన్ని తీయననడం మాలాంటి అభిమానులకు బాధ కలిగించింది. ఆ చిత్రం తీయక పోయినను ఏదైనా చిత్రంలో శివాజీ పాత్ర ధరించి మమ్మల్ని ఆనందింప చేయవలసిందిగా కోరుకొంటున్నాను. ఇంతవరకు తెలుగు చలనచిత్ర చరిత్రలో ఎవ్వరూ చేయ నటువంటి సాహసంచేసి 'సింహాసనం' చిత్రాన్ని నిర్మించిన 'మహామనిషి' కృష్ణగారు. చిత్రాలలో నటిస్తూ కేవలం లాభార్జనే తన ధ్యేయం కాకుండా ప్రజాహిత కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న శ్రీ కృష్ణగారిపై యావద్ ఆంధ్ర ప్రజానీకానికి అభిమానం వుంటుందనుటలో అతిశయోక్తి లేదని నేననుకొంటున్నాను.

యం. శరత్‌కుమార్‌రెడ్డి, సంతపేట, నెల్లూరు.

* * *

నా అభిమాన తార తామర నేత్రి అందాల అభినేత్రి మాధవి. "మాధవి" నటించిన ప్రతి చిత్రం నేను మొదటి రోజునే చూస్తాను. ఆమె అభిమానిని ఎందుకయ్యానంటే ఆమె ఐదు భాషలలోను నవరసమైన పాత్రలు పోషించి తన ప్రతిభను నిరూపించు కున్నారు. ఆమె నటించిన తొలి తెలుగు






చిత్రం "తూర్పు-పడమర" నుంచి "ఏడడుగుల బంధం" వరకూ అన్ని చిత్రములు చూసితిని మాధవి నటించిన హిందీ చిత్రాలలో 'ఏక్‌దూజె కెలియె, అంధాకానూన్' లలో మాధవి నటించిన పాత్రలు నాకు బాగా నచ్చినవి.

ఈమధ్య మాధవి తెలుగులో మోహన్‌బాబు ప్రక్కనే కథానాయికగా ఎక్కువ చిత్రాలలో నటించుచున్నది అలా కాకుండా అందరి హీరోల ప్రక్కన నటించవలెనని మా కోరిక. ఆంధ్రుల అందాల అభిమాననటుడు "అక్కినేని" ప్రక్కన నటించాలని కోరుచున్నాను.

-అడబాల మరిడయ్యకాపు, దొడ్డిగుంట

* * *

నేను మాదాల రంగారావుగారి అభిమానిని, చిన్న, చిన్న పాత్రలతో సినీ జీవితం ప్రారంభించిన మాదాలగారు, ప్రస్తుతం ఒక సొంత సంస్థను స్థాపించి ప్రజలకోసం ఎన్నో చిత్రాలు నిర్మించారు, నిర్మిస్తున్నారు. ఆయన తీసిన ప్రతి చిత్రం ప్రజలకొక విప్లవ సందేశం. "మాదాల మార్కు" చిత్రాలకు మొదట్లో ... ఆదరణ ప్రస్తుతం లభించడంలేదు. కారణం, మారుతున్న ప్రేక్షకుల అభిరుచి, సెన్సారువారి ప్రవర్తన, నేటి ప్రేక్షకులకు కావలసింది "నవరసభరిత చిత్రాలు" అందులో శృంగార రసం కాస్త ఎక్కువ మోతాదులో ఉంటే చాలు నిర్మాతకు కనకవర్షం. ప్రజలనుంచి "విప్లవం" తప్ప "ధనము"ను ఆశించని నిర్మాత






మాదాల గారికి ఈ ఆర్థిక సూత్రం వర్తించక పోవడం హర్షించదగ్గ విషయం.


ఆర్థికంగా ఎంత నష్ట పోయినా, ఎన్ని అడ్డంకులు వచ్చినా, నమ్మిన సిద్ధాంతాలను విడవక చిత్ర నిర్మాణం సాగిస్తున్న మాదాలగారి కృషి ఎంతైనా అభిలషించదగ్గది.

-జి.యస్. జమీర్‌హుసెన్, వాయల్పాడు చిత్తూరు

* * *

అత్యల్ప కాలంలోనే అగ్రశ్రేణి "కథానాయకుడని"పించుకున్న నందమూరి యువకిశోరం "బాలకృష్ణ" గారంటే నాకు యెనలేని అభిమానం. ఇంతింతై వటుడింతయై అన్నట్టుగా నిన్న గాక మొన్న చిత్రరంగంలోకి హీరోగా ప్రవేశించిన బాలకృష్ణ యీనాడు ఏకైక యువతరం కథానాయకుడుగా నిలబడ్డాడంటే దాని వెనుక అతని కృషి, పట్టుదల, ఏకాగ్రత ఎంతగా ఉన్నాయో అర్థమవుతుంది. తెలుగు ప్రేక్షకులు తమ తండ్రిగార్కి యిచ్చిన గౌరవాన్ని, ఆపాదించి పెట్టిన ప్రతిష్ఠను కాపాడటానికి అహర్నిశలు కృషిచేస్తూ "ఔరా! తండ్రికి తగ్గ తనయుడీబాలుడు" అనిపించుకొంటున్న మా 'బాలయ్య'కు నా అభినందనలు కాని యిక మిదట బాలకృష్ణ 'మంగమ్మ గారి మనవడు, 'భార్యాభర్తల బంధం' లాంటి కథా బలం ఉన్న చిత్రాలనే ఎంపిక





చేసుకోవాలని నా మనవి. అంతేగాక అవార్డులను తెచ్చి పెట్టే క్లిష్టమైన పాత్రలను ధరించి తన నటనాశక్తిని పెంపొందింప జేసుకోవాలని నా కోరిక సంభాషణలు ఉచ్చరించడంలో బాలకృష్ణ మరింత కృషి చేయాలి. సాంఘిక చిత్రాలతో పాటు జానపద, చారిత్రాత్మక పాత్రలను పోషించి అభిమానుల నానందింప చేయాలి.

-పి. గోపినాధ్, నెల్లూరు


*

అన్ని పాత్రలను అతి తేలి... పోషించ గలిగే అందాల తార జయప్రద నా అభిమాన నటి నాట్య ప్రధాన చిత్రాలు ఆమె నటనకు గీటురాళ్ళుగా భాసించినాయి. ఆమె నటన, నాట్యం చూసి ఆమె అభిమానినైనాను.

'సిరిసిరి మువ్వ'గా తారాపథంలో ఒక మువ్వై, సాగర సంగమం వరకు ప్రేక్షక హృదయాలను, సునాయాసంగా చూరగొన్న షిరితూపుల చూపుల నటి జయప్రద.

చక్కని చీర కట్టుతో 'తెలుగువారి ఆడపడుచుల ప్రతీకయా' అనిపించే అరుదైన అందం ఆమె స్వంతం.

'సింహాసనం' సినిమాలో ఆమె హొయలు, లయలు చూసిన ఎవ్వరైనా ఆ అందానికి దాసోహం అవకుండా ఉండలేరు అనటం అతిశయోక్తి ఎంత మాత్రం కాదు.





ఆమెతో ఇంటర్వ్యూ చేయాలన్నది నా చిరకాల వాంఛ!

-వి. మాధవి, కృష్ణనగర్, విజయవాడ □

సంగీత దర్శకుడు చక్రవర్తి



మద్రాస్ సెంట్రల్ స్టేషన్ నుంచి హౌరా మెయిల్ బయలుదేరింది. ఆ ఫస్ట్‌క్లాస్ బోగిలో ఇద్దరే ఉన్నారు. పొడుగ్గా ఉన్న బుర్ర మీసాలాయన; లాల్చీ, పైజామాలో కాస్త పొట్టిగా ఉన్న మరొకాయన. లాల్చీ వ్యక్తి అప్పటికే బిచాణా వేశాడు. బుర్ర మీసాలాయన మాత్రం టేప్ రికార్డర్ ఆన్ చేసి, పరమానందంగా పాటలు వింటున్నాడు. అన్నీ తెలుగు పాటలే. లాల్చీ వ్యక్తికి నిద్ర పట్టడం లేదు. మెల్లగా అటు నుంచి ఇటు తిరిగి పడుకొని, బుర్ర మీసాలాయన వంక చూశాడు.

"క్షమించండి. మీకు నిద్ర వస్తున్నట్లుంది. నాకేమో ఇంకో రెండు మూడు పాటలు వింటేగాని, కునుకు పట్టేలా లేదు. చక్రవర్తి మ్యూజిక్ ఇస్తున్నప్పట్నుంచీ నా కిదో పాడు అలవాటు– ముఖ్యంగా ఇలా ప్రయాణాలలో. నా దగ్గరున్న కేసెట్లన్నీ ఆయన మ్యూజిక్ ఇచ్చిన హిట్ సాంగ్సే ఆయన మ్యూజిక్ అంటే అంతగా పడి చస్తానన్నమాట," అని గుక్క తిప్పుకోకుండా చెప్పుకు పోతున్న బుర్రమీసాలాయన హఠాత్తుగా ఆగి, "మీది మద్రాసేనా?" అన్నాడు.

అవునన్నట్లు తల ఊపాడు లాల్చీ వ్యక్తి.

"తెలుగువారేననుకుంటా?"

"ఆఁ"

"ఐతే, సినిమా ఫీల్డ్‌తో సంబంధం ఉన్నవారేమో! ఉంటే మీకు మ్యూజిక్ డైరెక్టర్ చక్రవర్తి తెలిసే ఉండాలి. ఎంత వెరైటీగా మ్యూజిక్ ఇస్తున్నారండి ఆయన! ఆయన అసలు పేరు కొమ్మినేని అప్పారావట. లక్షణంగా ఆ అచ్చు తెలుగు పేరే ఉంచుకోక చక్రవర్తి అనే పేరెందుకో బెంగాలీబాబు లాగా! ఏ పేరయితేనేం– ఆయన మ్యూజిక్ ఇచ్చిన ప్రతి సినిమానూ చూస్తున్నానే గాని, ఆయన్నింతవరకు చూసి ఎరుగను. ఈ దఫా మద్రాసు వెళ్తే, మీలాంటి వారి ద్వారా ఆయన దర్శన భాగ్యం లభిస్తుందనుకుంటా.... క్షమించాలి మీకు బోర్ కొట్టిస్తున్నట్లున్నాను. మీరు నిద్రపోండి. టేప్ రికార్డర్ వాల్యూమ్ బాగా తగ్గిస్తాలెండి. ఇంకో రెండు పాటలు విన్నాక ఆఫ్ చేసేస్తాను. మీకు అభ్యంతరం లేదనుకుంటా?"

"ఊఁ!" ముసి ముసి నవ్వులతో ముసుగు బిగదన్ని పడుకున్నాడు లాల్చీ వ్యక్తి.

"పాపం! మూగవాడేమో!" అనుకున్నాడు బుర్రమీసాలాయన.

మర్నాటి ఉదయం విజయవాడ స్టేషన్‌లో ట్రెయిన్ ఆగింది. లాల్చీ వ్యక్తి పెట్టే బేడా సర్దుకుంటూండగా బిలబిలమంటూ నలుగురు వ్యక్తులు ఆ బోగిలోకి వచ్చారు. "చక్రవర్తి గారూ గుడ్ మార్నింగ్!" అని ఒకరు. "ఏరా, అప్పారావు కులాసా? చాలా బిజీగా ఉన్న మ్యూజిక్ డైరెక్టర్‌వి సన్మానానికి రాకుండా ఎగ్గొట్టేస్తావేమోననుకున్నా," అని మరొకరు అనడంతో బుర్రమీసాలాయనకు నిద్ర మత్తు పటాపంచలై పోయింది. ఆయన అమాంతంగా లేచి నిలుచొని, "అయ్యో! ఏమి నాకు మతి పోయినట్లుంది. ఏ చక్రవర్తిగారి మ్యూజిక్ అంటే చెవి కోసుకుంటానో, ఏ గ్రేట్ మ్యూజిక్ డైరెక్టర్ దర్శన భాగ్యం కోసం ఇంత కాలంగా తహతహలాడుతూ వచ్చానో– ఆయనతో రాత్రంతా ఒకే బోగిలో ప్రయాణం చేశానా? ఆహా! నా జీవితం ధన్యమైంది," అని చక్రవర్తి రెండు చేతుల పుచ్చుకుని ఆడిస్తూ, "మీరు ఫలానా అని నిన్న రాత్రి ఒక్క ముక్కయినా చెప్పారు కారేమండీ?" అన్నాడు.

"తనను గురించి తను డబ్బా కొట్టుకోవడమంటే అతగాడికి మహా సిగ్గండి," అన్నారు ఆ వచ్చిన నలుగురిలో ఒకరు.

"నో– నో.... అది సిగ్గు కాదు, సార్! వినయం. ఈయన వినయ చక్రవర్తి.... నేను ఇంజనీర్నండీ. రాజమండ్రిలో ఉంటున్నాను. ఆహా! నేడు ఎంత సుదినం!" అంటూ బుర్రమీసాలాయన, చక్రవర్తి చేతిని ఝుళిపించి మెలికలు తిరిగి పోయాడు.

"మీరుఅనుమతిస్తే, నేను దిగిపోతాను," అని చక్రవర్తి, ఆ కబందహస్తాల నుంచి తప్పించుకుని, దిగకపోతే, ఆయనతో పాటే రాజమండ్రి దాకా వెళ్ళవలసి ఉండేదేమో!

1937 సెప్టెంబర్ 8– వినాయక చతుర్థి నాడు మధ్యాహ్నం మూడు గంటలకు గుంటూరుకు తొమ్మిది మైళ్ళ దూరాన పొన్నెకల్లు గ్రామంలో కొమ్మినేని బసవయ్య, అన్నపూర్ణమ్మ దంపతుల నోముల పంటగా ఉదయించిన బిడ్డ కెవ్వుమని రాగయుక్తంగానే ఆలపించాడు.

బసవయ్యగారు చక్కని సంగీత జ్ఞానం కలవారు; ఒకప్పుడు నాటకాలు కూడా ఆడారు. అన్నపూర్ణమ్మ గారికి సంగీతం తెలుసు. పైగా అదే గ్రామానికి చెందిన నాజర్ బృందం బుర్ర కథలు విన్నప్పుడల్లా ప్రభావితుడైన అప్పారావులో సంగీతాన్ని అభ్యసించాలనే అభిలాష అంకురించింది. అది గుర్తించిన తల్లి దండ్రులు రెండేళ్ళపాటు మహావాది వెంకటప్పయ్య శాస్త్రి గారి వద్ద అప్పారావుకు శాస్త్రీయ సంగీతం నేర్పించారు. ఒక పక్క సంగీతం, మరో పక్క తాడికొండలో చదువు నిరాటంకంగా సాగిపోయాయి. గుంటూరు హిందూ కాలేజీలో అప్పారావు ఇంటర్ చదువుతున్నప్పుడు సొంతంగా వినోద్ ఆర్కెస్ట్రా నెలకొల్పి, లలిత సంగీత కచేరీలు తన 17వ ఏటనుండే చేస్తుండేవారు. కాలేజీ వార్షికోత్సవాలలో ప్రదర్శింపబడే నాటకాలలో నటించేవారు. కొంత కాలం పాటు గుంటూరు హిందూ కాలేజ్ డ్రమెటిక్ అసోసియేషన్ కార్యదర్శిగా ఉన్నారు. 1954–58 మధ్య విజయవాడ ఆలిండియా రేడియోలో చాలా సార్లు పాడారు. 1958లో బి.యె. పట్టా పుచ్చుకున్నారు. హిందీ "విశారద", టైప్‌రైటింగ్ హయ్యర్ పాసయ్యారు.


ఒక కచ్చేరీలో అప్పారావు గానమాధుర్యానికి ముగ్ధులైన మంగపతి, అప్పారావుచే హెచ్. ఎం. వి. గ్రామఫోన్ కంపెనీ వారికి కొన్ని ప్రైవేట్ పాటలు పాడించారు. ఆ రికార్డింగ్‌లో నేటి రాజన్– నాగేంద్ర సంగీత దర్శకత్వ ద్వయంలోని నాగేంద్ర పియానో వాయించారు. ఈయన అప్పారావు గాత్రం గురించి విఠలాచార్యతో చెప్పారు. తన్మూలంగా "జయ విజయ" జానపద చిత్రంలో హాస్య నటుడు స్వర్గీయ బాలకృష్ణ కోసం "ఆడాలి పెళ్ళాడాలి" అనే హాస్యగీతం పాడారు అప్పారావు. సినిమా రంగంలో ఇలా ప్రవేశించిన అప్పారావు చేత స్వర్గీయ పామర్తి కూడా కొన్ని డబ్బింగ్ చిత్రాల్లో పాడించారు. 195[illegible] నుంచి డబ్బింగ్ చిత్రాలకు సంభాషణలు కూ[illegible] చెప్పడం మొదలెట్టారు అప్పారావు. శివాజీ గణేశ[illegible] ఎం. ఆర్.రాధాకు తప్ప తమిళ, కన్నడ భాషల[illegible] ప్రముఖ నటులందరికీ డబ్బింగ్ చెప్పా[illegible] ప్రత్యేకించి నాగేష్‌కి డబ్బింగ్ చెప్పాలం[illegible] అప్పారావునే ఎన్నుకునే వారందరూ.

దాదాపు 100 చిత్రాలకు డబ్బింగ్ చెప్పి, 20[illegible] సినిమా గీతాలు గానం చేసిన అప్పారావు "నిలువు దోపిడి" చిత్రంలో శ్రీ ఎన్. టి. ఆర్.కి ఒక పద్యం కూడా పాడారు. యు. విశ్వేశ్వరరావుగారి విశ్వశాంతి సంస్థలో సహాయ, సహకార దర్శకుడుగా, "కంచుకోట, నిలువుదోపిడి, మళ్ళీపెళ్ళి, పెత్తందార్లు," చిత్రాలకు పని చేశారు. 1969లో శోభన్‌బాబుతో "భలే గూఢచారి" చిత్రాన్ని బొంబాయి బసంత్ స్టూడియోలో హోమీవాడియా నిర్మిస్తున్నప్పుడు కోడైరెక్టర్‌గా పని చేశారు.

"కంచుకోట, నిలువుదోపిడి, కంచుకాగడా, మళ్ళీపెళ్ళి" వగైరా విశ్వశాంతి వారి చిత్రాల్లో కె. వి. మహదేవన్ స్వరకల్పనలో కొన్ని గీతాలు రాశారు కూడా. కొన్ని చిత్రాలలో తెరముందు కనిపించారు కూడా

నిర్మాత కె. ఛటర్జీ ప్రోత్సాహంతో "మూగప్రేమ" చిత్రానికి తొలిసారిగా సంగీత దర్శకత్వం వహించారు. (అంతకు ముందు "అంది అంద[illegible] ప్రేమ" అనే డబ్బింగ్ చిత్రానికి మ్యూజిక్ ఇచ్చారు[illegible] రెండో చిత్రం "తల్లీ కూతుళ్ళు"లో తాను రాసిన [illegible] పాటను తానే ట్యూన్ చేసుకున్నారు. ఆ తర్వా[illegible] నుంచి గీత రచన మానేసి, సంగీత దర్శకత్వం మీద[illegible] దృష్టిని కేంద్రీకరించారు. ఈయన పేరును చక్రవర్తిగా మార్చినవారు కె. ఛటర్జీ.

నేడు అత్యధిక తెలుగు చిత్రాలకు సంగీత మిస్తున్న వారు చక్రవర్తి అన్న విషయం అందరికీ తెలిసిందే. — జి. వి. జి


కేశసంరక్షిణి కండిషనర్
కురులను చెదిరిపోనీయదు
చుండ్రునివారిణి షాంపూ
"ఇప్పుడు నావెంట్రుకలు చుండ్రురహితంగా యున్నాయి. సూపర్ సాఫ్ట్‌ను ఉపయోగించిన తర్వాత నావెంట్రుకలను తీర్చుకోవడము చాల సులభమైంది."
అన్ని గుణాలు ఒకేదానిలో
Super Soft
Conditioner
Anti-Dandruff Shampoo
All In One



"ధర్మపీఠం దద్దరిల్లింది"లో జయసుధ, శోభన్‌బాబు



"వేట"లో చిరంజీవి, సుమలత

సినిమా విశేషాలు

–జి.వి.జి.

శోభన్‌బాబు సరసన జయసుధ, శోభన "విజృంభణ"లో

"హిందీ హిట్ చిత్రం "మేరిజంగ్" ఆధారం. ఏప్రిల్ 6కి షూటింగ్ ముగిసింది. శోభన్‌బాబు సరసన జయసుధ, శోభన నాయికలు. చెల్లెలుగా "ఆణ్‌బావం" అనే తమిళ చిత్రంలో చక్కగా నటించిన సీత అనే తెలుగు అమ్మాయిని పరిచయం చేస్తున్నాం," అన్నారు విజయశ్రీ ఆర్ట్స్ పతాకంలో పైచిత్రాన్ని నిర్మించే కోనేరు రవీంద్రనాథ్. ఈయనా, పాలపర్తి కోటేశ్వరరావు కలిసి నిర్మిస్తున్న "విజృంభణ"లో సత్యనారాయణ, గుమ్మడి, గిరిబాబు, వేలు, రాళ్ళపల్లి, భీమేశ్వరరావు, అశోక్, అరుణ్‌కుమార్, రాజ్యలక్ష్మి, ప్రియ, రమాప్రభ తక్కిన నటవర్గం. మోదుకూరి జాన్సన్ మాటలు, సి. నారాయణ రెడ్డి గీతాలు, సత్యం సంగీతం, వి. సురేష్ ఛాయ, కె. ఎల్. ధర్ శిల్పం, కృష్ణమోహన్ సహ దర్శకత్వం, దండమూడి కోటేశ్వరరావు నిర్వహణ, ఎం. భాస్కరరావు నిర్మాణతతో రాజాచంద్ర స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహిస్తున్నారు.

"సిల్కు సవాల్" త్వరలో విడుదల

"తన కుటుంబానికి తీరని అన్యాయం చేసిన వారిని పగబట్టి, ప్రతీకారం తీర్చుకునే పాత్రలో సిల్క్‌స్మిత అద్భుతమైన నటనను కనబరచింది," అన్నారు ఎస్. అప్పలరాజు. ఈయన నిర్మాతగా అన్నసూర్య సమర్పించే సెవెన్‌స్టార్ ఇంటర్నేషనల్ వారి పై చిత్రంలో ప్రభు, ప్రమీల, రాధారవి, బిందుఘోష్ ఇతర పాత్రధారులు. అరిటికట్ల సూర్యప్రకాశ్ మాటలు, పాటలు రాశారు. ఇళయరాజా సంగీతం, కె. దాశరథి కూర్పుతో కె. పాండురంగనాయకమ్మ సహ నిర్మాత. రామనారాయణ దర్శకుడు.

మే నెలలో "అత్తగారూ స్వాగతం!"

డాక్టర్ భానుమతీ రామకృష్ణ ఒక విశిష్టమైన పాత్రను నిర్వహించిన లలిత కళాంజలి ప్రొడక్షన్స్ వారి పై చిత్రం షూటింగ్ పూర్తయింది. కల్యాణచక్రవర్తి, అశ్వని, వై. విజయ, చంద్రిక, ప్రియ, ఏలేశ్వరం రంగా ఆదిగా గల వారు పాల్గొన్నారు. ఎం. వి. ఎస్. హరనాధరావు మాటలు, సి. నారాయణరెడ్డి గీతాలు, కె. వి. మహదేవన్ సంగీతం, పి. లక్ష్మణ్ ఛాయ, కె. ఎల్. ధర్ శిల్పం, శివాల ప్రభాకర్ సంయుక్త దర్శకత్వం, టి. హెచ్. సూర్యచంద్రరాజు నిర్వహణ, తాతా సురేష్ కూర్పుతో వాకాడ అప్పారావు, దాట్ల రామకృష్ణంరాజు నవరసభరితంగా నిర్మించిన ఈ చిత్రానికి కోడిరామకృష్ణ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించారు.

బాలకృష్ణ, సుహాసిని జంటతో పి. ఎ. పి. వారి చిత్రం

"బాలకృష్ణతో నా తొలి చిత్రమిది. అక్టోబర్ నుంచి షూటింగ్," అన్నారు తాతినేని రామారావు. ఈయన దర్శకత్వంలో ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ అధినేత అనుమోలు వెంకట సుబ్బారావు నిర్మించే చిత్రంలో సుహాసిని నాయిక.

కృష్ణ, 'మిస్ ఆంధ్ర' కీర్తితో "పరశురాముడు"

"విధి నిర్వహణలో తనకు తానే సాటి అనిపించుకున్న హీరో పై అన్యాయంగా హత్యానేరం మోపబడుతుంది. భార్యాబిడ్డలను సైతం కోల్పోతాడు. తను నిర్దోషి అని నిరూపించటానికి జైలు నుంచి బయటపడ్డ అతనికి ' హతుడు' అనిపించిన పెద్ద మనిషి కనబడడంతో అపర పరశురాము డవుతాడు. కృష్ణగారి పక్కన నాయికగా నటించే కీర్తి కొన్ని మాసాలక్రితం హైదరాబాద్‌లో నన్ను కలుసుకుంది. 'మిస్ ఆంధ్ర'గా ఎన్నికైన అమ్మాయి ఈమేనని నేను పిలిపించే వరకు తెలియదు. నా డైరెక్షన్‌లో మరో రెండు చిత్రాలలో కూడా ఈమె నటిస్తుంది," అన్నారు విజయనిర్మల. ఈమె స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఎస్. మోషే నిర్మిస్తున్న విజయరామా కంబైన్స్ "పరశురాముడు" చిత్రానికి మే నెలలో ఊటీలో పాటలు చిత్రీకరింపబడతాయి. గుమ్మడి, జె. వి. సోమయాజులు, కోట శ్రీనివాసరావు, అశ్విని, రాజా, వేలు, వీరభద్రరావు, కొత్త విలన్స్ సంతోష్. కెప్టెన్ రాజా, అట్లా అవెన్స్ పాత్రధారులు. సత్యానంద్, వేటూరి, చక్రవర్తి, పుష్పాల గోపీకృష్ణ, కోదండం, శీను, శేషు, మాధవరెడ్డి, పద్మనాభం, ఆదుర్తి హరనాథ్ ప్రభృత సాంకేతిక వర్గంతో సమర్పించే ఆట్లూరి తులసీదాస్ "ఏప్రిల్ 10కి మొదటి షెడ్యూల్ పూర్తి చేశాం. ఏప్రిల్ 20 నుంచి 25 , మే లో ఊటీలో సాంగ్స్ పిక్చరైజేషన్‌తో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు.

షూటింగ్ పూర్తయిన "దేశోద్ధారకుడు రావాలి"

"ఏప్రిల్ 5 నుంచి 15 వరకు జరిగిన మూడవ షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తయింది. మే 28న మన ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావుగారి జన్మదిన సందర్భంగా విడుదల చేయాలనుకుంటున్నాం," అన్నారు ఎస్. ఎస్. రవిచంద్ర: ఈయన దర్శకత్వంలో బాలకృష్ణ హీరోగా విజయభాస్కర్ ఫిలిం ప్రొడక్షన్ అధినేత ధనేకుల మురళీమోహనరావు నిర్మించిన పై చిత్రంలో విజయశాంతి, సత్యనారాయణ, రావుగోపాలరావు, గుమ్మడి, గొల్లపూడి, నూతన్‌ప్రసాద్, సుధాకర్, రాళ్ళపల్లి, వీరభద్రరావు, వంకాయల, మాడా, టెలిఫోన్ సత్యనారాయణ, చిట్టిబాబు, చిడతల అప్పారావు, శ్రీరాజ్, అరుణ, కాకినాడ శ్యామల, మాస్టర్ రవి నటించారు. గొల్లపూడి కథకు సత్యానంద్ సంభాషణలకర్త. వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం, నందమూరి మోహనకృష్ణ ఛాయ, శ్రీనివాసరాజు శిల్పం, శివశంకర్ నృత్యాలు, ప్రసాదరావు ప్రొడక్షన్, జ్యోతింద్రనాథ్ – పెదబాబు సహకార దర్శకత్వం, కోటగిరి వెంకటేశ్వరరావు కూర్పుతో సమర్పణ : సి. హెచ్. లక్ష్మిభారతి.



ఈ చిత్రంలో నాకిష్టమైన వేషం లభించింది! ఎందుకంటే ఎండా కాలంలో ఈ వేషం చాలా చాలా హాయిగా ఉంటుంది!

చిరంజీవి, కోదండరామిరెడ్డి కాంబినేషన్‌లో ఎస్. పి. వెంకన్నబాబు చిత్రం

"పూర్తి వినోదాత్మక చిత్రం. ప్రొఫెసర్‌గా, స్టంట్ మాస్టర్‌గా రెండు టిపికల్ పాత్రలను చిరంజీవి ధరిస్తున్నారు," అన్నారు మహేశ్వరి మూవీస్ అధినేత ఎస్. పి. వెంకన్నబాబు. ఈయన తాజా చిత్రంలో రాధిక, భానుప్రియ, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, చరణ్‌రాజ్, కె. ఆర్. విజయ ముఖ్య భూమికలు నిర్వహిస్తున్నారు. యండమూరి వీరేంద్రనాథ్ కథకు సత్యానంద్ సంభాషణల కర్త. చక్రవర్తి స్వరకల్పనలో వేటూరి, సీతారామ శాస్త్రి గీతాలు రాశారు. లోక్‌సింగ్ ఛాయ, శ్రీనివాసరాజు శిల్పం, డి. వెంకటరత్నం కూర్పు, సత్యం– కె. వి. నర్సయ్య నిర్వహణతో మోహన్ ప్రొడక్షన్ కంట్రోలర్. 'కథాపరంగా కొన్ని సన్నివేశాలు కాశ్మీర్‌లో కూడా షూట్ చేస్తాం," అన్నారు స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే ఎ. కోదండరామి రెడ్డి.

కృష్ణ, ఎం. మల్లికార్జున రావు కాంబినేషన్‌లో విజయ పద్మాలయా పిక్చర్స్ భారీ చిత్రం

"బిగ్ బడ్జెట్ పిక్చర్. జూన్, జూలై, ఆగస్టులలో ప్రతి నెలా 11-20 తేదీల మధ్య జరిగే షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది," అన్నారు ఎం. మల్లికార్జునరావు. ఈయన, కృష్ణ కాంబినేషన్‌లో గతంలో వెలువడిన "గూఢచారి 116, అందరికి మొనగాడు, పసి హృదయాలు, రక్త సంబంధాలు, ప్రజారాజ్యం" చిత్రాలు హిట్స్ అయ్యాయి. ఇప్పుడు వీరిద్దరితో ఎం వి. రామారావు, ఎ. రామదాస్ నిర్మించే చిత్రంలో రాధ, సత్యనారాయణ, రంగనాథ్, గొల్లపూడి, కన్నడ ప్రభాకర్, అన్నపూర్ణ తదితర నటవర్గం. పరుచూరి సోదరుల రచన, వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం, పి. ఎస్. ప్రకాష్ ఛాయ, సలీం నృత్యాలు, రాయప్రోలు గోపి సంయుక్త దర్శకత్వం, కోటగిరి గోపాలరావు కూర్పు వగైరా సాంకేతిక వర్గం.



"తాండ్ర పాపారాయుడు"లో కృష్ణంరాజు

"కలియుగ పాండవులు"

"మే 1 నుంచి 15 వరకు జరిగే షెడ్యూల్‌తో షూటింగ్ పూర్తయిపోతోంది. హీరో వెంకటేశ్ ఎంత బాగా చేశాడో చూస్తారుగా!" అన్నారు కె. రాఘవేంద్రరావు. ఈయన దర్శకత్వంలో డి. రామానాయుడు నిర్మిస్తున్న సురేష్ ప్రొడక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి పై చిత్రంలో కొత్త హీరో దగ్గుబాటి వెంకటేశ్ సరసన ప్రముఖ హిందీ తార ఖుష్బూనాయిక. రావుగోపాలరావు, పరుచూరి వెంకటేశ్వరరావు, జయంతి, సరిత, అశ్విని, రమాప్రభ, రాధారవి, రాజీవ్, పి. ఎల్. నారాయణ, చలపతిరావు, చిట్టిబాబు, తరుణ్, సూరి తక్కిన పాత్రధారులు. పరుచూరి సోదరులు కథ, మాటలు రాశారు. వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం, కె. ఎస్. ప్రకాష్ ఛాయ, పి. వి. శాస్త్రి – విజయకుమార్ ప్రొడక్షన్ నిర్వహిస్తున్నారు.

"ఈ సమాజం మారాలంటే?"

బి. ఎమ్. బాబు మూవీస్ నిర్మిస్తున్న తొలి రంగుల చిత్రం "ఈ సమాజం మారాలంటే?"

వేదికల మీద రాజ్యాంగ చట్టాలతో కులవ్యవస్థ పోయిందంటున్నారు. కాని అజ్ఞాతంగా వెన్నంటి వస్తోంది. కులం అనేది పూర్తిగా రూపుమాసిపోవాలని, మనిషిని మనిషిగా గౌరవించాలన్నదే ఈ చిత్ర నిర్మాణ ధ్యేయం.

ఏప్రిల్ ఆఖరి వారంలో చిత్రంలోని పాటలు రికార్డింగ్ చేసుకొని మే మొదటి వారం నుంచి పూర్తి ఔట్‌డోర్‌లో కృష్ణా జిల్లా శ్రీకాకుళం మరియు వరంగల్ పట్టణాల్లో ఒకే షెడ్యూల్‌లో పూర్తి నూతన తారాగణంతో నిర్మింపబడుతుంది.

ఈ చిత్రానికి మాటలు : టి. కె. దుర్గారావు, పాటలు : డా. సి. నారాయణరెడ్డి, నందగిరి, డా. వి. జయానందరావు, సంగీతం : బి. శంకర్, డైరక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫి : నెల్సన్ ఎస్. గిరి (బొంబాయి), కళ : ఎ. పాల్ ప్రభాకర్, నృత్యాలు : వి. వి. ఆనంద్, కాస్ట్యూమ్స్ : బి. శంకరరావు, సమర్పణ : పి. ఎం. జెస్సి ప్రకాశరావు, నిర్మాణ నిర్వహణ : పచ్చవ కృష్ణచౌదరి, బిజినెస్ మేనేజర్ :– బి. సాంబశివరావు, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ : బి. యస్. చలం, సహకార దర్శకత్వం :– కె. సూరజ్‌కుమార్, కథ, స్క్రీన్‌ప్లే, నిర్మాత, దర్శకత్వం : బండారు మృత్యుంజయబాబు. □

Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA
9–15, MAY, '86

